26-03Pg1fB.qxd:26-03Pg1fB.qxd 01/01/01 8:28 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50


# GALGOTIAS UNIVERSITY

## REVOLUTIONISING LEARNING PEDAGOGY IN INDIA THROUGH "ACTIVE LEARNING"

IN CONSULTANCY COLLABORATION WITH

InsPIRE at NANYANG TECHNOLOGICAL UNIVERSITY SINGAPORE

LEADING TO SET BENCHMARKS GLOBALLY

## TOP RANKED IN QS ASIA & THE WORLD UNIVERSITY RANKINGS 2025

QS World University Rankings

Galgotias University 187 Southern Asia — QS World University Rankings ASIA RANKED 2025

Galgotias University 621-640 ASIA 2025 — QS World University Rankings ASIA RANKED 2025

THE World University Rankings 2025

45th Among Top Indian Universities - both Govt. & Private

in 1000-1200 Band - Worldwide



"I have **never** seen a university so committed to adopting what **contemporary research** shows to be the **most effective** conditions for student learning. **Galgotias University** has taken the **bold step** to pioneer **active learning** in all of its programs."

Prof. Richard James
Emeritus Professor,
The University of Melbourne, Australia
Advisor, Galgotias University



Her Excellency Smt. Anandiben Patel, Hon'ble Governor Of Uttar Pradesh felicitating Dr Dhruv Galgotia, CEO, Galgotias University for the University's exceptional performance in the QS Asia-World University Rankings 2025.

### AN HONOUR BEYOND WORDS. A LEGACY BEYOND BOUNDARIES.

We are steadfast in our commitment to realizing the visionary mission of our Hon'ble Prime Minister, Shri Narendra Modi Ji, to establish India as a Vishwaguru and propel it toward Viksit Bharat. With unwavering dedication, we also pledge to fulfill the ambitious vision of our dynamic leader, Hon'ble Chief Minister of Uttar Pradesh, Shri Yogi Adityanath Ji, to transform Uttar Pradesh into a global powerhouse of knowledge and innovation.

## G-SCALE

GALGOTIAS STUDENT CENTERED ACTIVE LEARNING ECOSYSTEM

• Critical Thinking • Collaboration • Engagement • Experiential Learning

| | | | |
|---|---|---|---|
| Record Breaking Placements | Facilitating more Learning through Active/Collaborative Engagement | Fostering Entrepreneurial Spirit. Cultivating Job Creators over Job Seekers | Being in NCR and in close proximity with major industrial, corporate and aviation hubs, our students get the best of the faculty and industry exposure that enable our students to have a distinct edge over other universities |

### The Edge That Sets Us Apart

Amongst #98 in India (Management Category)

#50 in India (Pharmacy Category)

By NIRF Ranking 2024 — nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK — शिक्षा मंत्रालय Ministry of Education Government of India

TOP 3 in India for filing MAXIMUM PATENTS

NAAC A+ Accreditation in First Cycle

Ranked Platinum+ Band: Institution of Prominence OBE Rankings 2024

NBA Tier 1 for Computer Science Engineering, Mechanical Engineering, Electronics, & Communications Engineering, B.Pharm and MBA

School of Business — AACSB Business Education Alliance Member

5th Ranked Amongst the Top Private Universities by Times School Survey 2025

### Apply Today for Career Focussed 2025-26 UG/PG/DIPLOMA/Ph.D. Programmes

Engineering | Computer Applications | Biosciences & Technology | Clinical Healthcare | Forensic Science | Design | Education | Nursing | Liberal Education
Media and Communications Studies | Law | Agriculture | Basic Sciences | Finance & Commerce | Pharmacy | Allied & Health Sciences | Business | Aviation
Logistics & Supply Chain Management | Hospitality & Tourism | Polytechnic | Vocational Education




GALGOTIAS INCUBATION CENTRE
For Research Innovation Startup and Entrepreneurs

GALGOTIAS UNIVERSITY

For the complete list of programmes offered and to apply online visit
www.galgotiasuniversity.edu.in
+91 9582847072 / +91 9717300418
+91 9810162221 / +91 120 4370000

26-3pg2exHMNWJQE.qxd:26-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:39 AM Page 1





మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్నత విద్యా మండలి చైర్మన్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి వెలగా జోషితో కలిసి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం: మంత్రి నారాయణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధానిఅమరావతిని ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా నిర్మిస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు. రాజధాని అమరావతిలోమంత్రి నారాయణ పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తికాగా నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అంనతరం మాట్లాడారు. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. రూ.43 వేల కోట్లకు గతంలో మేము టెండర్లు పిలిచాం. అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి. గత ప్రభుత్వం ఇదేమీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90శాతం పనుల టెండర్లు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ భవనాలను పరిశీలించాం. 186 భవనాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440 ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయి. హైకోర్టు 16.85 లక్షల చదరపు అడుగుల్లో వస్తోంది. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం రానుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్‌బ్యాంకు, ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అప్పు తీర్చుతాం. అని నారాయణ వెల్లడించారు.

# విధ్వంసం నుంచి వికాసానికి

>> బ్రాండ్‌గా మారింది. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15,000ల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగానే ఈ పథకం ద్వారా ఆర్థికసాయం అందిస్తాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు దఫాలుగా రూ.20,000లు ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు కూడా ఆర్థిక సాయం అందించే కార్యక్రమం కూడా చేపడతాంఅని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా చర్యలుండాలన్నారు.,ప్రతిపథకం గురించి వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. విద్యా,వైద్యం,సంక్షేమ రంగాల్లో మనం అందించే లబ్ధిగురించి వారికి తెలియాలి


**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా,నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫించన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి:** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2లక్షల 59వేల 642 రీ సర్వేకు సంబంధించినవి, 2లక్షల 34వేల 944 రెవెన్యూ సదస్సులు ద్వారాను, లక్షా 91వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఇక రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి జయలక్ష్మి స్వాగతోపన్యాసం చేస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, డిజిపి కి, స్పెషల్ సిఎస్లకు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్లకు స్వాగతం పలికారు.



మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ రిటైర్డ్ ప్రతినిధులతో భేటీ అయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# పీపుల్స్ ఫస్ట్: సిఎం నినాదం: మంత్రి పయ్యావుల



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు.. క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. సీఎం చంద్రబాబుఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

## రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు శంభు శరణ్ పటేల్(బీహార్), మదన్ రాథోడ్ (రాజస్థాన్), కిరణ్ చౌదరి (హర్యానా)లు అడిగిన ప్రశ్న నెంబర్ (2776)కుసమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం ప్రత్యుత్తరం ఇస్తూ కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్లు పెంచేందుకు 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. తద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి సర్వీసులో ఉన్నమొత్తం 36.57లోల మంది సిబ్బంది, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లతో పాటు కేంద్ర రక్షణ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది, పెన్షనర్లకు సైతం లబ్ది చేకూరుతుందని మంత్రి రాజ్యసభలో వెల్లడించారు.

# వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, మార్చి 25:** మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ1 వల్లభనేని వంశీ మోహన్, ఏ4 గంటా వీర్రాజు, ఏ7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ8 నిమ్మల లక్ష్మీపతి, ఏ10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా.. సింగిల్ బ్యారెక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారెక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి నుంచి సింగిల్ బ్యారెక్‌లోనే ఉంచాలని న్యాయాధికారి సూచించారు. అదే అంశాన్ని ఈరోజు మరోసారి న్యాయాధికారి ప్రస్తావించారు. భద్రత దృష్ట్యా, జైలు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వేరే వారిని మీతో ఉంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. అది కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు మంచం, దిండు, పరుపు సౌకర్యం కల్పించారని.. వీలుంటే కుర్చీ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని వినతి చేశారు. దీనిపై న్యాయధికారి సానుకూలంగా స్పందించి ఒక కుర్చీని ఏర్పాటు చేసేలా ఆదేశిస్తామని వంశీకి చెప్పారు.

# నైపుణ్యాభివృద్ధి కోసం సిస్కోతో ఒప్పందం

>> చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయఅభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపీటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే విమెన్‌రాక్ ఐటీ(వ్రిట్),, అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యూవర్ సెల్ఫ్ ఇన్ ది ఫ్యూచర్(ఎఫ్‌వైఐఎఫ్)వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేద్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు. నక్సల్స్ వ్యతిరేఖ కార్యకలాపాలలో ప్రభుత్వం పోలీస్ శాఖ అదేశాల మేరకు బస్తర్ ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ కోబ్రా సిఆర్పిఎఫ్ బిఎస్ ఎఫ్ ఐటిబిటి సిఎఎఫ్ బలగాలు మోహరించడం జరిగిందని ఈ ప్రాంతంలో శాంతియుత వాతావ రణాన్ని కల్పించేందుకు అవి కృషిచేస్తున్నాయని ఐజీ సుందర్‌రాజ్ మరోమారు స్పష్టంచేసారు. **ముగిసిన "సారయ్య" ఉద్యమ ప్రస్థానం..** దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దు గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకేలి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌం టర్‌లో ముగ్గురు మావో యిస్టులు మృతిచెం దారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వరంగల్ వాసి అంకేశ్వరపు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళీ ) ఉన్నాడు. వరంగల్ లోని మడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారలపల్లి గ్రామానికి చెందిన ఆకేశ్వరపు వెంకటయ్యకు రవి సారయ్య ఇద్దరు కొడుకులు కాగా సారయ్య ముప్పై ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో రజాకార్లు భూస్వాములు పెద్దదార్లపై పోరాడుతున్న నక్సల్స్‌పట్ల ఆకర్షితుడై ఉద్యమబాట పట్టాడు. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్నాడు. ఇతని తలపై ఇరవై ఐదులక్షల రివార్డు ఉంది. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్లో మృతిచెందటంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుము కున్నాయి.

# యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం

## దశాబ్దకాలంలో రికార్డుస్థాయిలో రూ.900కోట్ల నుండి రూ.1,730కోట్లపైమాటే

## వడ్డీల రూపంలో ఆదాయం రెట్టింపు



**తిరుమల, మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించుకుంటున్న కానుకలు ఏటేటా అనూహ్యంగా రెట్టింపవుతోంది. హుండీ ఆదాయం పరిగణలోనికి తీసుకునే తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తుంది. గత దశాబ్ధకాలంలో వడ్డీకాసులవాని హుండీ ఆదాయం విశేషంగా పెరగడం భక్తుల ప్రగాఢవిశ్వాసానికి నిదర్శనం, 2015-16 ఆర్థికసంవత్సరానికి 2,530.10కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ అంచనాలో హుండీ కానుకల ద్వారానే 905కోట్ల రూపాయలు రాబడిగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో పలురకాల డిపాజిట్లపై వడ్డీ రూపేణా 744.91కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 145కోట్ల రూపాయలు అంచనా వేశారు. అయితే అప్పట్లోనే బడ్జెట్ అంచనాలు మించి టిటిడి ఆదాయం గడించింది. హుండీ కానుకలు ఏకంగా 1,010 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. డిపాజిట్లపై వడ్డీల రూపంలో 768.04కోట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా 155కోట్లు రూపాయలు రెట్టింపుగా ఆదాయం లభించింది. దీన్ని అంచనాలతో 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్ల రూపాయలుగా ఆమోదించారు. ఆ ఏడాది హుండీకానుకల ద్వారా 1,010కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 778.93కోట్లు, ప్రసాదాల ద్వారా 175కోట్లు రూపాయలు ఆదాయంగా అంచనా తయారుచేశారు. అయితే ఆ బడ్జెట్‌ప్రతిపాదనలకంటే ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ కానుకల ద్వారా ఆ ఏడాది 1,110కోట్లు రూపాయలు, వడ్డీల ద్వారా 762.58కోట్లు, ప్రసాదాల ద్వారా 165కోట్ల రూపాయలు గడించింది. ఆ ఏడాది వంటకోట్ల రూపాయలు ప్రసాదాల నుండి ఆదాయం తగ్గుముఖం పట్టింది. 2017-18 వార్షిక బడ్జెట్ 2,858.48కోట్లలో 1,110 కోట్ల రూపాయలు హుండీ కానుకల ద్వారా ఆదాయం అంచనావేయగా, డిపాజిట్లపై వడ్డీలద్వారా 807.72కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 165కోట్ల రూపాయలే ప్రతిపాదనలతో ఆమోదించారు. 2018-19 వార్షిక బడ్జెట్‌లో 2,401.70కోట్లతో అంచనా తయారుచేశారు. 2019-20 సంవత్సరంలో 3,116.25కోట్లబడ్జెట్ అంచనాలలో హుండీ కానుకల ద్వారా 1,231కోట్ల రూపాయలు, డిపాజిట్లరూపంలో వడ్డీల ఆదాయం 845.86కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా ఆదాయం 330కోట్ల రూపాయలుగా రూపొందించారు. ఇక 2020-21 కరోనా కాలంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈ హుండీ ద్వారా ఆదాయం గణనీయంగా చేకూరింది. ఆ ఏడాది 3,309.89కోట్ల రూపాయల పద్దులో హుండీద్వారానే 1,351కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ప్రసాదాల విక్రయాల ద్వారా 400కోట్ల రూపాయలు ఆదాయంగా రూపొందించారు. 2021-22లో 3వేలకోట్ల రూపాయలు వార్షిక ఆదాయం అంచనాలో 933కోట్ల రూపాయలు హుండీ ఆదాయంగా, 634.32కోట్లు రూపాయలు వడ్డీల ద్వారా ఆదాయం, ప్రసాదాల ద్వారా 280కోట్లురూపాయలు గడించవచ్చని భావించారు. గడచిన నాలుగేళ్ళలోనూ వరుసగా హుండీ ఆదాయం గణనీయంగా చేకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్ అంచనాలో 3,096కోట్లుకాగా హుండీ కానుకల రూపంలో వెయ్యికోట్లు రికార్డుస్థాయి చేరింది. వడ్డీల రూపంలో 668.51కోట్లు,, ప్రసాదాల ద్వారా ఆదాయం 365కోట్లు రూపాయలు లభించింది. 2023-24 వార్షిక పద్దులో 5,122.80కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అప్పట్లోనే పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు నెలనెలా వెంకన్న హుండీ కానుకలు కూడా భారీగా పెరిగాయి. హుండీ ద్వారానే ఆదాయం 1,611కోట్లు రూపాయలు గడించారు. వడ్డీల రూపంలో 1,068కోట్లు , ప్రసాదాలు ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్ 5,141.74కోట్ల రూపాయలు అంచనాల్లో భక్తులు కానుకల రూపంలో హుండీకి ఆదాయం 1,611కోట్ల రూపాయలుగా పరిగణించారు. డిపాజిట్లపై వడ్డీరూపంలో 1,167కోట్లు, ప్రసాదాల ద్వారా 600కోట్లు రూపాయలు చేకూరుతుంది. గత ఏడాది బడ్జెట్ అంచనాలకంటే భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా 1,671కోట్ల రూపాయలు అనూహ్యంగా గణనీయంగా రికార్డుస్థాయి ఆదాయం చేకూరింది. వడ్డీల రూపంలో 1,253కోట్లు రూపాయలు , ప్రసాదాల ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. తాజా వెంకన్న వార్షిక బడ్జెట్‌లో 2025-26 కుగాను 5,58.68కోట్ల రూపాయలు ఆదాయం గడించేలా అంచనాలు తయారుచేయగా ఇందులో ఒక్క హుండీద్వారానే ఆదాయం 1,310కోట్ల రూపాయలు చేకూరుతుందని భారీగా అంచనావేశారు. భక్తుల సంఖ్య పెరగడం, కానుకలుగా మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు హుండీకి సమర్పించుకోవడం జరుగుతోంది. ఇక డిపాజిట్లపై వడ్డీ రూపంలో 1,310కోట్లు రూపాయలు, ప్రసాదాల ద్వారా 600 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని టిటిడి భారీ అంచనాలతో పద్దును తయారుచేశారు. గత దశాబ్ధకాలంలో వేంకటేశ్వరస్వామి ఆదాయంలో హుండీ కానుకలు గణనీయంగా పెరిగింది. 2015లో హుండీ ఆదాయం 900కోట్ల రూపాయలు ఉండగా, 2025 అంచనాల్లో 1,729కోట్ల రూపాయలు సరాసరి(రూ.1,800కోట్లుచేకూరే అవకాశం ఉంది)రెట్టింపు ఆదాయం రికార్డుకానుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన, అత్యధిక ధనవంతుడు దేవుడుగా ఏడుకొండల వెంకన్న ఖ్యాతిచెందాడు.

# ఉగాదికి మూడో విడత నామినేటెడ్ పదవులు

>> బాధ్యత చేపట్టాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో ఆశావహులు చాలా మంది ఇప్పటికే ఆ బాధ్యతలు చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. దారపనేని నరేంద్ర వైసీపీ హయాంలో అక్రమ కేసుల బాధితుడు. వీరితోపాటు ఇటీవల ఎమ్మెల్సీ ఆశించి నిరాశపడినవారు కూడా కీలకమైన నామినేటెడ్ పోస్టులు అడుగుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.1.44
ధనిష్ఠ రా.2.29
వర్జ్యం ఉ.7.35-9.06
దు.ఉ.11.57-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం:** బంధువుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు దూరంగా వుండండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు.

**ధనుస్సు:** మిత్రులు కలసి సహాయ సహకారాలు అందిస్తారు. విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం..

**మకరం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగాలలో ప్రమోషనులు పొందుతారు.

**మీనం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 11పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ విజయం

## పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్

**అహ్మదాబాద్, మార్చి 25:** ఐపిఎల్ 18వ సీజన్‌లోఐదో మ్యాచ్ చివరివరకూ ఉత్కంఠభరితంగానే సాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 243 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ జట్టు ఐదు వికెట్లనష్టానికి గాను 20 ఓవర్లలో 232 పరుగులుమాత్రమేచేయగలిగింది. ఒకదశలో గుజరాత్‌జట్టు విజయం ఖాయం అనుకున్న దశలో పంజాబ్‌జట్టు అప్రమత్తం కావడంతో గుజరాత్‌కు సాధ్యంకాలేదు. చివరకు పంజాబ్‌కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలిచింది. కింగ్స్‌క ఎప్టెన్ శ్రేయస్ అయ్యర్ 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మెరుపు అర్థసెంచరీతో చెలరేగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయ్యర్‌మెరుపులతో డీలాపడిన గుజరాత్ టైటాన్స్ బౌలర్లను యువచిచ్చరపిడుగు శశాంక్‌సింగ్ 44 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రబాడా, సిరాజ్‌లు వేసిన ఆఖరి ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 20వ ఓవర్‌లో ఐదు ఫోర్లతో 23 రన్స్ పిండుకున్న శశాంక్ గుజరాత్‌కు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకంగా నిలిచాడు. టాస్ ఓడిన పంజాబ్‌కింగ్స్ కొండంత స్కోరుచేసి గుజరాత్‌కు 244 పరుగుల టార్గెట్ విదించింది. నేటిమ్యాచ్‌లో అహ్మదాబాద్ స్టేడియం బౌండరీలతో మోతమోగింది. శ్రేయస్ అయ్యర్, శశాంక్‌సింగ్‌లు ఇద్దరూ కూడా 28 బంతుల్లోనే 81 పరుగులుజోడించి పంజాబ్‌స్కోరును 240 దాటించి తమ సత్తాచూపించారు.

గుజరాత్ బౌలర్లలో సాయికిశోర్ మూడు వికెట్లు తనఖాతాలో వేసుకుంటే రబాడ, రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. తదుపరి బ్యాటింగ్‌కువచ్చిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 232పరుగులకే పరిమితం అయింది. జట్టులో సాయిసుదర్శన్ 41 బంతుల్లో ఐదుఫోర్లు ఆరుసిక్స్‌లతో 74 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 14 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్స్‌లతో 33 పరుగులుచేసాడు. జోస్ బట్లర్ 33 బంతుల్లో నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లుతో 54 పరుగులుచేస్తే రూథర్‌ఫోర్డ్ 27 బంతుల్లో నాలుగు ఫోర్లుమూడు సిక్స్‌లతో 46 పరుగులుచేసి దూకుడుగా ఆడినప్పటికీ భారీ లక్ష్యం కావడంతో పోరాడి ఓటమి పాలయిందనే చెప్పాలి. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్‌సింగ్‌రెండు, మాక్‌సవెల్, యాన్సెన్‌లు ఒక్కో వికెట్‌తీసారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50



యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం

వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

2లో


# విధ్వంసం నుంచి వికాసానికి

### మాట ఇచ్చినట్లుగా మంచి పాలన అందిస్తున్నాం

### 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం

### అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

### ఏప్రిల్ మొదటివారంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పని చేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.సంపద సృష్టి చేస్తేనే సంక్షేమానికి ఖర్చు పెట్టగలం. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించుకుని 10 సూత్రాల ఆధారంగా పనిచేయాలి. రాష్ట్రం జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ఈ ప్రణాళికలు చేరాల్సిందే. దీనికి సంబంధించిన టీమ్ లను కూడా నిర్దేశించాం. జీఎస్డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలిఖి అని చంద్రబాబు సూచించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్‌ను చేపట్టాలి. జాతీయ రహదారుల నిర్మాణం ఆటోపైలట్ విధానంలో జరగాల్సిందే. రైల్వే ప్రాజెక్టులు కూడా రూ.75,000ల కోట్లతో జరగబోతున్నాయి. అవి అభివృద్ధి చెందితే రాష్ట్రానికే ఉపయోగపడతాయని కలెక్టర్లు ఆలోచించాలి. గుంతలు లేని రహదారులు, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులపైనా దృష్టి పెట్టాలి. డెమాక్రటైజేషన్ ఆఫ్ పవర్ జనరేషన్ అనేది కొత్త విధానం. 20 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ అమర్చడం లక్ష్యంగా ముందుకెళ్దాం. పాఠశాలలు కూడా అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలి. ప్రీమాన్ సూన్, పోస్ట్ మాన్ సూన్ సమయాల్లో భూగర్భజలాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రిచంద్రబాబు అన్నారు. రెండున్నర దశాబ్దాల కింద మొదలు పెట్టిన అరకుకాఫీ ఇప్పుడు ప్రముఖ >>2

## ఉగాదికి మూడో విడత

# నామినేటెడ్ పదవులు

### టిడిపి అధిష్ఠానం కసరత్తు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది నాటికి కూటమి ప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పదవులు ప్రకటించనుంది.ఆ దిశలో నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు. అయితే మహానాడుకల్లా అన్ని నామినేటెడ్ పదవులూ భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దరిమిలా రెండు నెలల్లోనే వారి ఆశలు నెరవేరే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు న్యాయం చేశారు. మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు, కూటమి పార్టీల డిమాండ్ల నేపథ్యంలో ఓ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఏఎంసీ చైర్మన్లతో మూడో విడత జాబితాకు తుదిరూపు ఇస్తున్నారు. రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా ఈ విడతలో 50 నుంచి 60 స్థానాలే భర్తీ చేయనున్నారు. మిగిలి నవాటిని మే నెలలో భర్తీ చేయాలను కుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఒక్క టీడీపీ నుంచే 60వేల పైచిలుకు దరఖాస్తులు అందాయి. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) >>2



మంగళవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సిస్కో ప్రతినిధులు ఎంఒయు చేసుకున్న దృశ్యం

## నైపుణ్యాభివృద్ధి కోసం

# సిస్కోతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సిస్కో, ఎస్ఎస్‌డిసి ఎంఒయు

### 50వేల మంది యువతకు డిజిటల్, ఐటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, తి౹ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్‌అకాడ్ పోర్టల్ ద్వారా స్వీయఅభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది.విద్యార్థులకు ఆయాసంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను డిజైన్ >>2

## దండకారణ్యంలో

# మరో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### మృతుల్లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య వరంగల్ వాసి




మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

**చర్ల, మార్చి 25,ప్రభాతవార్త:** దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది.వరుస ఎన్ కౌంటర్లతో అటవి ప్రాంతంలో నెత్తుటి ఏరులై పారుతుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన డెడ్ లైన్ కల్లా మావోల ఏరివేత ఇక షూరా?అనిపిస్తుంది.తాజా సంఘటనలు బట్టి చూస్తే ఒక వైపు ఎన్ కౌంటర్లు మరోవైపు లొంగుబాట్లు భారీగా పట్టుబడుతున్న ఆయుధాలతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థంగా మారింది. చత్తీస్‌గఢ్ లోని దంతెవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులో ని గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకేలి గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో నక్సల్స్ ఉనికిని కనిపెట్టిన నిఘా వర్గాల సూచనలతో దంతెవాడ డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టంది. ఈక్రమంలో మంగళవారం ఉదయం మావోల స్థావ రాన్ని గుర్తించి కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య అలియాస్ సుధీర్ సుధాకర్ (మురళీ) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇతని తలపై చత్తీస్‌ఘడ్‌లో 25 లక్షల రివార్డు ఉంది. ఏకే 47ఆయుధం కలిగిఉన్నాడు ఇతని స్వస్థలం తెలంగాణా రాష్ట్రం వరంగల్ వాసిగా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ ఎస్ జడ్ సిఎం కమిటీ సభ్యులు మన్ను బర్సా పండరు అటరా ఇరువురిపై 4 లక్షల రివార్డు కలిగి ఉన్నారని బస్తర్ రేంజి ఐజీ పి.సుందర్ రాజ్ దంతెవాడ డిఐజీ కమలోచన్ కశ్యప్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టుల పై నిషేధం కొనసాగుతుందని మావోయిస్టు కార్యకలపాలను అణిచి వేసేందుకు భద్రతా బలగాలు చురుగ్గా పనిచేసిస్తున్నాయి. 83రోజుల వ్యవధిలో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో ఇప్పటివరకు 100 మంది మావోయిస్టులు >>2


वित्त मंत्रालय
MINISTRY OF FINANCE
सत्यमेव जयते




GST వడ్డీ యొక్క మినహాయింపు & పెనాల్టీ పథకం

CGST చట్టం యొక్క సెక్షన్ 128A క్రింద ప్రవేశ పెట్టబడింది

ఆర్థిక సంవత్సరం 2019-20 మరియు 2018-19, 2017-18లకు సెక్షన్ 73 క్రింద లేవనెత్తిన డిమాండ్స్‌కు సంబంధించిన వడ్డీ యొక్క కండిషనర్ మినహాయింపు లేదా పెనాల్టీ లేదా రెండూ నమకూర్చటానికి CGST చట్టంలో 128A సెక్షన్ ప్రవేశ పెట్టబడింది.

CGST చట్టంలో చేయబడిన సవరణలు, GST యొక్క అమలులో తొలి సంవత్సరాలలో పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని

2019-20 మరియు 2018-19, 2017-18 ఆర్థిక సంవత్సరాలకు CGST చట్టం యొక్క సెక్షన్ 73 క్రింద జారీ చేయబడిన డిమాండ్ నోటీస్‌ల కొరకు వడ్డీ యొక్క మినహాయింపు మరియు పెనాల్టీల తొలగింపు సమకూర్చడం.

TAX

CBC 15502/13/0012/2425

31.03.2025 వరకు నోటీస్‌లో డిమాండ్ చేయబడినట్టుగా పన్ను యొక్క పూర్తి మొత్తాన్ని చెల్లించే పన్ను చెల్లింపుదారుల కేస్‌లలో

జూన్ 30, 2025 నాటికి సంబంధిత ఫారాలు దాఖలు చేయాలి

భారీ వడ్డీ మరియు పెనాల్టీ లేకుండా GST ఒప్పుదల క్రమబద్ధీకరణకు ప్రోత్సాహాన్నిస్తూ ఈ పథకానికి అనుగుణంగా సరిపడేటట్టు వ్యాపారాలను తగిన సమయాన్ని ఈ టైమ్ లైన్ అందిస్తుంది

GST వడ్డీ యొక్క మినహాయింపు మరియు పెనాల్టీ పథకంతో ప్రయాణం, మీ సమ్మతి సులభం చేస్తుంది

మరిన్ని ఎక్కువ వివరాలకు, 15.10.2024 తేదీ సర్క్యులర్ నం.238/32/2024-GST మరియు 08.10.2024 తేదీ ప్రకటన నం.20/2024-సెంట్రల్ ట్యాక్స్, CGST చట్టం 2017 యొక్క సెక్షన్ 128Aకు దయచేసి సంప్రదించండి

QR కోడ్ స్కాన్ చేయండి

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ మరియు కస్టమ్స్

@cbicindia @cbic_india @cbicindia @CBICINDIA CBIC India

వార్త

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

-స్వామి వివేకానంద

# మాటల్లోనే మహిళా భద్రత!


ఎన్ని చట్టాల చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృతరూపం దాలుస్తున్నాయి. చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. సాంకేతికంగా అభివృద్ధిచెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారాలు పెంపొందాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఎమ్ ఎమ్‌టిఎస్ రైలులో ఒక యువతిపై అత్యాచారానికి యత్నించిన సంఘటన దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఆగంతకుడి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వేగంగా వెళుతున్న రైలు నుంచి బాధితురాలు కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడింది. రక్తసిక్తమైన ఆ అమాయకురాలిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చావుబతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇరవైమూడేళ్ల ఆ యువతి ఒక ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. మొన్న శనివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలోనే సికింద్రాబాద్‌కు వచ్చి తన మొబైల్ ఫోన్‌ను రిపేర్ చేయించుకొని తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తెల్లాపూర్ మేడ్చేల్ ఎమ్ ఎమ్‌టిఎస్ రైలు ఎక్కింది. ఆమె ఎక్కిన లేడీస్ కోచ్‌లో ఉన్న మహిళలు రాత్రి ఎనిమిది గంటల సమయంలో అల్వాల్ స్టేషన్‌లో దిగిపోవడంతో ఆ బోగిలో బాధితురాలు ఒక్కరే మిగిలిపోయింది. అది గమనించినఆగంతకుడు బోగిలోకి ప్రవేశించి బాధితురాలిపై అఘాయిత్యం చేయబోయాడు. తన శక్తిమేరకు అడ్డుకొని భయాందోళనకు గురై పరిస్థితి చేయిదాటుతుందని గ్రహించిన ఆ యువతి కొంపల్లి రైల్వేబ్రిడ్జి సమీపంలో నడుస్తున్న రైలు నుంచి కిందికి దూకింది. తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని గుర్తించిన స్థానికులు అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో మహిళలపై అఘాయిత్యాలు అంతకంతకు పెరుగుతున్నాయి. మరోపక్క మహిళల రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా కేసులు నమోదు చేసి నేరస్తులను జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై ప్రైవేట్ బస్సులో జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనే కాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకు వచ్చి ఆందోళనలు, నిరసనల కార్యక్రమాలు చేపట్టడంతో దిగి వచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతంకాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువు అయితే జీవితకాలంపాటు నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదునుపెట్టారు. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏ మాత్రం తగ్గలేదు కదా అంతకంతకు పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా అర్ధాంగిగా, సోదరిగా, కన్నకూతురిగా, సమున్నత గౌరవ మర్యాద, మన్ననలు అందుకోవలసిన మహిళలపై హింస పెరిగిపోవడం దురదృష్టకరం. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారాలు, సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులను భరించలేక, మరో దారిలేక దేశవ్యాప్తంగా యేటా వేలాదిమంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఎన్నోనేరాలు వెలుగు చూడడానికి కూడా నోచుకోవడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇక యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటన. ఆనాడు ఉలిక్కిపరిచింది. ఆందోళనలు కూడా జరిగాయి. చివరకు న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కూడా విచారణ చేపట్టింది. ఇక ప్రేమించడం లేదని కోపంతో యువతులను దారుణంగా హత్యచేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగిపోతున్నాయి. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో తల్లీకూతురు ఇద్దరిని ఒక కామాంధుడు పొట్టన పెట్టుకున్నాడు. చాలా సంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే. విద్యావంతులే ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. జరుగుతున్న సంఘటనలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు చెప్తూనే ఉన్నారు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది. మన దేశంలోనే కాదు ఇతర దేశాలు కూడా చట్టాలు చేస్తున్నాయి. ఏదిఏమైనా మాటల్లోనే కాక మహిళా రక్షణ చేతల్లో చూపాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

# ప్రజావాక్కు



## సెలవు దినంగా ప్రకటించాలి

**మహాత్మాజ్యోతిరావు** పూలేసాంఘిక దురాచారాలైన బాల్య వివాహాలు, అంటరానితనం, వివక్షలపైఅలుపెరగని పోరాటం చేశారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఎందరికో విద్యను అందించడంతోపాటు, సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపారు. రచయితగా, సంస్కరణోద్యమశీలిగా చరిత్రలో నిలిచారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం తనజీవితాన్ని పణంగాపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ప్రకటించాలి. తన ఇంటిలోనే తొలి మహిళా ఉపాధ్యాయుని తయారు చేసిఎందరికో ఆదర్శంగా నిలిచారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్11న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగ దినంగా, సెలవుదినంగా ప్రకటించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఒత్తిడిలేనిదెవరికి?

**విద్యార్థులు** పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా జయించాలో ఈమధ్య ప్రముఖులు చర్చా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ పరిష్కార మార్గాలు తెలియచేస్తున్నారు. అయితే ఈ ఒత్తిడిని ఒక్కవిద్యార్థులే కాదు. ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, మహిళలు, యువతులు, బాలికలు, రాజకీయ నాయకులు ఇంకా ఇలా ఎందరో ప్రతినిత్యంఒత్తిడితో సమతమతవుతున్నారు. కొందరు ఒత్తిడినితట్టుకుని ఎలాగోలా బతికేస్తున్నారు. చాలా మంది మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అయితే ఒత్తిడిని జయించడానికి ఎన్నోమార్గాలు ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

## గురుకుల జూనియర్ కళాశాలలు

**గురుకులాలలో** హైస్కూల్, జూనియర్ కళాశాలలు కలిసి ఉండడం వలన పరిపాలన విధానంలో ప్రిన్సిపాల్‌లకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. క్రమశిక్షణ లోపిస్తుంది. పర్యవేక్షణసరిగ్గా ఉండడంలేదు. కొన్ని ప్రాంతాలలో ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలలో హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోట ఉంటున్నాయి. వేరువేరుగా ప్రిన్సిపాల్‌లను విడివిడిగా నియమించాలి. విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంనుండి ఈ విధానాన్ని ప్రారంభించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## సభ్యుల పెంపుదల తేలికకాదు

**పార్లమెంటు** సభ్యుల పెంపుదల అంత తేలిక కాదు. జనాభా ప్రాతిపదిక ఒక పాయింట్ అయితే, జనాభా పెరుగుదల సేకరణ తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ మొదలు కావాలి. తరువాత పార్లమెంటులో అన్నిపార్టీల వారితో విస్తృతంగా చర్చ జరగాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమ్మతి పొందాలి. చివరకు చట్టం చేయాలి. ఈ ప్రోసెస్ చాలా శ్రమతో, కాలయాపనతో కూడినది. కేంద్రం ఈ పెంపుదల ఆలోచనను బయట పెట్టగానే తొందరపడి తమిళనాడు ముఖ్యమంత్రి హడావిడిగా బి.జె.పియేతర రాష్ట్ర ముఖ్యమంత్రులందరితో సమావేశం నిర్వహించారు. పాల్గొన్న సభ్యులందరూ కేంద్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. అందరూ ఘాటు ఘాటుగా మాట్లాడేశారు. ఆలు లేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది ఈ అనవసరపు తొందరపాటు చర్య. అయితే ఒక్క ముఖ్య విషయం ఇక్కడ గుర్తించాలి. కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి కావలసినంత మెజారిటీఉందికదాని రాష్ట్రాల అభిప్రాయాలను విస్మరిస్తే పరిస్థితులు విషమంగా పరిణమిస్తాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మత రాజకీయాలు

**తమ** వద్దకు వచ్చే రోగులని ఆరోగ్యవంతులని చేసి పంపాలని వైద్యులు అనుకుంటారు. అలానే విద్యను బోధించే గురువులు, బట్టలుకుట్టే దర్జీలుతమ వృత్తిధర్మాలనునెరవేర్చాలని చూస్తారు. అవసరార్థం తమ వద్దకు వచ్చిన వారి కులం, మతం తెలుసుకునే ప్రయత్నంచేయరు. ఎవరికైనా తమసేవలను అందించడానికి సిద్ధం అంటారు. కళాకారులకి కూడా కులమతాల పట్టింపులుండవు. తామున్న రంగాలకు న్యాయం చేయాలని చూస్తారు. మనదేశంలో స్థిరపడి కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన విదేశీయులు ఎందరో ఉన్నారు. అయితే ఈ మధ్య కొందరు కుల మతాలను తరచు ప్రస్తావిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రిజర్వేషన్ గడువు పెంచాలి

**రైల్వే** రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యంఉండేది. కానిఇప్పుడు రెండునెలలకు కుదించారు. జనప్రయాణరద్దీదృష్ట్యా మళ్లీ90రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. దీనివలన90రోజుల ముందే రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మావోయిస్టుల నియంత్రణలో పోలీసు పాత్ర

**ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు.**



రావులపాటి సీతారాంరావు

గడిచిన రెండుమూడు సంవత్సరాలలో మావోయిస్టుల ప్రతి ఘటనతోపాటు వారి అణచివేతను కూడా ప్రభుత్వాలు క్రమపద్ధతిలో చేస్తుండటం అందరూ గమనిస్తూనే ఉన్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలు క్రమేపీ ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల వల్లనో, మావోయిస్టు విధానాలపట్ల ఆకర్షణ లేకపోవడం వల్లనో బాగా తగ్గిపోయాయి. ఎక్కువ మంది మిలిటెంట్లు, మావోయిస్టులు, అడవులలో అనారోగ్యం పాలిటబడి, వయసు పైబడటం వల్ల ప్రభుత్వాలకు లొంగిపోతున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అయితే అసలు సిసలైన పరిష్కారాన్ని అటు మావోయిస్టులూ, ఇటు ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ఇంకా ఈ సమస్య అప్పుడప్పుడూ తలెత్తుతూనే ఉన్నది. మిలటరీ పరిష్కారం అంటే ప్రభుత్వ అణచివేత ధోరణి. అదే విధంగా మావోయిస్టుల బుల్లెట్ సిద్ధాంతం ఈ మారిన కాలంలో, కాలం చెల్లిన సొల్యూషన్లుగానే పరిగణించాలి. విద్యార్థులు, యువత ఇది వరకటి మాదిరి ఈ ఉద్యమ ధోరణికి ఆకర్షితులు కాకపోవడం వల్ల మావోయిస్టుల సంఖ్య క్రమేపీ గణనీయంగా తగ్గిపోతున్నది. యువతకు ఉద్యోగాలు దేశంలో కాకపోయినా ఇతర దేశాలలో ఎక్కువ సంఖ్యలో లభిస్తుండటంతో అటు వైపు దారిమళ్లించారు. ట్రైబల్ ప్రాంతాలలో కూడా యువకులకు విద్యాబుద్ధులు అమరటంతో, మావోయిస్టుల ప్రభావానికి లోనుగాకుండా పట్టణాలకు దారి పట్టి మెరుగైన జీవన విధానాలను వెతుక్కుంటున్నారు. అర్బన్ ఏరియాస్‌లోకూడా మావోయిస్టుల స్లీపర్ సెల్స్ బాగా తగ్గిపోవడం వల్ల వారు పట్టణాలలో బలహీనపడ్డారు. పౌరహక్కుల సంఘాలు కూడా ప్రస్తుత పరిస్థితులలో అచేతనావస్థలో ఉన్నాయి. ఇన్ని పరిణామాల మధ్య కేంద్రప్రభుత్వం దృఢవైఖరి వల్ల మావోయిస్టులు నిశ్చేష్టులవటంతో ఉద్యమం నీరుకారే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యబస్తర్, చత్తీస్‌ఘడ్‌లో జరిగిన రెండు ఆపరేషన్లలో దాదాపు 30 మంది మావోయిస్టులు హతమయ్యారు. దీనితో దాదాపు 100మందికి వారి హతుల సంఖ్య పెరిగింది. దాదాపు 20 సంవత్సరాలపైబడి కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టులు చేస్తున్న ఉద్యమాన్ని ప్రస్తుతం సంకట పరిస్థితిలోకి ప్రభుత్వాలు నెట్టి వేశాయి. మళ్లీ వారు తలెత్తే పరిస్థితి, ఈ ఛాలెంజిని అధిగమించే పరిస్థితి రానున్న కాలంలో ఉంటుందా అన్నది అనుమానాస్పదంగానే మారింది. నిజానికి 2000 సంవత్సరం అటూ ఇటుగా మావోయిస్టుల పోరాటం ఎప్పుడైతే ప్రభావిత రాష్ట్రాల ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా దేశ భద్రతకు, సామాన్యుల రక్షణకు ఛాలెంజీగా పరిగణించి దిద్దుబాటు చర్యలు ముఖ్యంగా పోలీసులు క్రమపద్ధతిలో శిక్షణ పొంది (ఉదాహరణకు అవిభక్త ఎ.పిలో గ్రేహౌండ్స్ నిర్మాణం, శిక్షణ) ఎదురుదాడితోపాటు, వారి ఆనుపానులు కనుక్కోవటమేగాకుండా వారికి సహాయపడే మిలిటెంట్లుస్లీపర్ సెల్స్‌తో సహా ఏరివేత కార్యక్రమం, ఎన్‌కౌంటర్లు తలపెట్టారో, మావోయిస్టులు కేవలం చత్తీస్‌ఘడ్ లాంటి ప్రాంతాలకే, వారి ఉనికి కోసం పరిమితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వాలు మార్పులకు లోనయినా, నక్సలైట్లుగా



పిలవబడే మావోయిస్టులను నియంత్రించటంలో వెనుకడుగు వేయలేదు. చర్చల పేరిట అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ఒకవిధంగా మావోయిస్టుల నాయకత్వాన్ని బలంగా దెబ్బతీసింది. తెలుగు రాష్ట్రాలలోని పోలీసులు ప్రాణలు పోగొట్టుకోటానికి కూడా సిద్ధపడి రాష్ట్రాల భద్రతను కాపాడటం నిజంగా హర్షణీయం. అందుకే ఈ రాష్ట్రాలలో మావోయిస్టులు దాదాపు కనుమరుగయ్యారు. హింస ద్వారా, బుల్లెట్ ద్వారా రాజ్యాధికారం పొందాలనే కమ్యూనిస్టు మావోయిస్టుల భావజాలానికి కాలం చెల్లిందని, భారతదేశంలో ప్రజాస్వామ్య పాలనను హెచ్చుమందిప్రజలు ఆమోదించారన్న నగ్నసత్యాన్ని వారు కాదనలేని తప్పని పరిస్థితి. అడవి ప్రాంతాలలో ట్రైబల్స్ నివసించే ప్రాంతాలలో చదువులేని అమాయక ప్రజానీకాన్ని ముఖ్యంగా యువతను మిలిటెంట్లుగా మార్చి, బలం ఉన్నట్లు ప్రజామోదం పొందాలనుకోవటం, ఇప్పటి పరిస్థితుల్లో ప్రజానీకానికి ఆమోదయోగ్యం కాదు. కొలంబియాలోని రివెల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్.ఎ.ఆర్.సి), నేపాల్‌లోని మావోయిస్టులు అనుభవం వల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పారు. అందువలనే మావోయిస్టులు మనదేశంలో కూడా వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని జనజీవనంలో భాగమై ట్రైబల్ ప్రజల బాగోగులు చూడ ప్రయత్నిస్తే ఎవరూ కాదనలేరు. కేవలం బలప్రయోగం ద్వారానే వారు మూఢనమ్మకాలతో వారి భావజాలం ద్వారా ఫలితాలు రాబట్టాలంటే సాధ్యం కాని పరిస్థితులలో భారతదేశమే కాదూ మిగతా ప్రభావిత దేశాలు కూడా ఉన్నాయి. అయితే మనదేశంలోని ప్రభుత్వాలు కూడా బలప్రయోగం ద్వారా కాకుండా సామరస్య ధోరణిలో ప్రజలు శాంతియుత పద్ధతులతో, ప్రజాస్వామ్య పరిధిలో సంక్షేమంతోపాటు, అభివృద్ధి అందరికీ సాధించటం సాధ్యమే అన్నది చేతల ద్వారా నిరూపించటం ఒకలక్ష్యంగా పెట్టుకోవాలి. ఏపనికైనా జనామోదం అవసరం. అది సాధించుకోవాలి. అలాకాకుండా కేవలం మిలటరీ పద్ధతులు అవలంబిస్తే మావోయిస్టులు, వారి సిద్ధాంతాలకు ఊపిరి పోసినట్లవుతుంది. ఆ ఎరుకతో రాష్ట్రాలలోని పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, ప్రజాహిత పాలన సాగిస్తే మావోయిస్టులకు ఉనికే ఉండదు. లొంగిపోతున్న మావోయిస్టులు గత చరిత్రను మర్చిపోయి జనసామాన్యంలో కలిసిపోయే విధంగా పరిస్థితులూ, సౌకర్యాలను కల్పించాలి. సాల్వాజుడుం కాంపెయిన్ అనుభవం ఇంకా ప్రభుత్వంమీద పడ్డ ఆరోపణను తొలగించలేకపోతున్నది. ఎన్‌కౌంటర్లలో క్రాస్‌ఫైర్‌లో చాలా మంది అమాయక ట్రైబల్స్ మిలిటెంట్లుగా భావించబడి, బలైపోయారన్న అపవాదును ప్రభుత్వాలు మూటగట్టుకోకూడదు. త్వరితగతిన మావోయిస్టుల ప్రభావిత అడవి ప్రాంతాలలో, రవాణా సౌకర్యంతోపాటు, విద్యా వైద్యశాలలు నిర్మించాలి. కొన్నిచోట్ల తిరుగుబాట్లు ఎదుర్కోవాల్సి వచ్చినా, తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, అణిచివేత బదులు, అభివృద్ధి పథంలో ప్రయోజనాలను ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలను ముందుండి అందచేయడం వలనే! ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు. ●

# వాతావరణ హెచ్చరికలపై అవగాహన అవసరం


కింజరాపు అమరావతి

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరం అత్యంత వేడి సంవత్సరం అని డబ్ల్యూఎంఒ ఇటీవల నిర్ధారించింది. సంక్లిష్ట పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం, అంచనా వేయడం కోసం ప్రభావవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణ హెచ్చరిక కేంద్రాల ఖచ్చితమైన వాతావరణ సూచన, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ప్రజలను అప్రమత్తం చేస్తాయి. ఇది వారి జీవనోపాధి అల్లకల్లోలం కాకుండా కాపాడుతుంది. మానవ ప్రేరిత వాతావరణ మార్పు మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నందున, ప్రభావవంతమైన బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల అవసరం గతంలో కంటే చాలా ముఖ్యమైనది. రాబోయే తుఫానులు, వరదలు లేదా కరువుల గురించి ప్రజలను హెచ్చరించే, సహాయక చర్యలను అందించే వ్యవస్థలు విలాసవంతమైనవి కావు. కానీ జీవితాలను రక్షించే, ఆర్థిక నష్టాలను తగ్గించే, పెట్టుబడిపై దాదాపు పది రెట్లు రాబడిని అందించే ఖర్చుతో కూడుకున్న సాధనాలు. ముందస్తు హెచ్చరికల వలన ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయినా చాలా వరకూ నష్టాన్ని నివారించవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఇప్పటికే మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రమాదకర వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల వల్ల కలిగే నష్టాలను తగ్గించాయి. వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ వీటి ఆవశ్యకత పెరుగుతూనే ఉంది. అయితే అత్యాధునిక సాంకేతికతతో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయాలంటే ప్రపంచంలో కొన్ని దేశాలకు మాత్రమే సాధ్యం అవుతుంది. అల్ప ఆదాయ దేశాలు ఈ వ్యవస్థలు నిర్మించుకోలేవు. ఇది ప్రపంచ దేశాల మధ్య అంతరాలను సృష్టిస్తుంది. కానీ అన్ని దేశాల ప్రజల ప్రాణాలను కాపాడటం, జీవనోపాధిని రక్షించడం, సమాజ స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటివి అన్నిదేశాల ఉమ్మడిబాధ్యత. దీనికొరకై ఈ అంతరాలను తగ్గించడం లేదా మూసివేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ఏడాది ఇతివృత్తంగా "ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి మూసివేయడం"గా తీసుకోవడం జరిగింది. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను పెంపొందించడంలో ప్రపంచ సహకార ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి తగ్గించడం ద్వారా, మనం సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే ప్రపంచాన్ని నిర్మించగలము. బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ప్రపంచ స్థితి ( గ్లోబల్ స్టేటస్ ఆఫ్ మల్టీ హాజార్డ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ ఎంహెచ్ఇడబ్ల్యూఎస్) 2024 నివేదిక ప్రకారం 2015 నుండి ప్రపంచం అత్యధిక స్థాయిలో ముందస్తు హెచ్చరిక కవరేజీని నివేదించింది. తక్కువ సమగ్రమైన ఎంహెచ్ఇడబ్ల్యూఎస్ ఉన్న దేశాలు విపత్తు సంబంధిత మరణాల నిష్పత్తిని కలిగి ఉన్నాయని, ఇది గణనీయమైన నుండి సమగ్ర కవరేజ్ ఉన్న దేశాల కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ విపత్తు ప్రభావిత వ్యక్తులను కలిగి ఉన్నాయని నివేదించింది. 2024నాటికి 108 దేశాలు బహుళ ప్రమాదముందస్తు హెచ్చరిక వ్యవస్థలకు కొంత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపాయి. ఇది 2015లో 52 దేశాల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. అందరికీ ముందస్తు హెచ్చరికలు అనేది 2027 చివరి నాటికి ప్రజల్ ప్రాణాలను రక్షించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదకరమైన వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల నుండి రక్షించేలా చేయాలని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అందుబాటులోనికి తేవడానికి నాలుగు విషయాలు ప్రధానమైనవి. అవి ఒకటి విపత్తు ప్రమాద పరిజ్ఞానం కలిగి ఉండాలి. రెండు ప్రమాదాల గుర్తింపు, పరిశీలనలు, పర్యవేక్షణ, విశ్లేషణ అంచనా వేయగలగాలి. మూడు హెచ్చరిక సమాచారాన్ని వ్యాప్తి చేయగలగాలి. నాలుగు ప్రతిస్పందించడానికి సంసిద్ధత కలిగి ఉండాలి. అయితే అంచనా సామర్థ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినప్పటికీ, పరిశీలన నెట్‌వర్క్‌లు, అంచనా ఖచ్చితత్వం, అధికనాణ్యత వాతావరణ, జలసంబంధమైన డేటాను పొందడంలో అంతరాలు అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ వాతావరణ జల సంబంధమైన సేవలను బలోపేతం చేయడం వాతావరణ అనుకూలతకు మాత్రమే కాదు, ఇది ప్రపంచ స్థితిస్థాపకత, భద్రత ఆర్థిక స్థిరత్వానికి కూడా అవసరం. అన్ని దేశాలలో వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలకు స్థితిస్థాపకత, అనుకూల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వాతావరణ మార్పు చర్యలను జాతీయ విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలలో సమగ్రపరచడం, వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రభావ తగ్గింపు ముందస్తు హెచ్చరికపై విద్య, అవగాహన పెంచడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం చేయాలనియుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో పదమూడవది తెలుపుతుంది. 2030 కల్లా ఇవి సాధించాల్సిన అవసరం ప్రపంచ దేశాల అన్నింటి మీద ఉంది. ●

# నేటితరానికి ధర్మబిక్షం స్ఫూర్తికావాలి

బొమ్మగాని నాగభూషణం

ఒక పార్టీ బిఫారమ్స్ గెలిచిన ప్రజాప్రతినిధి రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియని రోజులు, అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారం కోల్పోతే మరో రకం మాట్లాడే నేతలే మనకు నిత్యం దర్శనమిస్తుంటారు. నేటి రాజకీయ వ్యవస్థ కప్పలతడ్కెడ రాజకీయాలతో కుప్పకూలిపోతున్న దశలో నిజాయితీ. రాజకీయాలకు ప్రతినిధులుగా ఉన్న త్యాగధనులు ఎవరైనా ఉన్నారంటే వారే ధర్మబిక్షం. ప్రజాప్రతి నిధులుగా కొనసాగిన నాటితరం నేతల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలియజెయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అటువంటి త్యాగమూర్తులలో ఒకరైన ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా స్మరించుకుందాం. 1930లోనే సూర్యాపేట మిడిల్ స్కూల్ విద్యార్థిగా బిక్షం అనే ఒక సామాన్య గీతకార్మిక కుటుంబం నుంచి వచ్చిన బొమ్మ గాని గోపమ్మ, ముత్తి లింగయ్య దంపతుల కుమారుడు నిజామ్ నవాబు జన్మదినోత్సవాలను పాఠశాలలో జరుపుటకు హెడ్మాష్టర్ ఖరీముల్లా ఖాన్ ఇచ్చిన ఫర్మానాను ధిక్కరించడమే కాదు నిరసనతో బహిష్కరించి సంస్థానంలో సంచలనానికి దారి తీసిన ఘనుడాయన. 1938లో హైదరాబాద్ ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో ఆరంభమై అగ్నికణంలా ఎగిసిన వందేమాతర ఉద్యమానికి నల్లగొండ హైస్కూలు విద్యార్థిగా నాయకత్వం వహించినందుకు బడినుండి బహిష్కరించారు. ఇలాంటి చదువులను తానే బహిష్కరిస్తున్నానంటూ తిరిగి సూర్య పేటకు చేరి ఆర్యసమాజ ఉద్యమాన్ని అందుకొన్న సమాజ సేవకుడు బిక్షం. పేదరికంతోనో దూరభారం వలననో చదువు కోలేని విద్యార్థులకోసం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ స్ఫూర్తిగా సూర్యాపేటలో హాస్టల్ నెలకొల్పి పేద బడుగులకే కాదు ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి (సినీ యాక్టర్) వెదిరె రామ్మోహన్ రెడ్డి, కట్టా చినవెంకట్ రెడ్డి మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి వంటి ఉన్నత వర్గాల వారికి హరిజన వాడలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో రాత్రి వయోజన కేంద్రాలను నిర్వహించి ఎడ్ల గోపయ్య మాజీ ఎం.ఎల్.ఎ తదితరులనెందరినో అక్షరాస్యులుగా, రాజకీయ చైతన్యవంతులుగా మలిచిన విద్యావేత్త బిక్షం. ఒక చేతితో దాన మడిగి, రెండో చేతితో విద్యార్థుల విద్యకోసం ధర్మం చేసిన బిక్షం కేవలం బిక్షం కాదని అతడు ధర్మబిక్షం అని సూర్యా పేటలో బిక్షం స్థాపించిన వసతిగృహం వార్షికోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నాటి హైదరాబాద్ నగర కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామిరెడ్డి ఇచ్చిన ధర్మ బిరుదుతో తల్లిదండ్రులు పెట్టిన పేరు బిక్షం కాస్తా నాట నుండి ధర్మబిక్షంగా మారింది. రష్యా విప్లవ ప్రభావాలు, దేశంలో స్వాతంత్ర పోరాటాలు అన్నింటికంటే ముఖ్యంగా రష్యా విప్లవ రచయిత మక్సింగోర్కి రచించిన నవల తాను కమ్యూనిష్టుగా మారడానికి దోహదం చేసిందంటారు ధర్మబిక్షం. నల్లగొండ జిల్లాలో తొలి కమ్యూనిష్టు సెల్ను ఏర్పాటు చేసిన ఘనత కూడా ధర్మ బిక్షానికే దక్కుతుంది. నల్లగొండ జిల్లాలో ఆయన ముద్రలేని కార్మిక, ఉద్యోగ సంఘాలు లేవు అంటే అతిశయోక్తికాదేమో.



ధర్మబిక్షం

నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం జాతికి గర్వ కారణమే అయితే డ్యామ్ నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికుల హక్కులు కూడా ముఖ్యమేనంటూ వారి పక్షాన సంఘంపెట్టి పోరాడిన కార్మికనేత ధర్మబిక్షం. మూడుసార్లు ఎం.ఎల్.ఏగా గెలిచిన సాదాసీదాగా ఆఫీసులకైనా. అసెంబ్లీకైనా రిక్షాపైనే ప్రయాణం చేసిన సామాన్యప్రజల ప్రతినిధి ధర్మబిక్షం మొదటిసారి పార్లమెంట్‌కు పోటీలో దిగుతూ నేను ధనవంతున్ని కాదు నన్ను గెలిపించుకోవాలంటే మిరే నాకు ఓటు వేయాలి నా ప్రచారానికి, నామినేషన్కు నోటు మిరే ఇవ్వాలి అని ఆయన ఎన్నికల ప్రచారంలో చేసిన విజ్ఞప్తికి స్పందించి అప్పటిక ప్పుడు ప్రజలు నామినేషన్కు సరిపడ డబ్బును విరాళం ఇచ్చారు. ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో దర్మబిక్షాన్ని గెలిపించుకున్నారు. రెండవ పర్యాయం నల్లగొండ లోక్‌సభ బరిలో 480 మంది అభ్య ర్థులు పోటీచేయగా న్యూస్ పేపరంతటి బ్యాలెట్ పత్రంలో ధర్మబిక్షం ఎన్నికల గుర్తు కంకి కొడవలిని గుర్తించి ఓటువేసి ప్రజలు ఆయనను 76వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు. ఇది ధర్మబిక్షం పట్ల ప్రజల ప్రేమను చిహ్నమే కాదు భారత ఎన్నికల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచి పోతుంది. ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదున్నర సంవత్సరాలు జైలు జీవితం గడుపుతూనే చెంచెల్‌గూడ జైల్ ఔరంగాబాద్ జైళ్ళలో ఒకవైపు సంస్థానంలో సాయుధ పోరాటానికి మద్దతుగా, మరోవైపు జైలులో మగ్గుతున్న రాజకీయ ఖైదీల హక్కుల కోసం పోరాటాలు చేసిన నేత బొమ్మగాని ధర్మబిక్షం, పోలీసుల టార్చర్లను చీకటి జైలు గది నిర్బంధాలను చిరునవ్వుతో భరించిన త్యాగశీలి ప్రముఖ కమ్యూనిష్టు నేత ధర్మబిక్షం, స్వాతంత్ర ఉద్యమానికి మద్దతుగా నూలు వడికి, విదేశీవస్తువుల బహిష్కరించి గ్రంథాలయోద్యమాలను నడిపిన స్వాతంత్ర పోరాట సిపాసి ధర్మబిక్షం. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన రోజున కూడా ఆయన జైలు గోడల నడుమ రాజకీయ ఖైదీగా జైలు జీవితం అనుభవించారు ధర్మబిక్షం. భారత ప్రభుత్వం ఆయనను స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తించి తామ్ర పత్రంతో సన్మానించింది. ఆయన సేవలను, ఆయన ఆదర్శాలను, పార్లమెంట్ సభ్యుల బృందం కలిసినప్పుడు ప్రస్తావించిన నాటి ప్రధాని పి.వి.నర్సింహ్మారావు ధర్మబిక్షం స్వార్థమెరుగని నాయకుడు అని, ప్రజల కోసమే తప్ప తన కోసం ఏనాడు సిఫారసులు చేయమని కోరని నిస్వార్థ రాజకీయ నాయకుడని ప్రసంసించడం ఈసందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితము. ధర్మబిక్షం వంటి నాయకుని స్ఫూర్తి నిరంతరం ప్రజలకు అందాలంటే ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పడం, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించడం. వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించడం వంటి కనీస బాధ్యతలు నేటి ప్రభుత్వాలు గుర్తిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. ●

# అంగన్‌వాడీ ఆయా విధి నిర్వాహణపై విచారణ

**ఎ కొండూరు, మార్చి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎ కొండూరు మండలం పెద్ద తండా అంగన్‌వాడీ కేంద్రం ఆయా విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తుందని ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఇటీవల చిన్నారుల తల్లులు ఫిర్యాదు చేశారు.



ఈ ఫిర్యాదు మేరకు ఆయాపై విచారణాధికారిగా గంపలగూడెం మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై మునిలక్ష్మిని నియమించినటు ్ల గ్రేడ్-1 సూపర్‌వైజర్ సిహెచ్ రేవతి కుమారి తెలిపారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి మునిలక్ష్మి ఆయాపై విచారణ జరిపారు. చిన్నారుల తల్లులు ఆయా విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చిన్నారులకు కేంద్రానికి తీసుకొనిరావడంలో అలసత్వం తదితర ఫిర్యాధులను ఆయాపై శాఖాపరమైన చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తిరువూరు ఐసిడిఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్ సిహెచ్ రేవతి కుమారి మంగళవారం తెలిపారు. సూపర్‌వైజర్ టి శివకుమారి, సీనియర్ అసిస్టెంట్ బి చైతన్యదేవి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ నిర్మాణానికి గ్రహణం

## - గుత్తేదార్ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**ఎ కొండూరు, మార్చి 25, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30కి ఆనుకుని ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామం, మాన్‌సింగ్ తండా స్టేజీల వద్ద గత వైసిపి ప్రభుత్వంలో విజయవాడ ఎంపి నిధులతో గుత్తేదార్ నిర్మించ తలపెట్టిన బస్‌షెల్టర్ల నిర్మాణం ఫిల్లర్ల వరకు పని నిలిచిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు ప్రయాణీకులు ఈ బస్ షెల్టర్లకు



గ్రహణం పట్టినవైనంపై గుత్తేదార్ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. ఇకనైనా మద్యలో ఆగిపోయిన బస్‌షెల్టర్ల నిర్మాణం పూర్తిచేసి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్న తమను ఆదుకోవాలని ఈ ప్రాంత దళిత గిరిజన బిసి మైనార్టీ వర్గాల ప్రజలు ప్రయాణీకులు ప్రస్తుత కూటమి విజయవాడ ఎంపికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# బౌద్ధమత ప్రతినిధులతో పర్యటించిన ఎమ్మెల్యే భాష్యం

**పెదకూరపాడు, (అమరావతి) మార్చి 25 ప్రభాతవార్త :** భౌద్ధ మత ప్రతినిధులతో కలిసి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అమరావతిలో పర్యటించారు. బుద్ధుని విగ్రహం, మ్యూజియాన్ని జపాన్‌కు చెందిన బౌద్ధ మత ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. అమరావతిలోని బుద్ధుని విగ్రహం, మ్యూజియం అభివృద్ధి పై భౌద్ధమత ప్రతినిధులతో ఎమ్మెల్యే



భాష్యం ప్రవీణ్ చర్చించారు. శాంతికి ప్రతి రూపమైన భౌద్ధ ధర్మం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డానియేల్, ఎంపిడిఓ పార్వతి, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# లేడీ అఘోరి నుండి మా అమ్మాయిని కాపాడి మాకు అప్పగించండి

**మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త :** గత కొంత కాలంగా లేడీ అఘోరీగా చలామణి అవుతున్న అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి తన కూతుర్ని మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి పోయాడు అని మంగళగిరి పట్టణంకు చెందిన తురిమెల్ల కోటయ్య సోమవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కూతురు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్నదని నాలుగు నెలలక్రితం లేడీ అఘోరి మంగళగిరి నేషనల్ హైవే మీద ఒంటి మీద



బట్టలు లేకుండా హల్చల్ చేస్తుంటే.. పోలీస్ వారు ఎవరైనా మహిళలు ఉంటే కొంచెం లేడి అఘోరికి బట్టలు కప్పండి అని చెప్పిన తర్వాత తమ కూతురు ధైర్యంతో వెళ్లి బట్టలు కప్పిందని, అప్పటినుంచి నా కూతురు ఫోన్ నెంబర్ తీసుకొని మాట్లాడుతూ జరుగుతుందని కొంతకాలం గడిచిన తర్వాత మా ఇంటికి కూడా వచ్చి నా కూతుర్ని మాయమాటలతో మోసం చేసి ఆకుపసరుతో లేపనాలు పూసి, వశీకరణ చేసుకొని అఘోరీల ఆశ్రమానికి యువరాణిని చేస్తామని చెప్పి తన కూతుర్ని పూర్తిగా తనవైపు తిప్పుకున్నాడని తెలిపారు. ఇప్పుడు ఆ అమ్మాయి మా బ్రమలో లేదని లేడీ అఘోరి బ్రమలో ఉన్నదని ఇలానే అతని వద్దనే ఉంచితే మా అమ్మాయి మాకు దక్కదని దయచేసి మా అమ్మాయిని లేడీ అఘోరి నుంచి కాపాడి మా చెంతకు చేర్చాలని తల్లిదండ్రులు ప్రాధేయపడుతున్నారు. ఇదే విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ , లేడీ అఘోరి అడ్రస్ అనేది తెలియదు.., ఎక్కడ ఉంటుందో తెలియదని ఆమె మీద కేసు కూడా నమోదు చేయలేమని పోలీసులు తెలియజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దయచేసి ఈ అంశాన్ని ప్రభుత్వం వారు గానీ పోలీస్ వారు గానీ ప్రత్యేక దృష్టి సారించి లేడీ అఘోరి అలియాస్ శ్రీనివాస్ మాయలో భ్రమలో ఉన్న తమ కూతురిని కాపాడి మాకు అప్పజెప్పాలని తండ్రి కోటయ్య పోలీసులను వేడు కుంటున్నారు.

# ఐపిఎల్ సీజన్‌లో ధోని స్ఫూర్తితో మెన్ ఆఫ్ ప్లాటినమ్

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** ఐపిఎల్ సీజన్ ఊపందుకుంది. మరోసారి ఎల్లో జెర్సీ వేసుకుని ముందుకొచ్చాడు. ధోని అభిమానులకు ఇది కేవలం క్రికెట్ కాదు.. విశ్వాసపు పునాదుల మీద నిర్మించిన తిరుగులేని బంధం.. ప్రత్యేకంగా మెన్ ఆఫ్ ప్లాటినమ్ ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ ఆవిష్కరించారు.

# శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు

**పెదకాకాని, మార్చి25, ప్రభాతవార్త:** పెదకాకానిశ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానములో మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణములో ఉన్న కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదనిఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా కాజగ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణ ాధికారి పుణ్యాల వెంకటరెడ్డి హజరైనారని తెలిపారు. మంగళవారం ఉదయం 9.00గంటలకు ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం 4.00గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 109రోజులకు కానుకల హుండీల ద్వారా రూ.58,03,497-లుఅన్నదానము హుండీ ద్వారా రూ.2,89,270-లు బంగారము 0.05.300మి.గ్రా, వెండి 0.438.000 గ్రాములు, విదేశి కరున్సీ అస్ట్రేలియా20డాలర్లు, యు.యస్. ఎ.139డాలర్లు, ఇంగ్లాండు 10పాండ్లు, నేపాల్ రూ.130, ఇండోనేషియారూ.5000 ఆదాయము వచ్చినదని దేవస్థాన ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# చక్కని ఆరోగ్యానికి ప్రతిరోజు గుప్పెడు బాదం

## - ప్రజా ఆరోగ్య అవగాహన సదస్సు

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** సమతుల ఆహారం తీసుకోకపోవడం వల్ల మధుమేహం గుండెజబ్బులు ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి ప్రతి రోజు ఆహారంలో గుప్పెడు బాదం తీసుకుంటే చక్కని ఆరోగ్య స్వంతమవుతుందని ప్రముఖ న్యూట్రిషియన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి కాలిఫోర్నియాలోని బాదంపప్పు బోర్డు ఆధ్వర్యాన మంగళవారం హోటల్ వివంతలో జరిగిన ప్రజా అవగాహన సదస్సులో తెలిపారు. వీరితో పాటు సంస్థ వ్యవస్థాపకురాలు ప్రముఖ మోడల్ ప్రజ్ఞా అయ్యంగార్ పలువురు ప్రముఖులు పాల్గొని సందేశం ఇచ్చారు. కార్యక్రమానికి ఆర్‌జె సౌజన్య సంధానకర్తగా వ్యవహరించారు.

# విజయవాడ వార్త

## ఏకమొత్తంలో పన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీపై 50 శాతం తగ్గింపు : మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త:** పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాల్లో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపర్చడానికి, ఆస్థి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై ఈ నెల 31 లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లింపులు చేస్తే, వడ్డీపై 50 శాతం రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసిందని మున్సి పల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్థి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలున్న అనగా ఈ ఆర్థిక సంవత్స రం వరకు ఉన్న బకాయిలు, ఈ ఆర్థిక సంవత్స రం పన్ను బకాయిలు 50 శాతం వడ్డీతో ఈ నెల 31 లోపు ఒకేసారి ఏకమొత్తంలో పొందవచ్చన్నారు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్స రంలో ఇప్పటికే మొత్తం వడ్డీతో కట్టిన వారందరికీ కూడ వర్తిస్తుందని, సదరు 50 శాతం వడ్డీ రాబోయే ఆర్థిక సంవత్స ర పన్నులకు జమకాబడుతుందని ఆయన తెలిపారు.

# వృద్ధాశ్రమంలో వసతులన్నీ కల్పించాలి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త:**

వృద్ధాశ్రమంలో ఉండే వారికి ఎటువంటి అసౌకర్యం కల్గకుండా మరమ్మత్తులన్నీ త్వరగా చేయాలని మున్సి పల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను మంగళవారం ఉదయం ఆయన తన పర్యటనలో భాగంగా ప్రకాష్‌నగర్‌లో ఉన్న మోడ్రన్ ఫిష్ మార్కెట్, రాజీవ్‌నగర్‌లో ఉన్న వృద్ధాశ్రాన్ని, అజిత్‌సింగ్‌నగర్‌లో ఉన ్న అన్నా క్యాంటీన్‌ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మో డ్రన్ ఫిష్ మార్కెట్, వృద్ధాశ్రమంలో వసతులన్నీ కల్పించాలన్నారు. మోడ్రన్ ఫిష్ మార్కెట్‌లో వ్యాపారస్థులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా నగరపాలక సంస్థ కల్పించే సౌకర్యాలను కల్పించాలని నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం రాజీవ్‌నగర్‌లోని వృద్ధాశ్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అజిత్‌సింగ్‌నగర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహారం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని, త్రాగునీటి సరఫరా వాడుకునే నీటి సరఫరా ప్రతినిత ్యం ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ప్రజల అభిప్రాయాలను కనుక్కొని ఎప్పటికప్పుడు ఎటువంటి లోపాలున్నా వెంటనే సరిదిద్దుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇంఛార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్లతో కాలనీ కళకళ..

# తాగునీరు లేక ప్రజలు విలవిల

**కంచికచర్ల మార్చి 25 ప్రభాతవార్త:** మౌళిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం స్థానిక అవసరాలకు కావలసిన నిధులు సమకూర్చి పనుల శరవేగంగా చేయాలని చెప్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనలో స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నత్తనడక నడిపిస్తూనే ఉన్నారు. ఉదాహరణకు కంచికచర్ల మోడల్ కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు గత నాలుగు ఐద నెలలుగా చేస్తున్నప్పటికీ ఇంకా కాలనీలో నాలుగు రోడ్లు మిగిలే ఉన్నాయి. వాటితో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి మురుగు నీరు చేరి దోమల బెడదతో కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు. మెయిన్ రోడ్‌లో కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి పంచాయతీ విద్యుత్ లైట్లను మూడు తీగల లైన్లుగా మార్చి లోవోల్టేజ్ సమస్యను తీర్చేందుకుగాను నూతన త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయవలసి ఉంది. గత ప్రభుత్వంలో మొదలెట్టి సగంలో ఆపేసిన కమ్యూనిటీ హాల్‌ను నిర్మించవలసి ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా మంచి నీరు కొరతను అధిగమించేందుకు గాను గత 2014-19 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అనుమతి పొంది కాలయాపన వలన నిర్మాణం ఆగిపోయిన మంచినీటి బ్యాంక్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసి ప్రజలందరికీ మంచినీరు అందే విధంగా



అధికారులు పనులను చేపట్టవలసి ఉంది. అధికారుల నిర్లక్ష్యంతో గతంలో అనుమతి పొంది ఆగిపోయిన పనులన్నీటినీ అనుమతులను పొంది మిగతా పనుల్నింటినీ కూటమి ప్రభుత్వంలోని స్థానిక నాయకులు ,అధికారులు సత్వరమే మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చి మోడల్ కాలనీ, ఇందిరా కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# కంచికచర్లలో పొలం పిలుస్తోంది

**కంచికచర్ల మార్చి 25 ప్రభాతవార్త:** కంచికచర్ల మండలంలోని కంచికచర్ల గ్రామంలో పొలి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు అవశ్యకత, నేల సంరక్షణ, సబ్సిడీలో అందుబాటులో ఉన్న



వ్యవసాయం యాంత్రీకరణ పరికరాలు, రైతులకు సబ్సిడీ మీద తైవాన్ స్ప్రేయర్ , ట్రాక్టర్ పరికరాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాల కులు ఐ కె శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కె.విజయ్‌కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు హనీష్ పాల్గొనడం జరిగింది.

# అధికారుల సమస్యల పరిష్కారానికి చొరవచూపండి : వినుకొండ రాజారావు

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతర కఠోర శ్రమ చేస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని సంకల్పంతో మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టరు డాక్టరు పద్మావతి చేస్తున్న కృషి అభినందనీయమని అపరిష్కృతంగా ఉన్న అధికారుల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చామని పరిష్కారానికి కృషి చేస్తామని గొల్లపూడి డైరెక్టర్ కార్యాలయంలో ఎపి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతికి వినతిపత్రం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం సునీల్ కుమార్, కాశిపోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 3 గ్రావెల్ టిప్పర్లు సీజ్

**ఎ కొండూరు, మార్చి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం గోపాలపురం రెవెన్యూ ఫారెస్ట్ గట్టు నుండి అక్రమంగా రాత్రిపూట టిప్పర్లతో యధేచ్ఛగా మట్టి గ్రావెల్ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30లో సోమవారం రాత్రి మైలవరం ఎసిపి ప్రసాద్ ఎ కొండూరు ఎస్సై చల్లా కృష్ణ సిబ్బందితో దాడి చేసి టిప్పర్ డ్రైవర్లు బత్తుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, మాళవతు కిషోర్‌లను అదుపులోకి తీసుకుని వాల్టా చట్టం క్రింద కేసు నమోదు చేసి టిప్పర్లను సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నదని ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. అక్రమ మట్టి తోలకానికి కారకులు సర్పంచ్ కోల శ్రీను'ను అదుపులోకి తీసుకోవలసియున్నది. రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ మట్టి అక్రమ దందా నిర్వహిస్తున్న మట్టి మాఫియా అధికార పార్టీ అండదండలతో



పేట్రేగిపోయి కాసులకు కక్కుర్తి పడుతూ నియోజకవర ంలో కూటమి ప్రభుత్వ ప్రతిష్టను ఈ మట్టి మాఫియా దెబ్బతీస్తోందని పలువురు సీనియర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ మట్టి దందాను ఈ కూటమి ప్రభుత్వం అరికట్టి పార్టీ ప్రతిష్టను కాపాడాలని సీనియర్లు వేడుకొంటున్నారు.

# వైస్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** బెజవాడ బార్ అసోసియేషన్ 2025-26 ఎన్నికల్లో ఏకగ్రీవంగా పిళ్ళ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని న్యాయవాదులు సత్కరించారు. ఆక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికి అభినందనలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిబద్ధతతో కాపాడుతూ



న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఏపిపి తల్లాప్రగడ సుబ్బారావు, ఎక్స్ జిపి బూసి సతీష్‌బాబు, ఎక్స్ ఎల్పీ పలగాని రవి, ఉమ్మడి కృష్ణాజిల్లా కాపు సెల్ చైర్మన్ అల్లం రాజేష్ పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు కలిసి సన్మానించారు.

# సేద్యపు నీటికుంటల పనులు ప్రారంభించిన కోట పుల్లారావు

**ఎ కొండూరు, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో స్థానిక ఎంపిటిసి మెంబర్ మాజీ సర్పంచ్ కోట పుల్లారావు సేద్యపు



నీటి కుంటల పనులకు ప్రారంభోత్సవానికి భూమి పూజ నిర్వహించారు. 1.50 లక్ష సేద్యపు నీటి కుంటల ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకుందని అందులో భాగంగానే ఈ సేద్యపు నీటి కుంటల పనులను ప్రారంభించినట్లు కోట పుల్లారావు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఈ సేద్యపు నీటి కుంటల పనుల ప్రారంభ కార్యక్రమంలో ఎం.ఎన్ ఆర్ఇ.జి.ఎస్ అధికారులు, కూలీలు, ఉపాధి హామీపధకం కూలీలు, కూటమి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# తిరువూరు మున్సిపల్ చైర్మన్ గత్తం కస్తూరిబాయి రాజీనామా

**తిరువూరు, మార్చి 25, ప్రభాతవార్త :** తిరువూరు మున్సి పల్ చైర్మన్ గత్తం కస్తూరిబాయి వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్‌కు రాజీనామా లేఖ అందచేశారు.



# రోగులకు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలందిస్తాం

## - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరు తూర్పు, మార్చి25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే పేదలకు అత్యంత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించే దిశగా గుంటూరు ప్రభుత్వాస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో



సోమవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ రోగులకు అవసరమైన సదుపాయాలపై సమీక్ష చేస్తున్నామని, ఎప్పటికప్పుడు నూతన పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సహకారంతో సీఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ సహకారంతో అన్ని రకాల వైద్యసేవలకు సంబంధించిన పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. త్వరలోనే ఆస్పత్రిలో ఎఫ్ఎన్వో, ఎంఎన్వో, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఆస్పత్రిలో వాహనాల పార్కింగ్ సమస్య పరిష్కారానికి, రోడ్ల విస్తరణకు సంబంధిం చిన పనులు ప్రారంభిం చామని, మాతా శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులు వేగవంత ౕమయ్యాయని స్పష్టం చేశారు. సీఎం చంద్ర ౕబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో గుంటూరు ప్రభుత్వాస్పత్రిని పేదలకు సంజీవనిగా మార్చబోతు న్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ ఎస్ ఎస్ వి రమణ, కేర్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్ రసూల్, డాక్టర్ ఉమా శంకర్, కార్పొరేటర్ సమత, అశోక్ పాల్గొన్నారు.

# వేసవిలో ఏసి డీల్స్‌పై ఫ్లిఫ్‌కార్ట్ నూతన ప్రచారం

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** భారతదేశ స్వదేశీ ఈ కామర్స్ ఫ్లాట్‌పామ్ ఫ్లిఫ్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం సాటిలేని ఆఫర్లను మిళితం చేసి ఎసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్ అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ప్రచారం రూపొందించినట్లు సంస్థ మీడియా విభాగ హెడ్ ప్రతీక్‌శెట్టి

IN THE HON'BLE SUPREME COURT OF INDIA
CIVIL ORIGINAL JURISDICTION
TRANSFER PETITION (CIVIL) No. 2476 OF 2023

IN THE MATTER OF:
Smt. Bellamkonda Sadana @ Kamidi Sadana ...PETITIONER
Versus
Shri. Bellamkonda Chaitanya Varma ...RESPONDENT

To,
Bellamkonda Chaitanya Varma S/o. Sivaji Raju, Permanent R/o. D.No. 26-14-17, 3rd Floor, Lavanya Residency, Gandhinagar Vijayawada, Andhra Pradesh.
Presently R/o. 523, Wheldon Shivers Dr. Ewing, New Jersey 0868-2416, USA.

WHEREAS the Petition under Section 25 of the Code of Civil Procedure, 1908, along with an application for REFILING / CURING THE CONDONATION OF DELAY IN DEFECTS, EX-PARTE STAY, DELAY IN FILING THE CONDONATION OF SPARE CONDONATION OF DELAY IN FILING seeking transfer of FCOP No. 501 of 2023 COPIES, SUBSTITUTED SERVICE, titled as "BELLAMKONDA CHAITANYA VARMA Vs. BELLAMKONDA SADANA", pending before the Family Court VIJAYWADA, ANDHRA PRADESH, under the jurisdiction of High Court of ANDHRA PRADESH, to the Family Court/Competent Court at HYDERABAD, TELANGANA, under the jurisdiction of the High Court of TELANGANA[Copy was enclosed] filed by Mr. AVNISH PANDEY, Advocate for the petitioner was listed for preliminary hearing before this Court on 06th September, 2023, and the Court passed the following order:

"Delay condoned.
Heard learned counsel for the petitioner.
Issue notice, returnable within six weeks, in the meantime, there shall be stay of further proceedings of the Divorce case being Family Court Original Petition (FCOP) No. 501 of 2023 titled as "Bellamkonda Chaitanya Varma Vs. Bellamkonda Sadana @ Kamidi Sadana "pending before the Family Court at Vijayawada, Andhra Pradesh, provided that the petitioner shall file a written statement in the proceedings within a period of one monthe from today, if not already filed."

AND WHEREAS, the matter above mentioned was listed before the Hon'ble Judge Chamber on 22nd January, 2025, when the following order was passed:

"Ld. Counsel for the petitioner has filed an application seeking substituted service on behalf of sole respondent along with application seeking condonation of delay in filing the same. The application seeking condonation of delay is allowed. Consequently, the delay is condoned. Application for substituted service is hereby allowed. Let proof of publication be filed within four weeks.
List again on 24.02.2025

NOW THEREFORE, TAKE NOTICE that the above petition along with application for stay will be taken up by this Court in due course and you may enter appearance before this Court either in person or through an Advocate-on-Record of this Court duly appointed by you in that behalf within thirty days from date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why the prayer made in the transfer petition and application for stay may not be allowed/granted to the petitioner above named.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 3 Order XLI, S.C.R. 2013, not later than one week before the date appointed for hearing of the petition.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance, as aforesaid, no further notice shall be given to you and the matter above mentioned shall be disposed of in your absence.

Dated this the **24th January, 2025** **ASSISTANT REGISTRAR**

THE MATTER IS NEXT LISTED ON 16.04.2025

## బొల్లాపల్లి మండలంలో తాగునీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరిస్తాం : చీఫ్‌విప్ జీవీ



**బొల్లాపల్లి,మార్చి25,(ప్రభాతవార్త):** మండలంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 16 గ్రామాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా ట్యాంకర్లను ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి రేమిడిచర్ల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ మూడేళ్ళలో పల్నాడు జిల్లాలో నీటి ట్యాంకర్ల అవసరం లేకుండా ఇంటింటికి సమృద్ధిగా రక్షిత మంచినీరు అందిస్తామన్నారు. మండల ప్రజలకు తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.82 లక్షల వ్యయంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజు 140 ట్రిప్పుల చొప్పుల 3 నెలల పాటు తాగునీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్‌తో సంప్రదించి మిగిలిన గ్రామాలకు కూడా అవసరం మేరకు ట్యాంకర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గత తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకొచ్చిన వాటర్‌గ్రిడ్ పథకం పూర్తి చేయకపోవడంతో నేడు బొల్లాపల్లి మండల ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని బొల్లాపల్లి మండల ప్రజల తాగునీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరిస్తామని చెప్పారు.

## తాగునీరు,పారిశుద్ధ్య పనులపై పిర్యాదులు వస్తే సహించేదిలేదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి25,(ప్రభాతవార్త):** వేసవి దృష్ట్యా తాగునీరు, పారిశుద్ధ్యపనులపై పిర్యాదులు వస్తే సహించేది లేదని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి



పుల్లారావు అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రజలకు త్రాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ వ్యవస్థను, స్థానిక డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎండలు పెరిగిన నేపద్యంలో పట్టణ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏ విధమైన సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,పైప్‌లైన్ల పగుళ్లు, ఇతర లీకేజీ పనులను వెంటనే అరికట్టి సురక్షితమైన త్రాగునీటిని ప్రజలకు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రక్కనే ఉన్న స్మశాన వాటికను ఆధునీకరించాలని, పిచ్చిచెట్లు,వ్యర్ధాలను వీలైనంత త్వరగా తొలగించి శుభ్రపరచాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణలో అజాగ్రత్త,అశ్రద్ధ సహించనని,చెత్తతీసుకొచ్చి పడేశాము.. పనైపోయిందని భావించకుండా డంపింగ్ యార్డ్ నిర్వహణలో చెత్త పేరుకుపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్‌లో పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం, తడిచెత్తను విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు తరలించే ప్రక్రియ సజావుగా జరగాలని అన్నారు. డంపింగ్ యార్డ్‌లో చెత్తను తగులబెట్టేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని సమీప ప్రజల నివాసాలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఆకతాయిలు, మందుబాబులు డంపింగ్ యార్డ్ చుట్టు ప్రక్కల ధూమపానం,మద్యపానం చేయకుండా నిఘాపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, వీరారెడ్డి, సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జనసేన నాయకులు భాషా తదితరులు పాల్గొన్నారు.

## నిఘానేత్రంలో చిలకలూరిపేట పట్టణం : పట్టణ సిఐ పి రమేష్

**చిలకలూరిపేట,మార్చి25,(ప్రభాతవార్త):** పట్టణంలో దొంగతనాలు, నేరాలు చేయకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అర్బన్ సిఐ పి రమేష్ తెలిపారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిఘా కేమేరాలను ప్రధాన వీధులతో పాటు ప్రతి వీధిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటిదాక 600 సిసి కేమేరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్బన్ పోలీసుల మానిటరింగ్‌లో పర్యవేక్షణ జరుగుతుందని తెలియచేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న దేగల

**గుంటూరు క్రైమ్,మార్చి 25,(ప్రభాతవార్త) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లీం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొ



రేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.స్థానిక సుద్దపల్లి డొంక నాగలక్ష్మీనగర్‌లో బషీద్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో దేగల ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. పవిత్రరంజాన్ మాసంలో చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో సోదర భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.అల్లా ఆశీస్సు లతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ప్రభాకర్ ఆకాంక్షించారు.ముస్లీం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రాహ్మణ భవనానికి నిర్మాణానికి రూ.2లక్షలు ఆర్థికసాయం అందజేత

**వినుకొండ,మార్చి25,(ప్రభాతవార్త):** స్థానిక వెల్లటూరు రోడ్డు నందు నిర్మాణంలో ఉన్న బ్రాహ్మన భవనానికి చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు రూ. 2లక్షలు ఆర్థికసాయం ఈ సంఘ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు బ్రాహ్మణ సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పి.వి సురేష్‌బాబు, జీ.వీ రమణారావు, కేసనపల్లి సుబ్బారావు, గాలి శ్రీనివాసరావు, జవ.ఇ మాధవరావు, బొగ్గరం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆహార పరిశ్రమలో నాణ్యత ప్రమాణాలపై వర్క్‌షాప్

**గుంటూరు,మార్చి 25,(ప్రభాతవార్త) :** వర్సిటీలోని ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైటిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ మంగళవారంతో ముగిసింది.ఆహార పరిశ్రమలో నాణ్యత అనే అంశంపై ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆహార పరిశ్రమల నాణ్యత చాలా అవసరం అన్నారు.విజ్ఞాన్ యూనివర్సిటీ నుండి పాల్గొన్న డాక్టర్ సయ్యద్ ఇర్షాన్ ఆహార నాణ్యతను గుర్తించి నైపుణ్యాలను వివరించారు.

## ఈపూరు,బొమ్మరాజుపల్లిలో పొలం పిలుస్తోంది

**ఈపూరు,మార్చి25,(ప్రభాతవార్త):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన ఈపూరు, మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు పంట పొలాల క్షేత్ర సందర్శన చేసి అనంతరం రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పంట యాజమాన్య సస్యరక్షణ చర్యలపై సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## నియోజకవర్గస్థాయి వైద్య,ఆరోగ్యశాఖతో చీఫ్‌విప్ జీ.వీ సమీక్ష

**వినుకొండ,మార్చి25,(ప్రభాతవార్త):** వినుకొండ నియోజక వర్గ స్థాయి వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు క్యాంపు కార్యాలయం నందు సమీక్ష, సమావేశం మంగళవారం నిర్వహించారు. జీ.వీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలన్నింటిలో తప్పనిసరిగా యాంటీ ర్యాబిస్ టీకాలు, యాంటీ వీనమ్ ఇంజెక్షన్లు ఉండాలన్నారు. సిహెచ్‌సీలతో గుండెపోటు సమయంలో ఇచ్చే రూ. 40వేలు విలువైన ఇంజక్షన్లు కూడా ఉండాలని దిశానిర్ధేశం చేశారు. వైద్యులు, సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాల్ని సున్నా శాతానికి చేర్చడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ రవికుమార్, వినుకొండ సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, ఈపూరు సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ హేమలత, 5 మండలాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



## ఎన్‌ఎస్‌ఎల్ నూలు మిల్లులో ఒరిస్సా కార్మికుడు మృతి

**యడ్లపాడు, మార్చి 25, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ఎన్‌ఎస్‌ఎల్ నూలు మిల్లులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాన్పాడ్ గ్రామం, తిహిడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతం, భద్రక్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రంకు చెందిన శశికాంత్ దాస్(22) తన కుటుంబ సభ్యులతో వివాహానికి సంబంధించిన విషయంలో విభేదాలు రావటంతో ఇల్లు వదిలి అ ంధ్రప్రదేశ్‌కు రావటం జరిగిందని, అతని బంధువు బృందావన్ మాలిక్ సహాయంతో ఎన్‌ఎస్‌ఎల్ మిల్లులో పనిచేయటం ప్రారంభించాడని, అయితే అదివారం రాత్రి సమయంలో భోజనం చేసే ముందు శశికాంత్ బయటకు వెల్లి కొద్దిసేపటికి తిరిగి వచ్చాడని, తరువాత అతను వాంతులు చేసుకోవటం ప్రారంభించాడని, బృంధావన్ మాలిక్ అతనిని గమనించి అతను పురుగు మందు తాగినట్లు అనుమానించి వెంటనే కంపెనీ అంబులెన్స్‌లో యడ్లపాడు గ్రామంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేయటంతో అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన తదుపరి అదే రోజు తెల్లవారుజామున మృతి చెందటం జరిగిందని వైద్యులు తెలిపారన్నారు. విషయం తెల్సుకున్న అతని అన్నయ్య వచ్చి తమ్ముడి మృతికి సంబంధించి వివరాలు తెలిపి ఫిర్యాదు అందజేసారని, అతని ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టమ్ నిర్వహించి బంధువులకు మృతుడి భౌతిక కాయాన్ని అందజేయటం జరిగిందన్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చేదాక కార్మికుడు మృతి చెందిన విషయం మాత్రం బయటకు పొక్కక పోవటం అశ్చర్యాన్ని గోలుపుతున్నది, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించితేగాని అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని స్థానికులు అనుమానం వ్యక్త పరుస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులు ఏవిధంగా స్పందించుతారో వేచిచూడవల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.



## మిట్టపల్లి కళాశాలలో మానవ శక్తి కేంద్రాలు, యోగా శక్తి చికిత్సపై అవగాహన సదస్సు

**యడ్లపాడు, మార్చి 25, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో మానవ శక్తి కేంద్రాలు మరియు యోగా శక్తి చికిత్స పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ మాకాల సత్యనారాయణ విచ్చేసి మానవ శరీరంలో గల వివిధ శక్తి కేంద్రాలు వాటి ప్రయోజనాలను విపులంగా వివరించారు. వాటి ద్వారా మన శరీర నాడివ్యవస్ధ పనితీరు ఎలా అభివృద్ధి చేసుకోవచ్చు మరియు పలురకాల అరోగ్య సమస్యల నుండి ఎలా విముక్తి పొందాలో విద్యార్దులకు వివరించారు. తదుపరి కళాశాల సెక్రటరీ మిట్టపల్లి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ మాటా ్లడుతూ మానవ శక్తి యోగా శక్తి యొక్క గొప్పతనాన్ని ఎలా పెంపో ందించుకోవాలో విద్యార్దులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



## రోగులకు పండ్లు పంపిణీ

యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిమ్మాపురం వసంత నూలుమిల్లులో నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్వర్యంలో క్షయ వ్యాధిపై కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్మికులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణకుమారి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, శ్యామ్, నాగమణి, అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఏప్రిల్ నుండి డిజిటల్ లావాదేవీలు

**యడ్లపాడు, మార్చి 25, (ప్రభాతవార్త) :** అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకుని ఏప్రిల్ ఒకటి నుంచి యడ్లపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార వ్యవసాయ పరపతి సంఘంలో డిజిటల్ లావాదేవీలు, అన్‌లైన్




సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘం సీఈవో జి శ్రీనివాసరావు తెలిపారు. యడ్లపాడు సొసైటీలో మంగళవారం సంఘం సభ్యులకు నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. కంప్యూటరైజేషన్ చేసిన రికార్డులు, అన్‌లైన్ సేవల ప్రయోజనాలను సద్వినియాగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జీ పిబి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణ ఎంపికలో 252మందికి ఉద్యోగాలు

**గుంటూరు విద్య,మార్చి 25,(ప్రభాతవార్త) :** ఎంబిటిఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ నల్లపాడులో ఉద్యోగ విజయోత్సవం ఘనంగా



జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నూతనంగా ఎన్నికైన కృష్ణాగుంటూరు గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ,మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సాంకేతిక విద్యాశాఖ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ఏ.వి.రామకృష్ణ హాజరయ్యారు.ఎంబిటిఎస్ ప్రధానాచార్యులు తాళ్ళూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లోఆయన మాట్లాడుతూ చివరి సంవత్సరం పాలిటెక్నిక్ చదువుతున్న 262మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 252మందికి వివిధ కంపెనీల్లో ప్రాంగణ నియామకాల ద్వారా ఉద్యోగాలు సాదించారని తెలియజేశారు.వారికి వార్షిక వేతనం రూ.1.8లక్షల నుండి రూ.8లక్షల వరకు ఉన్నట్లు తెలియజేశారు.ముఖ్యఅతిధి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆలపాటి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితం పరమార్థాన్ని ఎరిగి సమాజానికి ఉపయోగపడాలని విద్యార్థులకు సూచించారు.ఉద్యోగాలు పొందిన వారికి ఆలపాటి రాజేంద్రప్రసాద్,డాక్టర్ ఏంఏవి రామకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జిరగింది.విద్యార్థులు ఉన్నతికి తోడ్పడిన ఎంబిటిఎస్ కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందిని గౌరవాతిధులు అభినందించారు. కార్యక్రమంలో 1200మంది విద్యార్థులతోపాటు వివిధ శాఖాధిపతులు,కె.హరీష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ ్బంది పాల్గొన్నారు.వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా వసంత ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ కొండేపాటి హనుమంతరావు, గౌరవాతిధిగా రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివి శేషాచలపతి హాజరయ్యారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు అందజేత

**చిలకలూరిపేట,మార్చి25,(ప్రభాతవార్త):** పట్టణంలోని స్థానిక స్వచ్ఛంద సంస్థ జ్ఞానేశ్వరి ఆర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణ చేతులమీదుగా వార్డెన్ దుర్గాదేవికి సీలింగ్ ఫ్యాన్లు




అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వసతి గృహాలకు సీలింగ్ ఫ్యాన్లను పంపిణీ చేసిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్దులకు సౌకర్యం కోసం వివిధ హస్టళ్లకు రూ 20వేలు విలువచేసే సీలింగ్ ఫ్యాన్లను అందచేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గేరా యాకోబు, పునుగుబాటి బుల్లిబాబు, నలమాల దానయ్య, వడ్లాన చంద్రం, ఇనగంటి నాగరాజు, బత్తుల విక్రం,భాషా, బాజీ, వసతిగృహ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను తెలుసుకుంటేనే గమనం

### -చరిత్ర పురావస్తు శాఖ విభాగంలో జాతీయ సదస్సు ప్రారంభం

**గుంటూరు,మార్చి 25,(ప్రభాతవార్త) :** నేటి యువత ఆధునిక పోకడలపై అవగాహన పెంచుకుంటూనే చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు.విశ్వవిద్యాలయంలోని చరిత్ర పురావస్తు శాఖ విభాగం ఆధ్వర్యంలో ఈవెంట్ దట్ చేంజ్ ద కోర్సు ఆఫ్ హిస్టరీ అనే అంశంపై రెండు రోజుల యూజిసి జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది.సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎన్.మురళీమోహన్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న విసి మాట్లాడుతూ ఇటువంటి అంశాలపై సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు.విశిష్ట అతిధులుగా పాల్గొన్న దూరదర్శన్ విభాగాధిపతి డాక్టర్ జి.కొండలరావు మాట్లాడుతూ చరిత్ర వైభవాన్ని ఆవశ్యకతను నేటి విద్యార్థులకు సవివరంగా వివరించారు.కీలకోపన్యాసకులుగా పాల్గొన్న పాండిచ్చేరి మామ్యూనివర్ ప్రభుత్వ పరిశోధక విద్యాకేంద్రం విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర బి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని వివరించారు.సదస్సులోఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి నాగరికతను తెలియజేసేది చరిత్ర అనే గుర్తుచేశారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్,సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు,ఒంగోలు సిఎస్‌ఆర్ కళాశాల చరిత్ర విభాగం పూర్వ విభాగాధిపతి ఆచార్య కె.శ్రీనివాసులు,విభాగం అధ్యాపకులు డాక్టర్ పద్మజ పాల్గొన్నారు.

## మంచి చేతిరాత జీవన గమనాన్ని మారుస్తుంది

**గుంటూరు విద్య,మార్చి 25,(ప్రభాతవార్త) :** మంచి చేతిరాత జీవన గమనాన్ని మారుస్తుందన్నారు ప్రముఖ చేతిరాత నిపుణుడు కె.రవికుమార్.గత 6రోజుల నుండి వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడుగ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో రవికుమార్ ఆధ్వర్యంలో చేతిరాత శిక్షణా శిబిరం జరిగింది.ప్రధానోపాద్యాయుడు పసుపులేటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమాపన సభలో గ్రామసర ్పంచ్ పాతూరు శివపార్వతీ కృష్ణారావు,గ్రామ పంచాయతీ సభ్యులు పాతూరు కృష్ణారావు, కొణిజేటి బుల్లిబాబు,కృష్ణయ్య,ఇతర గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు వీర్ల శ్రీనివాసరావు,మోదుగుల రవికృష్ణ పాల్గొన్నారు. శిబిరం ప్రారంభం రోజున చివరిరోజున విద్యార్థుల రాసిన నమూనా దస్తూరీని పరిశీలించి గ్రామ ప్రముఖులు సంతృప్తి వ్యక్తం చేశారు.రవికుమార్‌ని దుశ్శాలువ,నూతన వస్త్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వినియోగం కోసం చుండూరు వెంకట లక్ష్మీ సత్యనారాయణ (యుఎస్‌ఎ) సౌజన్యంతో పాఠశాల్లో ఏర్పాటు చేసిన శుద్ధజల శీతలీకరణ యంత్రాన్ని మండల ప్రధమ విద్యాశాఖాధికారి గరిమెళ్ళ సత్యనారాయణమూర్తి ప్రారంభించారు.

## దళిత యూనివర్సిటీ కోరుతూ మంత్రిని కలిసిన దళిత సంఘాల నేతలు

**గుంటూరు విద్య,మార్చి 25,(ప్రభాతవార్త) :** నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీల కంటూ ప్రత్యేకంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక యూనివర్సిటీని స్థాపించాలని కోరుతూ సోమ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ని వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందజేశారు.మంత్రిని కలిసిన వారిలో భీమ్‌సేన్ సేవాదళ్ రాష్ట్రఅధ్యక్షులు నలువు నీలంబరం,చారా ్వక యూత్ నాయకులు చిన్నం దేవిడ్ విలియమ్స్,ఎస్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రవీంద్ర,దళిత నాయకులు రత్నం,ఇద్వా సంఘం నాయకులు పమిడిపల్లి లక్ష్మీ,లలిత,ప్రియాంక అమృత్ తదితరులు ఉన్నారు..



## సిఎస్‌ఆర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రమణకు ఉగాది పురస్కారం

**గుంటూరు,మార్చి 25,(ప్రభాతవార్త) :** వర్సిటీలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్‌ఆర్) విభాగంలో ప్రోగ్రామ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మండూరి వేంకటరమణకు ఉగాది పురస్కారం లభించింది.హైదరాబాదులోని సామాజిక సాంస్కృతిక సేవ సంస్థ సర్వేజనా సుఖినోభవంతు 8వ వార్షికోత్సవం సందర్భంగా ఉగాది పురస్కారాలను అందజేశారు.ఇందులోవెంకటరమణ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటి విభాగం తరపున వ్యక్తిగతంగాను సేవలు చేయడంతోపాటు విస్తృత కార్యక్రమాలు చేస్తున్నారు.ముఖ్యంగా స్వయం ఉపాధిరంగంలో మహిళలను




చైతన్యవంతులను చేసే క్రమంలో కుట్టుమిషన్ శిక్షణ,ఎంబ్రాయిడరీ ప్రింటింగ్,జూటు బ్యాగుల తయారీ,చేతివృత్తుల ద్వారా వివిధ వస్తువుల రూపకల్పన,ఉచిత కంప్యూటర్ శిక్షణ,మానసిక ఎదుగుదలకు అవసరమైన యోగ,మెడిటేషన్ శిక్షణ వంటి కార్యక్రమాలు నిరంతరం విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఆయన చేసిన సేవలకు గాను,సమాజం పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తు ప్రశంసిస్తూ సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఈ ఉగాది పురస్కారాన్ని ప్రధానం చేసింది.కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి,మాజీ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.సమాజం పట్ల యువత ఇటువంటి కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆయన సూచించారు.రమణ అందిస్తున్న సేవలు నలుగురికి ఆదర్శప్రాయంగా ఉంటాయని పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షులు ఈఎస్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ రమణకు సన్మానం జరిగింది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు,ఉద్యోగులు, పరిశోధకులు,రమణకు అభినందనలు తెలియజేశారు.

## అత్యంత నిష్ఠతో మహాకుంభాభిషేకం నిర్వహించాలి

### -జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

**పొన్నూరు, మార్చి 25,(ప్రభాతవార్త):** మహాకుంభాభిషేకాన్ని అత్యంత కార్యదీక్షతతో, నిష్ఠతో నిర్వహించాలని జనసేన పార్టీ జిల్లా అధ ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక తెలగపాలెం శ్రీ కోదండ



రామాలయంలో శ్రీ మహాకుంభాభిషేక మహోత్సవాలు, సీతారామ కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించేందుకు కమిటి సభ్యులు పూనుకొన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఈ కుంభాభిషేక మహోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సదర్భంగా దేవాలయం వద్ద రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన యాగశాలను మంగళవారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆకుల వెంకటేశ్వరరావు, అల్లం సాంబశివరావు, అప్పికట్ల వెంకటేశ్వరరావు, శింగంశెట్టి శివ శంకర్, వల్లంశెట్టి శ్రీధర్, నాగిశెట్టి సుబ్బారావు, షేక్ కరీముల్లా తదితరులున్నారు.

## నేడు కానుకల లెక్కింపు

**పొన్నూరు, మార్చి 25,(ప్రభాతవార్త):** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణస్వామి దేవాలయం, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వార్లకు భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 26వ తేదీన ఉదయం 10గంటలకు లెక్కించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదేవిధంగా టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్రలింగేశ్వంస్వామి, శ్రీ వీరాంజనేయస్వావి ఎవార్ల దేవాలయంలో స్వామి,అమ్మవార్లకు భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని కానుకలను లెక్కించవచ్చని సూచించారు.

## ఘనంగా శ్రీశ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవం వేడుకలు

**పెదకాకాని,మార్చి25,(ప్రభాతవార్త):** పెదకాకాని శ్రీగంగాభ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో శ్రీశ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవం వేడుకలనుసోమవారం సాయంత్రం ఘనంగ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పొన్నూరుశాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమని ముఖ్యఅతిధి శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతులమీదగా నిర్వహించారు.అనంతరము శాసనసభ్యులు నరేంద్రకుమార్‌కు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌రుద్రకొటి సదాశివ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.పెదకాకాని దేవస్థానంలోని కేశఖండనశాల,మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సాయంత్రము 7గంటలనుండి గ॥11:30ని॥లకు గొప్పనాదస్వరకచేరి,స్పెషల్‌డోళ్ళు అంగరంగవైభవంగా నిర్వహించటం జరిగింది.ఈకార్యక్రమంలో గుంటూరు టౌన్ వాయిద్య కళాకారులు,నాయిబ్రాహ్మణ సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**గుంటూరు,మార్చి 25,(ప్రభాతవార్త) :** వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల్లో మంగళవారం ఏలియేషన్ సంస్థ ఆన్ క్యాంపస్ ప్లేసే మ్మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రైనింగ్ అండ్ ప్లే స్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి. తౌసిఫ్ అహ్మద్ తెలిపారు.సివిల్,మెకానికల్ విభాగపు విద్యార్థిని విద్యార్థులకు ఆన్‌లైన్ టెక్నికల్ టెస్ట్-1,2,.జరిగింది.అనంతరం టెస్టులో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు అన్‌లైన్ టెక్నికల్ ఇంటర్వ్యూ జరిగిందని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య,అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ,డాక్టర్ డి.చంద్రమౌళి తదితరులు పర్యవేక్షించారు.

# మహిళలకు అండగా శక్తి యాప్ : బాపట్లజిల్లా ఎస్పీ

**బాపట్ల,మార్చి25,ప్రభాతవార్త:** శక్తి యాప్ మగువలకు అండగా రక్షణగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి మహిళ విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలిసిందిగా సూచించారు. ఆపద సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేస్తే రక్షణ కల్పించేందుకు పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీకు రక్షణ కల్పిస్తూ సమస్యను



పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రయాణ సమయాలలో మహిళలు యాప్ ను వినియోగించి వారు వెళ్ళవలసిన ప్రదేశం కు సంబందించిన వివరాలు నమోదు చేస్తే మీ లొకేషన్ ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. మీరు వెళ్ళవలసిన మార్గం కాకుండా వేరే మార్గంలోకి వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం చేరుతుందని, వెంటనే వారు మీరు ఉన్న ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన నగర కమిషనరు

**గుంటూరుకార్పొరేషన్,మార్చి25,ప్రభాతవార్త:** కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నక్యాంటీన్లలో రూ.5కే నాణ్యమైన ఆహారం లభిస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అన్నారు. మంగళవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు వచ్చే పేద ప్రజలకు రూ.5కే నాణ్యమైన ఆహారం లభిస్తుందని,



ఆహారం తీసుకుంటున్న ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ప్రస్తుతం టిఫిన్ చేయాలన్నా రూ.50 అవుతున్న పరిస్థితుల్లో పూటకు రూ.5కే కడుపు నిండుతుందన్నారు. ప్రజల డిమాండ్ కి తగిన విధంగా ఇండెండ్ పెంచాలని అక్షయ పాత్ర సిబ్బందికి, క్యాంటీన్ల పరిసరాల్లో పరిశుభ్రత, ఆహ్లాద వాతావరనం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# మునిసిపల్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న వివిధ పనులపై సమీక్షించారు. వేగంగా పనులు నిర్వహించాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. వేసవికాలంలో మంచినీటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. పట్టణం



లోని రోడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలన్నారు. టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించే చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా అక్రమ లేఔట్‌లపై కఠినంగా వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి, కోడూరి శేఖర్, కొట్టా కిరణ్, కొవ్వూరి బాబు పాల్గొన్నారు.

# మున్సిపల్ హైస్కూల్ తరగతి గదుల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**బాపట్ల,మార్చి25,ప్రభాతవార్త:** మున్సిపల్ హైస్కూల్‌లోని తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.మంగళవారం స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో తరగతి భవనాలను పరిశీలించి త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తరగతి గదుల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని,నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా తరగతి గదులను సుందరవనంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులను సూచించారు.అనంతరం స్కూల్ ప్రాంగణంలోని బాత్‌రూమ్‌లను పరిశీలించి పారిశుధ్య లోపం లేకుండా చూడాలని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు.ప్రవేటు విద్యాసంస్థలకు దీటుగా పాఠశాల ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ నాగి రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు దుస్తులు పంపిణీ

**కర్లపాలెం,మార్చి25,ప్రభాతవార్త:** నిరుపేదలకు చేయూతనిద్దాం వారి అభివృద్ధికి సహకరిద్దాం అని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఐనకొల్లు పోలీసు రావు అన్నారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం చైతన్య పథకంలో భాగంగా చింతయపాలెం గ్రామంలో ప్యారలి రోడ్డు ప్రక్కన ఉన్న గిరిజన స్త్రీలకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భం



గా ఆయన మాట్లాడుతూ మీ పిల్లలను చక్కగా చదివించి సమాజంలో ఉన్నత స్థాయికి వెళ్లి అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానాన్ని అమలు చేయబోతుందని అలాంటి చక్కని కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ జీవన్ మినిస్ట్రీస్ సభ్యులు తుమ్మ కొండలు, వడ్లమూడి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోపూరి రజనీకి డాక్టరేట్

**పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త:** కోపూరి రజనీకి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు చెప్పారు. స్థానిక లుంబినీవనంలో డాక్టర్ కత్తి పద్మారావును డాక్టరేట్ పొందిన రజనీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రజనీ డాక్టరేట్ పొందిన వివరాలను వివరించారు. రజనీ జిల్లా గర్ల్ చైల్డ్ డొమెస్టిక్ వర్కర్స్ ఆర్థిక స్థితిగతులపై విశ్లేషణ చేశారు. రజనీకి ఆర్థిక



శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ కె. మధుబాబు గౌడ్‌గా వ్యవహరించారు. డాక్టరేట్ పొందిన రజనీని కత్తిపద్మారావుతోపాటు కత్తి నళిని, కత్తి చేతన్,స్వర్ణకుమారి తదితరులు అభినందించారు.

# క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## -వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త:** క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ సూచించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వద్ద క్షయవ్యాధి నిర్మూలనా దినోత్సవం సందర్భంగా



అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ టిబి వ్యాధి గాలిద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. దీని లక్షణాలు రెండు వారాలకు మించి ఉన్నట్లయితే తక్షణమే వైద్యుల సలహా మేరకు మందులను వాడాలన్నారు. దగ్గు, జ్వరం, కళ్ళెలో రక్తం పడడం, బరువు తగ్గడం ఎవరికైనా ఉన్నట్లయితే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందవచ్చున్నారు. ఉచితంగా వైద్యసేవలు, మందులు అందించడంతోపాటు ప్రతి నెలా రూ.వెయ్యి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. అనంతరం భారీ అవగాహనా ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ, డాక్టర్ రాంబాబు, టిబి సూపర్‌వైజర్ షేక్ చాందిని, ల్యాబ్ సూపర్‌వైజర్ కె.మురళి, హెల్త్ విజిజర్ వి.ప్రసాదరావు,ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకునికి డాక్టరేట్

**పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లి అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పిహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్, కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర



మంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ ఆఫ్‌వైడ్ బ్యాడ్ అల్ట్రావైడ్ బ్యాండ్, సూపర్ వైడ్ బ్యాండ్ యాంటినాఫ్ ఫర్ మైక్రోవేవ్ ఇమేజింగ్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనిరవ్సిటీలోని ఈసీఈ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నేలటూరి సుమన్ గైడ్‌గా వ్యవహరించారు.పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లిని వర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# పన్ను చెల్లింపుదారులకు 50శాతం వడ్డీ రాయితీ

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త:** పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఖాళీ స్థలం పన్ను, ఇంటి పన్ను, మంచినీటి పన్నులను ఏకకాలంలో చెల్లించే వారికి వడ్డీ చెల్లింపులో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. మొదటి



అర్థకసంవత్సరానికి సంబంధించి జూన్ నెలాఖరు లోపు, రెండవ అర్థ సంవత్సరానికి సంబంధించి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించకపోయినట్లయితే 2శాతం వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పురపాలక సంఘంలో పేరుకుపోయిన పన్ను బకాయి వసూలు మెరుగుపరిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులోపు చెల్లించేవారికి మాత్రమే వడ్డీ చెల్లింపులో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### టెన్నికాయిట్ పోటీలలో మొదటిస్థానంలో నిలిచిన ఎంఏఎం విద్యార్థులు

**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** విజ్ఞాన్ నిరులోత్సవంలో జరిగిన నేషనల్ మీట్ స్పోర్ట్స్ ఫెస్ట్‌లో ఎంఏఎం కళాశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ రామశేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణిస్తున్నారన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను



డైరెక్టర్లు అభినందించారు. విజయం సాధించిన వారిలో ఎస్.గౌరీ, ఎస్.శిరీష ఉన్నారు.వీరిని డైరెక్టర్స్‌తో పాటు ఫిజికల్ డైరెక్టర్ సన్నీ డేనియల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# పాడిరైతుల కోసం ప్రత్యేక మొబైల్ యాప్

## -సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం డెయిరీలో మంగళవారం డెయిరీ బోర్డు సమావేశం ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ రకాల అభివృద్ధి



కార్యక్రమాలపై నిర్ణయం తీసుకోవటా తీర్మానించారు. ఏడాది సంగం డెయిరీ టర్నోవర్ రూ.రెండు వేల కోట్లు దాటనుందన్నారు. ఈ డెయిరీ విస్తరణకు అనేక నిర్ణయాలు చేపట్టినట్లు చెప్పారు. డెయిరీ విస్తరణలో భాగంగా కొత్త ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టామన్నారు. సంగం డెయిరీ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందన్నారు. కొత్తగా 14చోట్ల పాల శీతలీకేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి అదనంగా మరో 1.50లక్షల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది పాల ఉత్పత్తిదారులకు రూ.50కోట్లు బోనస్‌గా ఇవ్వాలని పాలక మండలి సమావేశంలో తీర్మానించామన్నారు. సంగం డెయిరీ ఉత్పత్తుల ను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. సంగం డెయిరీ మరో ముందడుగు వేసి విత్తన ఉత్పత్తిపై కూడా దృష్టి సారించినట్లు చెప్పారు. రైతులకు మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ ఏడాది మినప విత్తనాలు రైతులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా నాణ్యమైన గడ్డి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సంగం డెయిరీ తరపున రైతుల కోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. సంగం డెయిరీకి పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో సంగం డెయిరీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 54వ వార్షికోత్సవము

**బాపట్ల,మార్చి25,ప్రభాతవార్త:** శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 54వ వార్షికోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు.మంగళవారం ఆర్టీసీ పాత బస్టాండులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వామి వారికి ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల సహాయ సహకారాలతో సాయంత్రం 6:30 గంటలకు స్వామివారి శాంతి కళ్యాణ పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు ఆలయ



కమిటీ వారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులైయ్యారన్నారు.

# ముగిసిన జాతీయ కార్యశాల

**గుంటూరు,మార్చి 25,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీస్ అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండురోజుల జాతీయ వర్క్‌షాప్ మంగళవారంతో ముగిసింది.ఈ సదస్సుకి విచ్చేసిన మంజునాథ కులకర్ణి హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్,బ్యాటరీ సెలక్షన్స్ అండ్ సిములేషన్స్,మోడలింగ్ ఆఫ్ ఎలక్ట్రికల్ వెహికల్ చార్జింగ్ సిస్టమ్స్ అనే అంశంపై పార్టిసిపెంట్స్‌తో హ్యాండ్స్ అన్ ఎక్స్‌పెరిమెంట్స్ కండక్ట్ చేశారు. ముగింపు కార్యక్రమానికి అతిథులుగా అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ,డాక్టర్ డి.చంద్ర మౌళిలు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు.కార్యక్ర




మంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ సిహెచ్ రవికుమార్,కోశాధికారి సిహెచ్ పుణ్యశేఖర్,విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. ఉమామహేశ్వరీ,డాక్టర్ ఆర్.ఎస్.శ్రీనివాస్,డాక్టర్ వి.డి.రాజాజీ,టెక్నీషియన్స్ పిఎన్.డి.వి.ప్రసాద్ ,బి.అజయ్‌బాబు, మనోహర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# 537వ ఉరుసు మహోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## -దర్గా ఈవో షేక్ ముక్తార్ భాషా

**పెదకాకాని,మార్చి25,ప్రభాతవార్త:** పెదకాకాని గ్రామంలోని దర్గా హజరత్ సయ్యద్‌బాజీషాహిద్ అవులియా బాబా వారి 537వ ఉరుసు మహోత్సవమునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసమావేశంలో దర్గా ఈవో షేక్.ముక్తార్ భాషా



మాట్లాడుతూ 537వ ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళనరేంద్రకుమార్, ఆంధ్రప్రదేశ్ వాక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్.అబ్దుల్ అజజ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్.మహమ్మద్ అలీ పాల్గొంటారని తెలిపారు. ఈనెల 29వతేదిన శనివారం రాత్రి10 గంటలకు ముస్లిం పాలెం జండా చెట్టునుండి అత్యంత వైభవంగా బాబా వారి గ్రంధం గుర్రం పై ఊరేగింపుగా బయలుదేరుతుందని అన్నారు. ఉరుసు మహోత్సవం సంధ్భంగా శనివారం రాత్రి 7 గంటలకు అన్నదానం జరుగునని తెలిపారు.ఆదివారం దీపారాధన మరియు ఖురాన్ పఠనము జరుగునని. సాయంత్రం 3గంటలకు భక్తులకు గంధము పంచుట,సలామి ప్రార్ధనలు జరుగుతాయని అన్నారు.వివిధశాఖల అధికారుల సమనమయంతో ఉరుసు మహోత్సవనికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.భక్తులకొరకు అన్ని సౌకర్యములు కల్పించామని,మహిళా భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించటం జరిగిందని తెలిపారు.దర్గా దగ్గర భక్తుల భద్రత కొరకు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసి బాబా వారి దీవెనలు పొందాలని విజ్ఞప్తి చేసినారు.

# ఘనవ్యర్థాల నిర్వహణపై 2వరోజు శిక్షణ

**నాదెండ్ల,మార్చి25,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల యంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఘనవ్యర్థాల నిర్వహణపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట మండలానికి సంబందించిన అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట యంపిడిఓ



శ్రీనివాసరావు ఘనవ్యర్థాల నిర్వహణపై పలు సూచనలను వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఈఓపిఆర్‌డి పూర్ణచంద్రరావు, నాదెండ్ల యంపిడిఓ స్వరూపరాణి, నాదెండ్ల ఈఓపిఆర్డీ నిర్మలకుమారి, నాదెండ్ల గ్రామ సర్పంచ్ మక్కెన సుబ్బారావు, గణపవరం పంచాయితీ కార్యదర్శి మారుతీబాబు, జూనియర్ అసిస్టెంట్ శివారెడ్డి, చిలకలూరిపేట మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, ఎమ్మార్పీలు, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**పిట్టలవానిపాలెం,మార్చి25,ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తాన్ని ఇస్తుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో మండల వ్యాప్తంగా అర్హులైన 5 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సి ఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్దిదారులకు ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసీలను అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడిందని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చుల భారం కాకుండా సకాలంలో వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసీలను అందచేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల టి డి పి పార్టీ అధ్యక్షులు అఫ్జల్,మండలం లోని కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్1నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలు

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు


**గుంటూరుకార్పొరేషన్,మార్చి25,ప్రభాతవార్త:** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో ఏప్రిల్ 1వ తారీఖు నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలును పక్కాగా అమలు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ తెలిపారు. మంగళవారం నగర పాలక సంస్థ



కౌన్సిల్ సమావేశ మందిరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు పై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సభ్యులతో, హోలేసేల్ వ్యాపారస్తులతో మరియు రిటైల్ వ్యాపారస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల థీం క్రింద ప్లాస్టిక్ నిషేధం అమలు పై కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్ధాలు ప్రజలకు వివరించుట జరుగుతుందన్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగించుట వలన పర్యావరణానికే కాక ప్రజల ఆరోగ్య సమస్యలకు కూడా కారణభూతమోతుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వలన ఎన్నో రకాల కాన్సర్ ల బారిన ప్రజలు పడుతున్నారు. కావున ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఒకసారి వాడిన తరువాత వాటి వ్యర్థాలను కాలువల్లో మరియు భూమి పై పడవేయుట వలన మురుగు నీరు పారుదలకు అడ్డుపడుతుందని, అలాగే వర్షాలు పడినప్పుడు ప్లాస్టిక్ అడ్డుపడుట వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకక పోవుట వలన భూమిలో గ్రౌండ్ లెవెల్ వాటర్ కూడా తగ్గిపోతుందన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు పై నగర ప్రజలకు అవగాహన కలిగించాలని, దానికి వ్యాపారస్తుల సహాయ సహకారాలు కావాలన్నారు. అనంతరం జరిగిన విలేఖరు సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, కమర్షియల్ సంస్థలలో పార్కింగ్ ఫీజుల వసూళ్ళ పై రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సదరు మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలోని సినిమా హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్ లలో పార్కింగ్ చేసిన 30 నిమిషాల లోపు పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, 30 నిమిషాల నుండి 1 గంటలోపు ఏదైనా వస్తువు కొనుగోలు చేసిన బిల్లు ఉంటె ఫీజు అవసరం లేదని, 1 గంటకు మించి గడిపిన వారు పార్కింగ్ ఫీజుకు మించి కొనుగోలు చేస్తే పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు. ఆయా ఫీజుల వసూళ్ళు, ప్రభుత్వ మార్గదర్శకాల పై గుంటూరు నగరంలోని కమర్షియల్ సంస్థలకు నోటీసులు జారీ చేస్తామని, అతిక్రమించిన సంస్థలను సీజ్ చేస్తామన్నారు. సదరు సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు యేల్చూరి వెంకటేశ్వర్లు, సి.యం.హెచ్.ఓ డాక్టర్ అమృతం, సి.పి రాంబాబు, యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, పి.ఓ రామారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్స్, హోల్సేలా వ్యాపారులు, రిటైల్ వ్యాపారులు పాల్గొన్నారు.

# కొత్తపేట పోలీస్టేషన్‌కు హిందూ ఫార్మసీ కళాశాల సీసీ కెమెరాల అందజేత

**గుంటూరు విద్య,మార్చి 25,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు కొత్తపేట పోలీస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వీరయ్యకు 16సిసి కెమెరాలు,వాటి ఉపకరణాలను అందచేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ఈ సందర్భంగా రంగరాజు మాట్లాడుతూ సమాజ సేవ కార్పొరేట్ సంస్థల బాద్యతగా




బావిస్తూ సివిల్ ,క్రిమినల్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చేయడానికి ఉపయోగ పడతాయని సిసి కెమెరాలను కొత్తపేట పోలీస్టేషన్‌కు అందజేస్తున్నట్లు తెలిపారు.సీఐ వీరయ్య మాటా్లడుతూ నేరాల దర్యాప్తుకు,నియంత్రణకు ఈ కెమెరాలు ఉపయోగపడతాయని తెలియజేస్తూ హిందూ కళాశాల యాజమాన్యానికి తమ ధన్యవాదాలు తెలిపారు.కళాశాలకు విచ్చేసిన కొత్తపేట పోలీస్టేషన్ సీఐ వీరయ్య,అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి లను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య డాక్టర్ ఎ.ప్రత్యూష,వివిధ డిపార్టుమెంట్‌ల విభాగాధిపతులు మరియు సచివాలయ మహిళా పోలీస్‌లు ఎం.సునీత రాణి,కె.భవాని లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో.. మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన

**నరసరావుపేట క్రైం, మార్చి 25 ప్రభాతవార్త :** పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారాన్ని నిరోధించేందుకు పోలీస్‌శాఖ నిశ్చయంగా చర్యలు తీసుకుంటుంది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏఎంరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నరసరావుపేట ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని పల్నాడురోడ్డు, మోర్ సెంటర్, రిక్షా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలలో సాగింది. కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలు, పోలీస్ అధికారులు కలిసి రోడ్డు




నాటకాలు, ర్యాలీలు, స్పెషల్ క్యాంపెయిన్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, కుటుంబపరంగా ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ప్రజలకు వివరించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగంలో పాలుపంచుకున్నట్లు సమాచారం అందిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వివరాలకు : 100, 1973 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# 'నీలఖి'కి యంగ్ సెన్సేషన్ అవార్డ్

'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు. నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నంబర్ వన్ ఛానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్య క్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది. వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడి యోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# 'రాబిన్‌హుడ్' ఫన్ ఎంటర్‌టైనర్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?** భీష్మ సినిమా తర్వాత చిరంజీవి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్‌ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్‌కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవిని సాటిస్ఫై చేయలేకపోయాను. మేము అనుకున్న లాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. **భీష్మ తర్వాత నితిన్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకుముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అప్పటి నుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్ఫుల్‌గా జరిగింది.



డైరెక్టర్ వెంకీ కుడుముల

**ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మేపర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమానితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్‌లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది. **డేవిడ్ వార్నర్ పాత్ర గురించి?** ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్ప్రైజ్అయ్యాను. వార్నర్‌ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు. **రాజేంద్రప్రసాద్ క్యారెక్టర్ గురించి?** ఈ సినిమా లో రాజేంద్ర ప్రసాద్‌ది చాలా ఇంపార్టెంట్ రోల్. ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నడుపుతుంటారు.



మృణాల్ ఠాకూర్ నయా లుక్

ఆహా సబ్‌స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. హోం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్‌కు తన బెస్ట్ విశెస్ అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్

# 'హోం టౌన్' ట్రైలర్ లాంచ్

ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్‌తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల..తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో



సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు. ఝాన్సీ, అనీ, రాజీవ్ కనకాల, ప్రజ్వల్ యాద్మ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ సిరీస్ కు దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫర్ కాగా...సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు.

# 'జయహో రామానుజ' సాంగ్స్ రిలీజ్ ఈవెంట్

లయన్ డా.సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్‌లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ, లయన్ సాయి వెంకట్ నాకు మంచి మిత్రులు. ఆయన జయహో రామానుజ వంటి గొప్ప సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది. పాన్ ఇండియా భాషల్లో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ, సంస్కృతంలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారంటే ఇది చిన్న సినిమా అనకూడదు. ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయడంలో మా వంతు సపోర్ట్ చేస్తాం. జయహో రామానుజ సాయి వెంకట్‌కు మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, సినీ జర్నలిస్ట్ సురేష్ కొండేటి మాట్లాడుతూ, "జయహో రామానుజ" సాంగ్స్ లాంచ్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించి సాయి వెంకట్‌కి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. పుట్టిన రోజు జరుపుకుంటున్న సాయివెంకట్‌కి శుభాకాంక్షలు అందిస్తున్నా అన్నారు.



సింగర్ పద్మ మాట్లాడుతూ, "జయహో రామానుజ" చిత్రంలో నేను పాట పాడాను. ఈ పాట పాడమని సాయి వెంకట్ ఎంకరేజ్ చేశారు. సింగర్ కావాలనే నా కల ఈ చిత్రంతో తీరింది. మీరంతా "జయహో రామానుజ" చిత్రానికి పెద్ద సక్సెస్ఇస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు, హీరోడా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, మన తెలుగు రాష్ట్రాల్లో రామానుజాచార్యుల గురించి పెద్దగా తెలియదు. కానీ తమిళనాట ప్రతిఒక్కరికీ ఆయన ఎవరో తెలుసు. చినజీయర్ స్వామి సమతామూర్తి విగ్రహాన్ని మన దగ్గర ప్రధాని, రాష్ట్రపతి వంటి పెద్ద వాళ్లు వచ్చి ఆవిష్కరించినప్పుడు తెలుగు రాష్ట్రాల వారికి బాగా ఆయన గురించి తెలిసింది. తెలుగు ప్రజలకు రామానుజాచార్యుల వారి గొప్పదనం తెలియజేసే ప్రయత్నంలోనే ఈ చిత్రాన్ని రూపొందించాను. వెంకటేశ్వర స్వామికే గురువు లాంటి వారు రామానుజులు. వెంకటేశ్వరుడికి శంఖు చక్రాలు రామానుజాచార్యుల వారే బహూకరించారు. కమల్ హాసన్ సోషల్ మూవీలో 10 పాత్రలు చేశారు. కానీ పౌరాణికంలో ఎవరూ 11 పాత్రల్లో నటించలేదు. నేను "జయహో రామానుజ" చిత్రంలో 11 పాత్రలు చేసి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేస్తున్నా. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయండి అని మిత్రులు ఇచ్చిన సలహాతో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, సంస్కృతంతో పాటు మిగతా ప్రపంచ భాషల్లో రిలీజ్ చేయబోతున్నాం. నా బర్త్ డే సందర్భంగా సాంగ్స్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ క్రమంలో నాకు నా మిత్రులు ముత్యాల రాందాస్‌తో పాటు ఇతర ఫ్రెండ్స్ డిస్ట్రిబ్యూషన్‌లో సపోర్ట్ చేస్తున్నారు. నా కూతురు ప్రవల్లిక సినిమా నిర్మాణంలో ఎంతో పట్టుదలగా పనిచేస్తోంది.

# స్ట్రాంగ్ కంటెంట్‌తో 'సీతన్నపేట గేట్'

వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీతన్నపేట గేట్". ఈ చిత్రాన్ని వైఎంఆర్ క్రియేషన్స్, ఆర్ఎస్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వై రాజ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్ కథతో రూపొందిన "సీతన్నపేట గేట్" సినిమా ఏప్రిల్ 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై రాజ్ కుమార్ మాట్లాడుతూ, మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కార్ల్ మార్క్స్ చెప్పినట్లు మన సమాజంలో చాలా వరకు మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగానే ఉంటున్నాయి. కొన్నిసార్లు ఇవి అక్రమ సంబంధాలుగా మారుతున్నాయి. ఇలాంటి కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా సీతన్నపేట గేట్ సినిమాను రూపొందించాను. ఇప్పుడున్న ట్రెండ్‌కు సరి పోయేలా మాస్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా తెరకెక్కింది అన్నారు. హీరో వేణుగోపాల్ మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ ఆర్ శ్రీనివాస్, మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి థ్యాంక్స్. ఈ సినిమాలో నేను చాలా మాస్ రా అండ్ రస్టిక్‌క్యారెక్టర్‌లో కనిపిస్తాను. చాలా స్ట్రాంగ్ ఎమోషన్ ఉన్న క్యారెక్టర్ ఇది. ఈ క్యారెక్టర్‌తో తెలుగు ఆడియెన్స్‌కు దగ్గరవుతానని ఆశిస్తున్నా. ఏప్రిల్ 4న థియేటర్స్‌లోకి వస్తున్న మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైలాగ్ రైటర్ బయ్యావరపు రవి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాకు డైలాగ్స్ రాయమని డైరెక్టర్ రాజ్ కుమార్ నన్ను అప్రోచ్ అయినప్పుడు ఈ కథ చాలా యూనిక్‌గా అనిపించింది. వందలఏళ్ల క్రితమే కార్ల్ మార్క్స్ మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలే అని చెప్పాడు. కానీ ఈ కథలో ఈ ఆర్థిక సంబంధాలు కొన్ని సందర్భాల్లో అక్రమ సంబంధాలుగా ఎలా మారుతున్నాయో దర్శకుడు చూపించారు అన్నారు. యాక్టర్ కట్టప్ప మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి నిర్మాత శ్రీనివాస్‌కి థ్యాంక్స్. మా ఈవెంట్‌లో పాల్గొన్న సముద్రకి థ్యాంక్స్. ఆయన దర్శకత్వంలో ఓ



సినిమాలో నటిస్తున్నా అన్నారు.డీవోపీ యోగి రెడ్డి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమా డీవోపీగా నాకు మొదటి మూవీ. ఈ సినిమా కోసం ఒక డిఫరెంట్ కలర్‌లో సినిమాటోగ్రఫీ ఉండాలని మేము ప్లాన్ చేశాం. మూవీ చేసేప్పుడు డైరెక్టర్ నుంచి కంప్లీట్ సపోర్ట్ లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కాస్ట్ అండ్ క్రూ మెంబర్స్ పాల్గొన్నారు. నటీనటులు: వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి, యశ్వన్, గంగాధర్, సురభి తివారి, కస్లాయ్ చౌదరి, అనూష జైన్, సుదీక్ష ఝా, తదితరులు.

# కెవిఎన్ ప్రొడక్షన్స్ 'జన నాయగన్'

దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది. విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలిష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు.



ఫార్స్ ఫిల్మ్ ద్వారా ఓవర్సీస్‌లో ఈ మూవీని భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక విజయ్ నటించే చివరి చిత్రం అవ్వడంతో చెన్నై నుంచి చికాగో.. ముంబై నుంచి మెల్‌బోర్న్ వరకు అభిమానుల్లో అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రస్తుతం కేవీఎన్ ప్రొడక్షన్స్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్', 'జన నాయగన్' వంటి భారీ చిత్రాల నిర్మాణంలో బిజీగా ఉంది.

# 'షష్టిపూర్తి' సాంగ్ విడుదల

రూపేష్ కథానాయకుడిగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. ఆకాంక్ష సింగ్ కథానాయిక. పవన్ ప్రభ దర్శకుడు. ఈ చిత్రానికి మేస్ట్రో ఇళయరాజా సంగీత దర్శకుడు. ఆయన సంగీతంలో తొలిసారి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి పాట రాయడం విశేషం. ఆస్కార్ అవార్డు విజేతగా నిలిచిన తర్వాత కీరవాణి రాసిన తొలి గీతం కూడా ఇదే కావడం విశేషం. ఇద్దరు దిగ్గజ సంగీత దర్శకుల కలయికలో రూపొందిన ఖిఏదో ఏ జన్మలోదోఖి అంటూ సాగే గీతాన్ని ఈ రోజు ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, మేం ఇళయరాజా గారి దగ్గరకు పాటల రికార్డింగ్ కోసం చెన్నై వెళ్ళాం. రెండు పాటలకు బాణీలు అందించారు. సెకండ్ సాంగ్ రికార్డింగ్ టైంలో మూడో పాట కూడా తీసుకోవచ్చు కదా, మళ్ళీ రావడం ఎందుకని రాజా గారు చెప్పారు. సందర్భం చెప్పిన తర్వాత ఆయనొక బాణీ ఇచ్చారు. రెగ్యులర్ టైపు సాంగ్ కాదది. ఆ పాటలో కథ చెప్పాలి. ఆ అమ్మాయి జీవితంలో జరిగిన విషయాలు చెబుతున్నట్టు ఉండాలి. అలాగే, ప్రేమిస్తున్న వ్యక్తికి ఆ అమ్మాయి తాను ఇలా ఉండబోతున్నానని చెప్పాలి. అప్పటికి రెహమాన్, చైతన్య ప్రసాద్‌పాటలు రాశారు. వాటిలో వాళ్ళ స్టైల్ వినబడుతోంది. కొంచెం కొత్తగా వెళదామని అనుకున్నాను. కీరవాణిలో చమత్కారమైన రైటర్ ఉంటారు. ఆయనరాస్తే అందరికీ అర్థమయ్యేలా, సాహిత్య విలువలతో, క్యాచీగాఉంటుందని అనిపించింది. మెల్లగా నా మనసులో మాటను రూపేష్‌కి చెప్పాను. ఆ తర్వాత చైతన్య ప్రసాద్ చెవిలో వేశా. ట్రై చేద్దామని ఆసక్తి చూపించారు. అప్పుడు ఆ తర్వాత మరో ఆలోచన లేకుండా కీరవాణిని సంప్రదించాం. ఆయనకు చైతన్య ప్రసాద్ ఫోన్ చేశారు. వేరే సినిమా రీ రికార్డింగ్ చేయడం కోసం ఆయన చెన్నైలో ఉన్నారు. వెంటనే కలిసి షష్టిపూర్తిలో పాట రాయమని అడిగాం. రాజాకి చెప్పారా? అని కీరవాణి అడిగారు. మీరు ఒకే అంటే చెబుదామని చెప్పాను. బాణీ అడిగారు. పల్లవి రాసి పంపిస్తానని, నచ్చితే పాట రాస్తానని అన్నారు. కీరవాణి దగ్గర నుంచి రాజా స్టూడియో దగ్గరకు వెళ్లే సరికి పల్లవి వచ్చింది. నభూతో న భవిష్యత్. అంత అద్భుతంగా రాశారు. అనన్యా భట్ కూడా పాటను అద్భుతంగా పాడారు. రాజా బాణీలో కీరవాణి సాహిత్యం, అనన్యా భట్ గాత్రం కలిసి పాట అద్భుతంగా వచ్చింది అని అన్నారు.



# '$28^0$సి' ట్రైలర్ సూపర్

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా $28^0$సి ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా, షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. $28^0$సి చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా ఏప్రిల్ 4న రిలీజ్‌కు రెడీ అవుతున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ సినిమా సాంగ్స్ రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. సినిమా కూడా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా గురించి మాట్లాడాలంటే ఎమోషనల్ అవుతాము. ఈ సినిమాను 2018లో స్టార్ట్ చేశాం. ఆ తర్వాత ఓటీటీకి ఇవ్వాలనే ప్రపోజల్స్ వచ్చాయి. కోవిడ్ టైమ్‌లో సినిమాను రిలీజ్ చేయలేకపోయాం. అయితే మా సినిమాను ఓటీటీ కంటే బిగ్ స్క్రీన్ మీదకు తీసుకురావాలనే పట్టుదలగా ఉన్నాం. నాకో ప్రొడ్యూసర్స్ కూడా సపోర్ట్ చేశారు అన్నారు. డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, దర్శకుడిగా నేను చేసిన తొలి సినిమా '$28^0$సి. ఈ సినిమా గురించి మాట్లాడాలంటే ఎంతో ఉద్వేగంగా



ఉంది. ప్రతి దర్శకుడికి తన తొలి సినిమా ఇలా చేయాలి అలా చేయాలనే కోరికలు ఉంటాయి. నేనూ ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డాను. కానీ నేను ఇది నా తొలి సినిమా అని గర్వంగా చెప్పుకోగలను అన్నారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, $28^0$సి సినిమా మా టీమ్ అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ ఇచ్చింది. 2018లో దర్శకుడు అనిల్ విశ్వనాథ్ నాకు ఈ కథ చెప్పాడు. కథ వినగానే ఇంప్రెస్ అయ్యాను. 2019లో సినిమా ఫినిష్ చేసి రిలీజ్‌చేయాలని ప్లాన్‌చేశాం. అయితే కోవిడ్ వల్ల అప్పటి పరిస్థితులు ఎలాఉండేవో మీ అందరికీ తెలుసు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా మా ప్రొడ్యూసర్ సాయిఅభిషేక్ ఇవ్వలేదు. థియేటర్‌లోనే ఈసినిమాను రిలీజ్ చేయాలనిపట్టుదలగా ఉన్నారు. డాక్టర్స్ అయిన ఓజంట ప్రేమకథ.

9VJA.qxd:26-03Pg5exHMNWJQELCTPR-ff.qxd 01/01/01 11:32 AM Page 1



# టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదలీ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదిలీఅయ్యారు. విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ జీవీ జీఎస్వీ ప్రసాద్ ను టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపట్టణాల మాస్టర్ ప్లాన్ సెల్,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో పర్య వేక్షణ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ గా సంజయ్ రత్న కుమార్ నియమించారు. జవిశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(వికెపిసిపికెఇఆర్ఎడిఎ)జాయింట్ డైరెక్టర్‌గా వి.శిల్పకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, మార్చి 25,ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వాని కున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నా రన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధి కారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శిం చడం కాదు..క్షేత్రస్థాయిలో పర్యటిం చాలన్నారు.సీఎం చంద్రబాబు ఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకాని జంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అను గుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

# తిరుమల సమాచారం

## కోదండరామాలయంలో వేడుకగా ఆలయ శుద్ధి



**తిరుమల,మార్చి 25ప్రభాత వార్త ప్రతినిధి:** టీటీడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండ రామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలను పుర స్కరించుకుని మంగళవారం వేదోక్తంగా ఆలయ శుద్ధి చే ట్టారు. ఉదయం 10గంటల వరకు ఆలయంలో ఆలయం. ఉప ఆలయాలు,గోడలు ,పైకప్పు పూర్తిగా సుగంధపరిమళ ద్రవ్యాలతో శుద్ధిచేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్, ప్రధాన అర్చకుడు ఆనందకుమార్ దీక్షితులు, ఆలయ ఇన్స్పెక్టర్ సురేష్ ,అర్చకులు పాల్గొని మహాయజ్ఞంలా నిర్వహించారు. నేటి నుండి కోదండరామాలయ ంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. నేడు అంకురార్పణ, రేపు ఉదయం ధ్వజారోహణం, రాత్రికి పెద్ద శేషవాహనసేవ, మార్చి 31నరాత్రి గరుడసేవ, ఏప్రిల్ 1న హనుమంత వాహనసేవ, ఏప్రిల్ 3న రథోత్సవం, 4న చక్రస్నానంతో ముగుస్తాయి.

### నేడు తాళ్లపాక అన్నమయ్య వర్ధంతి మహోత్సవం

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి ఆలపించిన తొలి వాగ్గేయకారుడు అన్నమయ్య 522వ వర్ధంతిని బుధవారం సాయంత్రం తిరుమలలో జరుపుకుంటున్నారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**
NIT No. Lr. No: 115/MAU61-EE0LS(OTH)/4/2025-RZLE, Dt.25.03.2025
Name of Work :APCRDA-" Repair and Restoration of Dandelion Fountains Complete on Wide Median at Tadepalli Sub Control Police Station near Varadhi on NH -16"- ECV:12,53,530/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 02.04.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **02.04.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 116/MAU61-ADMN0IS(INVC)/7/2025-IS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Supply, Installation, testing and commissioning of Audio-Video Conferencing system @ O/o Hon'ble MA&UD Minister's Conference Hall, Block-2, AP Secretariat, Amaravati"ECV: 53,90,946/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 117/MAU61-ADMN0IS(GIS)/1/2024-GIS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Upgradation of existing ArcGIS Licenses and Purchase of New ArcGIS Licenses with 3 Years of AMC/Support for O/o APCRDA, Vijayawada"ECV: 4,57,00,000/-(Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.** Sd/- Commissioner, APCRDA,Vijayawada.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,
**ఋణగ్రహీత చిరునామా:** మెస్సర్స్ ఎస్.ఆర్. ఫిష్ ఆక్వా ఫీడ్స్ & సీడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7ఎ-8-33, కొత్త రోడ్డు, తూర్పు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. **వేరొక చిరునామా : శ్రీ సైదు రంగబాబు,** తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7బి-4-6, సనాతన గోపాల రైస్ మిల్ ఎదురుగా, తూర్పు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. **2వ చిరునామా: శ్రీ సైదు రంగబాబు,** తండ్రి : జగదీశ్వరరావు, ఫ్లాట్ నెం.507, శ్రీ సాయి విజయకృష్ణ ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా., **హామీదారు : శ్రీమతి ముంగర సుశీల,** భర్త : సన్యాసిరావు, డోర్ నెం.3-119, నత్తగుల్లపాడు, భుజబలపట్నం, కృష్ణాజిల్లా.,
**సర్ / మేడమ్**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 03-07-2021**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 19-06-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.42,57,335/-** (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఏడు వేల మూడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.20.06.2021** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.18.09.2021**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.24-09-2021**న **(సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.03-07-2021**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**
**ఆస్తి నెం.1:** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, పంచాయితీ ఆఫీస్ దగ్గర, కనకదుర్గ గుడి ఎదురుగా, ఆర్.ఎస్.నెం.873/1 & 873/2, ప్లాట్ నెం.9 లోని 704.6 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 46 చ॥గ॥ల అవిభజ్యాపు వాటాలోని "లక్ష్మీ శ్రీనివాస టవర్స్" లోని 4వ అంతస్తు నందు 1070 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా)తో, డోర్ నెం.8-126తో గల నివాస ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీమతి ముంగర సుశీల, భర్త: సన్యాసిరావు గారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.635/2014, తేది.27.01.2014 ప్రకారం) స్థలమునకు హద్దులు: తూర్పు** : షేక్ ముజుబూర్ రెహ్మాన్ గారి స్థలం ఆస్తి, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.10 లోని స్థలం ఆస్తి, **ఉత్తరం** : ఉమ్మడి స్థలం. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి వరండా, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.
**ఆస్తి నెం.2:** ఏలూరు జిల్లా, ఏలూరు, తంగెళ్ళమూడి గ్రామం & పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.65/3ఎ, ప్లాట్ నెం.24,25,26,27 లోని 1244.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 28.28 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో ఉన్న 1120 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అప్పర్ ఫ్లోర్స్‌తో గల "పావని హోమ్ ఇన్ డీలక్స్" 4వ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఫోర్త్-7 యావత్తు ఆస్తి శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు గారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7500/2013, తేది.31.10.2013 ప్రకారం) స్థలమునకు హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.31,32,33 & 34లోని స్థలం, **పడమర** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.23 లోని స్థలం ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం.28 లోని స్థలం మరియు 29 భాగం. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర** : వరండా, **దక్షిణం** : డక్ట్ & లిఫ్ట్, **ఉత్తరం** : డక్ట్.

తేది: 15-02-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# సిస్ట్రాకు మెట్రోరైల్ సిఎంపి తయారీ బాధ్యత

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడతో పాటు రాజధాని అమరావతి, విశాఖపట్నం మెట్రోరైల్ ప్రాజెక్టులకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ తయారీకి దిల్లీకి చెందిన సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ కు అనుమతిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ బాధ్యతలను సిస్ట్రాకు అప్పగిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఆదేశించింది. ఈ ప్రాజెక్టులకు సీఎంపీ తయారీకి గతంలో ఇచ్చిన గడువు ముగిసింది. ఈ విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దాంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి సీఎంపీ తయారీకి అనుమతిస్తూ ఇటీవల నిధులు కేటాయించింది.

# మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్‌లో వాహన పార్కింగ్ రుసుములు క్రమబద్ధీకరణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** మల్టీప్లెక్స్ లు, షాపింగ్ మాల్స్ లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏ సందర్భాల్లో రుసుములు వసూలు చేయాలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ఎలాంటి సందర్భంలో రుసుములు వసూలు చేయాలో నిర్దేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మొదటి 30 నిమిషాల వరకు పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని అర్థమవుతుంది. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్ లు, మాల్‌లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్ లు, మాల్‌లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయవచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్‌పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే వారికి ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు. కానీ రాష్ట్రంలోని మల్టీప్లెక్స్ లు, మాల్‌లలో వాహన పార్కింగ్ రుసుములను మాత్రం ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్‌పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయొచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు.

# వైద్య మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మండలిని తాత్కాలికంగా పున్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వైద్య కళాశాలల్లో బోధన రంగం నుంచి పిన్నమనేని సిద్దార్థ కళాశాల పల్మనాలజీ ప్రొఫెసర్ డాక్టర్ గోగినేని సుజాత ,ఒంగోలు వైద్యకళాశాల పల్మనాలజీస్ట్ డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు , రిజిస్టర్ మెడికల్ ప్రాక్టిషనర్స్ కేటగిరిలో మాజీ ఏపీ ఎస్ఎంసీ వైస్ ఛైర్మన్ తిరుపతి డాక్టర్ డి.శ్రీహరిబాబు ప్రకాశంజిల్లాకు చెందిన గైనకాలజీస్ట్ డాక్టర్. స్వర్ణగీత, విజయవాడ ఐఎంఏ డయాబెటాలజీ వింగ్ ప్రెసిడెంట్ ఎస్.కేశవరావు బాబు డాక్టర్ సి.మల్లీశ్వరి ( భీమవరం)లను సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఆరుగురిలో ఒకరు ఛైర్మన్ మరొకరు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని, వీరు ఐదేళ్లపాటు పదవిలో ఉంటారని పేర్కొన్నారు. వీరు కాకుండా త్వరలో ఆరోగ్య వర్సిటీ నుంచి ఇద్దరు ప్రతినిదులను మండలిలో సభ్యులుగా నియమిస్తారు.

# సీమ మీదుగా బెంగళూరు - గుల్బర్గా మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త** ప్రస్తుత ఉగాది,రంజాన్ పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా జిల్లాల బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న శుక్రవారం బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి, శనివారం ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29న శనివారం గుల్బర్గా నుంచి ఉదయం 9.35గంటలకు బయలుదేరి, అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంత కల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, క్రిష్ణా,యాద్గీర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి

## సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.



రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపి మేడా రఘునాథరెడ్డి

# కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డీనోటిపై చేయాలి

## రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి రఘునాథరెడ్డి డిమాండ్

**రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త** ప్రతిరోజు వేలాదిమంది పేదలకు ఉచితంగా భోజనం అందించే శ్రీ కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డి నోటిఫై చేయాలనీ రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతినేలా అటవీ అధికారులు జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై సభలో మంగళవారం ఆయన ప్రస్తావించారు. ఆధ్యాత్మిక గురువుగా శ్రీ కాశీనాయన రాష్ట్రవ్యాప్తంగా వందకు పైబడి అన్నదాన సత్రాలను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతున్నారని పేర్కొన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ క్షేత్రానికి కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు వస్తారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువుగా ఈ ప్రాంతంలో కాశీనాయనపై అపారమైన ప్రేమానురాగాలు ప్రజలకు ఉన్నాయని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయన గురువుగా రైతులపై చెరగని ముద్ర వేశారన్నారు. మొదటి పంటలో వచ్చే ధాన్యాన్ని జ్యోతి క్షేత్రానికి అన్నదానం కోసం పంపుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఇటీవల ఈ క్షేత్రంలో అటవీ అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ సంఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కాశీనాయన జ్యోతి క్షేత్ర భూములను డి నోటిఫై చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎసిబి వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్



**పిఠాపురం, మార్చి 25, ప్రభాత వార్త :** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ, ఏసీబీకి చిక్కారు.పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనేవారి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంతుండగా రూరల్ ఎస్సై, అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేసారు.సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

# ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి మద్దతు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపుఉండి ఎమ్మెల్యే,ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి గారితో కలిసి, ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపాలకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.





అమరావతి చిత్రకళ వీధి పోస్టరును ఆవిష్కరిస్తున్న రఘురామ,తేజస్వీ

కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు గారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి గారు కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు. కళాకారులు సంబంధిత వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

# పాపవినాశనం జలాశయంలో బోటింగ్ సన్నాహాలపై వెనకడుగు

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై తాగు నీటి జలాశయం పాపవినాశనమ్‌లో బోటింగ్ విహారయాత్ర మొదలు పెట్టేందుకు ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం మంగళవారం సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం నుండి మూడు బోట్లను తెప్పించి ప్రయోగాత్మకంగా బోటింగ్‌పరిశీలన కూడా చేసేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఉపముఖ్య మంత్రితో ప్రారంభిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అటవీ వర్గాల సమాచారం.అయితే పాపవినాశనమ్‌తో బాటు కొండపై మరో నాలుగు జలాశయాలు తాగునీటి అవసరాలు తీర్చుతున్నాయి. ఈ నేపధ్యంలో జలాశయాలు పూర్తిగా టిటిడి ఆధీనంలో ఉన్నాయి. ఈ నేపధ్యంలో పాపవినాశనమ్ జలాశయంలో బోటింగ్ ప్రారంభించాలని ఆలోచన ఎంతవరకు మంచిదని భక్తులు అసహనం , వ్యతిరేకత వ్యక్తం కావడంతో అటవీఅది కారులు రాత్రికిరాత్రే నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. పైగా పుణ్యక్షేత్రంపై భక్తిభావంగాక ఆహ్లాదకర విహార యాత్రగా మార్చనుండటంపై కూడా విమర్శలు వ్యక్తమవ దంతో జరిగిన తప్పిదాలను తెలుసు కున్నారు. శేషాచలంబయోస్పియర్ రిజర్వులోని పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యక లాపాలు జరుగుతున్నట్లు సమా చారం రావడంతో తనిఖీ చేయడా నికి పడవలను ఉపయోగిరచామని వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి పి.వివేక్ వివరణతో కూడిన స్పష్టతనిచ్చారు.


**మహిళా మరియు శిశు సంక్షేమాభివృద్ధి మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**
**ప్రకటన**

యావన్మంది సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్** (PMRBP) కొరకు దరఖాస్తుల స్వీకరణ విధానం, 01.04.2025న నేషనల్ అవార్డ్స్ పోర్టల్ **(https://awards.gov.in)**పై ప్రారంభించబడును. జాతీయ స్థాయిలో ధైర్య సాహసం, క్రీడలు, సాంఘిక సేవ, సైన్స్ & టెక్నాలజీ, పర్యావరణం మరియు కళలు & సంస్కృతి రంగాలలో గుర్తింపుకు అర్హులైన బాలలకు ఈ అవార్డులు ప్రదానం చేయబడును.

ఏ బిడ్డ అయినా 5 సంవత్సరాల వయస్సు పైన మరియు 18 సంవత్సరాలు దాటనివారు (31వ జూలై 2025 నాటికి) భారతీయ పౌరులైన వారు మరియు భారతదేశంలో నివసిస్తున్నవారు అవార్డులకు అర్హులు.

ఏ పౌరుని నుంచి అయినా నామినేషన్‌లు నేషనల్ అవార్డ్స్ పోర్టల్ **https://awards.gov.in**పై ద్వారా మాత్రమే స్వీకరింపబడతాయి. స్వయం-నామినేషన్ మరియు అవార్డులకు సిఫార్సులు రెండూ పరిగణింపబడతాయి. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 31.07.2025.

మరిన్ని ఎక్కువ వివరాలకు, నేషనల్ అవార్డ్స్ పోర్టల్ **(https://awards.gov.in)** దయచేసి వీక్షించండి.

CBC 46101/11/0013/2425



**ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
**అన్సారీ నగర్, న్యూఢిల్లీ-110 029**
**పరీక్షా విభాగం, ప్రవేశ ప్రకటన నం.38/2025**

**AIIMS, న్యూఢిల్లీ కొరకు (గ్రూప్-A (REGA)-2025కు నియామకానికి పరీక్ష**

న్యూఢిల్లీ AIIMS కొరకు వివిధ (గ్రూప్-A (నాన్-ఫెకల్టీ) ఉద్యోగాలకు నియామకం కొరకు భారతీయ పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. ఉద్యోగాల అర్హత & వివరాలు AIIMS వెబ్‌సైట్ అనగా www.aiimsexams.ac.in పై అందుబాటులో ఉన్న ప్రకటనతో చూడవచ్చును. అర్హులైన అభ్యర్థి యొక్క ఇంటర్వ్యూ మరియు అభ్యర్థుల క్వాలిఫైడ్ కొరకు అర్హతకు స్క్రీనింగ్‌చే అనుసరించి మాత్రమే, ఆన్‌లైన్ (CBT) పద్ధతిలో పరీక్ష నిర్వహించబడును.

**దరఖాస్తుల కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్**

| ప్రారంభం | ముగింపు |
|---|---|
| 11వ మార్చి 2025న (మంగళవారం) | 10వ ఏప్రిల్ 2025న సా.5.00 గం. (గురువారం) |

**రిక్రూట్‌మెంట్ పరీక్ష యొక్క తేది**

| పరీక్ష యొక్క తేది | పరీక్షా కాలం | పరీక్షా నగరం |
|---|---|---|
| ఏప్రిల్, 2025 యొక్క ఆఖరి వారంలో బహుశా | అడ్మిట్ కార్డ్‌తో ప్రకటించబడును | ఢిల్లీ / NCR మాత్రమే |

**ముఖ్యాంశం:** దరఖాస్తుదారులు అందరూ AIIMS వెబ్‌సైట్ www.aiimsexams.ac.in ను క్రమం తప్పకుండా వీక్షిస్తూండాలి. ఎందుకంటే అన్ని ఆపై సవరణ/చేర్పు/అప్‌డేట్స్ వెబ్‌సైట్‌లో మాత్రమే అప్‌లోడెడ్ చేయబడతాయి.

సం/-
అసిస్టెంట్ కంట్రోలర్ (ఎగ్జామ్స్)

CBC 17112/12/0064/2425

26-3Pg6exHMNWJQE.qxd:26-3Pg6exHMNWJQE.qxd 01/01/01 10:11 AM Page 1



# జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ వినూత్న ప్రణాళికలతో కార్యాచరణ దిశగా అడుగులేయాలని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. మంగళవారంకలెక్టర్ల సదస్సులో యంత్రాం పోలీసు శాఖ, శాంతిభద్రతలపై చర్చ జరిగింది. రాష్ట్ర పోలీసు శాఖకు మంచి గుర్తింపు ఉంది. ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పోలీసింగ్ ఉండాలి. విస్తృత ప్రజాస్వామ్యంతో సుస్థిర శాంతిభద్రతలకు వీలవుతుందని.. కమ్యూనిటీ భాగస్వామ్యంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. నేరగాళ్లపై పైచేయి సాధించాలంటే ఆధునిక టెక్నాలజీ ఆసరాగా నిరంతర అప్రమత్తతతో వ్యవహరించాలి. భవిష్యత్తులో సైబర్ క్రైమ్ రూపంలో పెద్ద ముప్పు ఉంది. ఈ నేపథ్యంలో పటిష్ట ప్రణాళికల రూపకల్పన, కార్యాచరణ అవసరం. ఇందుకు పకడ్బందీ సైబర్ వాల్స్ రూపకల్పన అవసరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌తో పాటు చట్టవ్యతిరేక రుణ యాప్‌లు, సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చట్టం తేవాల్సిన అవసరముంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 75,749 సీసీటీవీలు సేవలందిస్తున్నాయి. త్వరలో వీటి సంఖ్యను లక్షకు చేర్చేందుకు పోలీసు శాఖ చొరవ చూపుతోంది. కేసుల ఛేదనలో సిసి ఫుటేజీ బాగా ఉపయోగపడుతుంది. గత 9 నెలల కాలంలో 1,902 కేసులను సీసీటీవీల ద్వారా ఛేదించడం జరిగింది. అయితే ఈ సీసీటీవీలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు అధికారులు కృషిచేయాలి. ఇందుకు డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవాలి. శక్తి యాప్‌కు సంబంధించి 33 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ యాప్‌పై మరింత అవగాహన పెంచాలి. ఇందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలు సైబర్ మోసాల బారిన పడేందుకు లో డిజిటల్ లిటరసీ, పూర్ డిజిటల్ హైజీన్ వంటివి మూల కారణాలుగా కనిపిస్తున్న నేపథ్యంలో అవగాహన పెంచడం ముఖ్యం. పోలీసు శాఖ కూడా సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, ఛేదించేందుకు అప్రమత్తంగా ఉండాలి. డిజిటల్ అరెస్టు అంటూ విజయనగరం, బాపట్లలో చోటుచేసుకున్న రెండు సంఘటనలు, వాటిని పోలీసు శాఖ విజయవంతంగా ఛేదించిన తీరును గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసించారు. అస్త్రం (కృత్రిమ మేధ) అప్లికేషన్ విజయవాడలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో ఎలా ఉపయోగపడుతుందో పోలీసు అధికారులు వివరించగా.. ఈ చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపైనా అవగాహన కల్పించి, యువత వాటివైపు వెళ్లకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని డ్రగ్ డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రాలను బలోపేతం చేయాలి. సలహా కమిటీలు చొరవచూపాలి. సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాంతిభద్రతలను కాపాడటంలో మంచి పనితీరు కనబరుస్తున్న పోలీసు శాఖకు అభినందనలు. నేరస్తులు చాలా తెలివైన వాళ్లు...సాక్ష్యాలుదొరక్కుండా అనేక మాయలు చేస్తారు...విచారణ అధికారులు మరింత చురుగ్గా, తెలివిగా వ్యవహరించాలన్న సిఎం.



చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

# నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పిస్తాం

## - త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు, చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని ం స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చిన హామీల అమలునేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు.త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లుచేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. నేతన్నల హర్షంఅనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబ్దయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు

## - మంత్రి లోకేష్



**విజయవాడ, మార్చి 25,ప్రభా తవార్త ప్రతి నిధి:** ఉద్యోగాల కల్పన కోసం ప్రతి పాలసీలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ప్రతిబంధకంగా మారిన విధానాల్ని సంస్కరిస్తామన్నారు. అంతర్జాతీయంగానూ, దేశంలోనూ ఉన్న అన్ని పెద్ద కంపెనీలనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని సూచించారు. లోకేష్ ఛైర్మన్‌గా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశం ఉండవల్లిలో జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంఒయుల స్థితిగతులపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటి వరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ.8,73,220 కోట్లు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5,27,824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థవంతంగా తీర్చిదిద్దాలని, భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ఇందులో ఉంచాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింతగా విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని, ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఇ రంగంలో పెద్దయెత్తున ఉపాధి, ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని చెప్పారు. పోర్టుల అభివృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించాలని, టూరిజం రంగంలో పెట్టుబడులు ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మైనింగ్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో పరిశ్రమలు, ఇంధన, మున్సిపల్ పట్టణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ, గనులశాఖ మంత్రులు టిజి భరత్, గొట్టిపాటి రవికుమార్, పి నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజరుజైన్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఐటిశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట కోల్డ్ స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం

## రూ.20 కోట్లకు పైబడి ఆస్తినష్టం - ఆందోళన చెందుతున్న మిర్చి రైతులు



అగ్ని కీలకల్లో దగ్ధమవుతున్న మిర్చి గౌడోన్.

**జగ్గయ్యపేట, మార్చి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులో గల తొర్రగుంటపాలెం వద్ద సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్‌లో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుద్ఘాతం కారణంగా ప్రమాదం జరిగినట్లు కోల్డ్ స్టోరేజ్ ప్రతినిధులు చెపుతుండగా అసలు ప్రమాదం ఎలా సంభవించిందనేది అధికారులు ఇంకా నిర్ధారించలేదు. అర్ధరాత్రి కోల్డ్ స్టోరేజ్‌లోని మిరపకాయల టిక్కీలు తగలబడిపోతుండగా వాటి కోరు చుట్టుప్రక్కలకు వ్యాపించటంతో సమీప నివాశిత ప్రాంతవాసులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ ఏమి జరిగిందనేది అర్థంకాక ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. తుదకు కోల్డ్ స్టోరేజ్ తగలబడి పోతున్న సమాచారం తెలుసుకుని ఎం ఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఫైర్ అధికారులకు సమాచారం చేరవేశారు. ఎంఎల్‌ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రమాద స్థలికి చేరుకుని విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట ఫైర్ ఇంజన్లు రప్పించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవటంతో సోమవారం మధ్యాహ్నం ఏపి ఫైర్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ సంఘటన స్థలానికి వచ్చారు. కంచికచర్ల ప్రాంతంలోని సెంటిని కంపెనీ నుండి లిక్విడ్ కార్బన్‌డైయాక్సైడ్ ట్యాంకర్‌ను రప్పించి మంటలు చల్లార్చే ప్రయత్నం చేశారు. సోమవారం రాత్రి పొద్దుపోయేవరకు మంటలు అదుపులోకి రాలేదు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె మంగమ్మ సంఘటన స్థలానికి స్థానిక వ్యవసాయశాఖ అధికారులతో వచ్చి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్య కార్యాలయంలోని రికార్డులు సేకరించారు. అయితే స్టాక్ రిజిస్టర్ మాత్రం తమకు అందలేదన్నారు. స్టోరేజ్ యాజమాన్య ప్రతినిధులు ఆర్ శ్రీనివాసరావు, వై రాఘవ ఇరువురు తమ వద్దకు రాలేదని, శ్రీనివాసరావు సోదరుడు విశ్వం వచ్చి కార్యాలయ తాళాలు తెరిచారని ఆమె వివరించారు. కాగా 2028 వరకు ఈ స్టోరేజ్‌కి లైసెన్సు ఉన్నదని గత ఫిబ్రవరి నెల వరకు 13,960 టిక్కీల మిర్చి వివరాలు ఉన్నాయన్నారు. అయితే గత ఈనెలలో ఎంతమంది రైతులు మిర్చి నిల్వచేశారనే సమాచారం లేదన్నారు. ఇంకా 22 వేల టిక్కీలు నిల్వచేసివున్నట్లు చెప్తున్నా వాటి ఆధారాలు లేవన్నారు. దీంతో ఇక్కడ మిర్చి నిల్వచేసిన రైతులు తమ వద్ద గల ఆధారాలతో పేర్లు నమోదుచేసుకునే ప్రక్రియను నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టారు. రైతులకు నష్టపరిహారం అందించేలా కృషిచేస్తానని ఎంఎల్‌ఏ రాజగోపాల్ విలేకరులకు తెలిపారు. కాగా మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి యువనేత శ్రీరాం ధనుంజయ, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వట్టెం మనోహర్ పార్టీ శ్రేణులు, సిపిఎం, సిపిఐ నాయకులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి రైతులకు న్యాయం చెయ్యాలని అధికారులను కోరారు. నందిగామ, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు ప్రమాద స్థలిలో బందోబస్తు కొనసాగిస్తున్నారు.

# దుర్గమ్మ చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో చైత్రమాస బ్రహ్మోత్సవాలు ఏప్రిల 8 నుండి 13 వరకు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి అమ్మవార్లు పలు రకాల వాహనాలపై నగరోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారన్నారు. 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్ఠాపన, ధ్వజారోహణం, 9వ తేదీ నుండి 13 తేదీ వరకు ఉదయం 8 గంటలకు మూల మంత్ర హవనములు, సాయంత్రం 5 గంటలకు ఔపోసన, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, 11వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద రాయబారం, ఎదుర్కోలు లను ప్రముక కవి పండితులతో కళ్యాణ వైశిష్ట వివరణ, 12 ఉదయం 10 గంటలకు సదస్యము, వేదస్వస్తి, వేదాశీస్సులు, 13 ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకోటోత్సవము, వసంతోత్స వము, అవభృథ స్నానము (కృష్ణానది దుర్గాఘాట్‌నందు) బ్రహ్మోత్సవాల సమాప్తి, 14 సాయంత్రం 4.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ద్వాదశ ప్రదోనలు, పవళింపు సేవలు, 15, 16 తేదీల్లో రాత్రి 9 గంటలకు పవళింపు సేవ (ఏకాంత సేవ) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 8న సాయంత్రం 5 గంటలకు వెండిపల్లకీ, 9వ తేదీ వెండి రథోత్సవము, 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయన్నారు.

# శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీల మంజూరు

## వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

## సర్కారుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీ రాబోతున్నాయి. కరీంనగర్‌లో కొనసాగుతున్న శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా లా కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 18ని, కొత్త ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 19ని జారీ చేశారు. బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితంగా హుస్నాబాద్‌కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 19 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజి మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజి మంజూరు చేస్తూ జీవో నెం 18 జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్, కరీంనగర్ ప్రజలు విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెద్దపల్లి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ స్థాపనకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. బిటెక్(సిఎస్ఇ), ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్,(ఐటి), (ఈసిఈ) ప్రతి ప్రోగ్రామ్‌లో 60మంది వి ద్యార్థులకు అడ్మిషన్లను ఇవ్వను న్నారు. హుస్నాబాద్‌లో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శాతవాహన వర్సిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యా లయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి కాలేజ్ ఆఫ్ లా ఏర్పాటుకి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో సంవత్సరం 60 సీట్ల చొప్పున 120 సీట్లలో అడ్మిషన్లు తీసుకోనున్నారు. శాతవాహన యూనివర్సిటీలో లా కాలేజికి రూ. 22.96 కోట్లు మంజూరు చేశారు.

# కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్




కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాత వార్త:** స్టూడెంట్ వీసాతో భారత్‌కు వచ్చి వీసా గడువు ముగిసిన తరు వాత అక్రమంగా భారత్‌లో వుం టూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్న ఓ నైజీరియన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా ఇతని వద్ద నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడిం చారు. నైజీరియాలోని ఎనుగు ప్రాంతానికి చెందిన గ్వుచుక్వు గాడ్విన్ ఇఫెనిల్ ఊరఫ్ గాడ్విన్ (34) 2015లో స్టూడెంట్ వీసాపై భారత్‌కు వచ్చి ఎపిలోని కాకినాడలో ఫార్మసీ కాలేజీలో చేరాడు. ఇతని వీసా గడువు 2016లో ముగియగా దానిని పొడిగించుకోకు ండా భారత్‌లో అక్రమంగా వుంటూ తన దేశానికే చెందిన డ్రగ్స్ స్మగ్లర్లతో దోస్తీ చేసి, వారితో కలిసి మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ చేయసాగాడు. 2022లో ధూల్‌పేట్‌లో అ బ్కారీ పోలీసు ఇతన్ని కొకైన్‌తో పట్టుకోగా ఆ కేసులో అరెస్టయి బెయిలుపై విడుదలైన గాడ్విన్ తన మకాంను ముంబాయిలోని కాగర్‌కు మార్చాడు. అక్కడి నుంచి దేశ వ్యాప్తంగా పలు నగరాలలో తనకున్న పరిచయాలతో కొకైన్ సహా ఇతర మాదకద్రవ్యాలను అమ్మసాగాడు. కాగా ఇతని గురించి సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి నిఘా వుంచగా కాచిగూడ వద్ద పట్టుబడ్డాడు. ముంబాయి నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను కాచిగూడలో తనకు తెలిసిన వ్యక్తికి ఇచ్చేందుకు వచ్చిన గాడ్విన్ దొరికిపో యాడు. నిందితుడి వద్ద నుంచి కొకైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితు డిని తదుపరి విచారణ నిమి త్తం కాచిగూడ పోలీసులకు అప్పగించారు.

# సంగీత విద్వాంసుడు ఉషాకాంత్ ఇకలేరు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రముఖ గాయ కుడు, సంగీత దర్శకుడు, గీత రచయిత ఉషాకాంత్ మంగళవారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. సాంస్కృతిక రంగంలో ఆయన స్థానం ఎంతో విశిష్టమైనది. బహు ముఖ ప్రజ్ఞాశాలి. సంగీతంలోని అనేక విభాగాల్లో తన ప్రతిభను చాటుకు న్నారు. బుధవారం జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు వివరించారు. ఉషాకాంత్ అద్భుతమైన కచేరీలలో సంగీత బ్యాలెట్లు శ్రీ దత్త గాథ, కల్యాణ రామం, గీత గోవిందం, ఆండాళ్ కళ్యాణం, మరియు సప్తచల సంకీర్తనలు ఉన్నాయి. టీటీడీ ప్రాజెక్టు పలికేది భాగవతమాత కలదు, చిలక పలుకులు (తెలుగు నర్సరీ రైమ్స్) ఎన్నో ప్రశంసలు పొందిన మ్యూజికల్ ఆల్బమ్ ఇది. ఆయన ఎన్నో ప్రతి ష్టాత్మక అవార్డులు అందుకున్నారు. వాటిలో ఘంటసాల అవార్డు (2003), శివ గంగ (మ్యూజికల్ బ్యాలెట్), చలోఢిల్లీ (పిల్లల చిత్రం) కోసం జాతీయ అవార్డులు ఉన్నాయి. ఉషాకాంత్‌కు కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ (అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్) గాయకుడు సంగీతకర్త కూడా. కోడలు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సుశీల, నృత్యకారిణి, అల్లుడు సుందర్ లక్ష్మణ్, మహతి మ్యూజిక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్, కూతురు రాధికా లక్ష్మణ్, గాయని, మనవరాలు రోహిణి, ఐటీ కన్సల్టెంట్, నర్తకి, గాయని, మనవడు శ్రీనిగమ్, వైద్యుడు, గాయకుడు.

# ఛత్రపతి శివాజీ, శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు

## మహారాష్ట్ర జర్నలిస్టు ప్రశాంత్ కోరట్కర్ హైదరాబాద్‌లో అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ, ఆయన తనయుడు శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు చేయ డంతో పాటు నాగ్‌పూర్‌కు చెందిన చరిత్రకారుడు ఇంద్రజిత్ సావంత్‌ను బెదరించిన కేసులో నిందితుడుగా వున్న మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు ప్రశాం త్ కోరట్కర్‌ను హైదరాబాద్‌లో ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఐదు రోజులుగా కోరట్కర్ కోసం కొల్హాపూర్ పోలీ సులు గాలిస్తుండగా అతను హైద రాబాద్‌లో వున్న విషయం తెలుసుకుని నగర పోలీ సులకు సమాచారం అందించారు.

# బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ బిజెపి మహిళా మోర్చా మంగళవారం నాడు చే బట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. ఓవైపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో బిజెపి మహిళా మోర్చా నాయ కులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వైపు దూసుకు వచ్చారు. అయితే బిజెపి మహిళా మోర్చా నిర్వహించిన అసెంబ్లీ ముట్టడిపై పోలీసులకు ముందుగానే సమాచా రం వుండడంతో శాసనసభ వద్ద మహిళా పోలీసు సిబ్బందితో అదనపు బలగాలను మొహరించారు. అయితే పోలీసు బందోబస్తును దాటుకుని బిజెపి మహిళా మోర్చాకార్యకర్తలు అసెంబ్లీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు బలవంతంగా అడ్డుకుని సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ము ట్టడికి నాయకత్వం వహించిన అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో మహిళలకు పూర్తిగా అన్యాయం చేసిందని, ఎలాంటి కేటాయింపులు చేయలేదని ఆమె ఆరోపించారు. మహిళలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారో...? రేవంత్ రెడ్డి సర్కారు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో పాటు తులం బంగారం, నెలకు 2500 రూపాయల నగదు బదలాయింపు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు . ఓవైపు రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా వాటిని ప్రభుత్వం అరికట్టలేక పోతోందని ఆమె ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో వెంటనే మహిళలకు తగిన కే టాయింపులు చేయాలని, దీంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ఆమె కోరారు.

# మొత్తానికి సాధించారు.. అసెంబ్లీ లాబీల్లో వివేక్‌తో మల్లారెడ్డి ఆసక్తికర చర్చ

***ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:*** *తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో ఆసక్తికర చర్చ సాగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య సరదా సంభాషణ కొనసాగింది.*

*మల్లారెడ్డి: నమస్తే మంత్రిగారు*
*వివేక్: థాంక్స్ మల్లన్న*
*మల్లారెడ్డి: వివేక్.. మొత్తానికి సాధించారు. సిఎం, డిప్యూటీ సిఎం కంటే ముందే ఢిల్లీ వెళ్లి వచ్చారు.*
*వివేక్: లేదు. నేను వేరే పనిమీద వెళ్లాను.*
*మల్లారెడ్డి: రాష్ట్రంలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావుడి మాత్రమే నడుస్తోంది.*
*వివేక్: బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్, మల్లారెడ్డి కుటుంబాలది నడిచింది కదా (నవ్వుతూ).*
*మల్లారెడ్డి: మేము అధికారం కోల్పోయాం, ఇప్పుడు మాదేం నడవడంలేదు.*

# ఇజ్రాయిల్ హత్య, ఎంఎంటిఎస్‌లో అత్యాచారయత్నాన్ని ఖండిస్తున్నాం

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంతోపాటు, రాష్ట్రంలో దారుణాలు, హత్యలు కొనసాగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాదు నడిబొడ్డున దస్తగిరి అనే కామాంధుడు అత్యాచారానికి పాల్పడుతున్న నేపథ్యంలో, బాధిత కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేసిన ఇజ్రాయిల్ అనే న్యాయవాది పట్టపగలే అతి దారుణంగా హత్యకు గురయ్యారని అన్నారు. ఎంఎంటిఎస్ రైలులో ఒంటరిగా ప్రయాణిస్తున్న యువ తిపై మహేష్ అనే మరో కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడుతుంటే కదిలే రైలు నుండి దూకి తన మాన, ప్రాణాలను కాపాడుకుని తీవ్ర గాయాలతో హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నదని.. ఇలాంటి ఘటనలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనల్లోని నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. వరుసగా జరుగుతున్న ఘటనలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమైందని.. హోం మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నప్పటికీ, ఇలాంటి హత్యలు, ఆరాచకాలు, కామాంధుల దౌర్జన్యాలను అరికట్టడంలో పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమవుతుందని.

26-3P□g7exHMNWJQE111.qxd:26-3P□g7exHMNWJQE.qxd 01/01/01 10:30 AM Page 1





# మహిళలంటే ఎనలేని గౌరవం

**మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటా: స్పీకర్ ప్రసాద్‌కుమార్**

**సబ్జెక్టు నుంచి డీవియేట్ కాకపోయినా అవమానించారు: సునీతాలక్ష్మారెడ్డి**

**మిస్‌కమ్యూనికేషన్ జరిగింది.. మిమ్మల్ని కాదు : మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 'మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీ మణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను' స్పీకర్ ప్రసాద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ మొదలు కాగానే బిఆర్ఎస్ సభ్యులు నిలుచొని నిరసన వ్యక్తం చేయసాగారు. దీనితో సునీతా లక్ష్మారెడ్డికి మాట్లాడాలని అవకాశం ఇచ్చారు. "స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసన సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది సునీతా లక్ష్మారెడ్డి ఆవేదనతో అన్నారు. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షి ంచాను రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు. తాను మాట్లాడుతుండగా నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ నేను ఏనాడు నా పరిధిదాటలేదు క్రమశిక్షణతో ఒకరితో వేలు పెట్టి చూపించుకునేలా ప్రవర్తించలేదని ఆమెగద్గద స్వరంతో అన్నారు. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను వారిని క్రమశిక్షణగా ఉండేలా బోధిస్తాను అని ఆమె అన్నారు.

ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం.

ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై ప్రశాంతరెడ్డి ప్రసంగిస్తున్నప్పుడు మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన సంఘటన రన్నింగ్ కామెంటరీ, అరుపులు ఉండటంతో స్పీకర్ దీనిపై స్పందిస్తే ఒక సభ్యురాలు తనను అన్నట్లు పొరపడ్డారని సభలో అందరు హూందాగా ఉండాలని కోరారు.

## మంత్రి లోకేష్ ప్రతిపాదనను మంజూరు చేయించిన పెమ్మసాని

**మంగళగిరి, మార్చి25,ప్రభాతవార్త:** దేశంలో నా గుంటూరు పార్లమెంటును నెంబర్ వన్ గా మారుస్తా." అని చెప్పిన పెమ్మసాని మాట అక్షర సత్యంగా నిలుస్తోంది. ఒక్కోనెల ఒక్కో నూతన ఆర్ఓబి తో, రహదారులతో పెమ్మసాని గుంటూరు పార్లమెంటులో నిధుల వర్షం కురిపిస్తున్నారు. 9 నెలల కాలంలో వరుసగా ఐదో ఆర్వోబీని మంజూరు చేయించిన పెమ్మసాని గుంటూరు పాలిట అపర భగీరథునిగా కీర్తి గడిస్తున్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనలను కేంద్ర స్థాయిలో పెమ్మసాని పరుగులు పెట్టిస్తున్నారు. ఫలితంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ నెంబర్ 14 ను రూ.129.18 కోట్ల నిధులతో నాలుగు వరుసల ఆర్ఓబి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ స్థాయి రాజధాని రూపుదిద్దుకోనున్న క్రమంలో ఈ ఆర్ఓబి ప్రాధాన్యత సంతరించుకోనుంది. అధికారంలోకి వచ్చింది మొదలు పార్లమెంట్, రాష్ట్ర అభివృద్ధిపై అటు మంత్రి నారా లోకేష్, ఇటు పెమ్మసాని పట్టువదలని



విక్రమార్కుల్లా పనిచేస్తున్నారు. కేంద్రం నుంచి సాధ్యమైనంత స్థాయిలో నిధుల సమీకరణ ను చేపడుతూ, అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే నంబూరు మంగళగిరి ఎల్. సి (రైల్వే లెవెల్ క్రాసింగ్) నెంబర్ 14 వద్ద ఆర్ఓబి మంజూరుకు ఇరువురు నాయకులు సంయుక్తంగా కలిసి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులను పరుగులు పెట్టించారు. అలాగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ సమస్యలను వివరిస్తూ ఆ ఆర్ఓబి కోసం అనేక సార్లు పెమ్మసాని వివరించారు. దీంతో పెమ్మసాని చేసిన ప్రయత్నానికి గాను స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంగళగిరి నిడమర్రు గ్రామాల మధ్య సుమారు ఒక కిలోమీటర్ పొడవు నిర్మాణ అంచనాతో, రూ 129.18 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరుసల ఆర్ఓబిని మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేర గత ఏడాది ఆగస్టులో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవికి పెమ్మసాని లేఖ రాశారు. అనంతరం అశ్విని వైష్ణవ్ తో పాటు సహాయ మంత్రి సోమన్నతో పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరిపిన పెమ్మసాని ఎట్టకేలకు ఆ ఆర్ఓబిని మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారు. గుంటూరు విజయవాడ జాతీయ రహదారి నుంచి అమరావతి సచివాలయానికి చేరుకునేందుకు ప్రస్తుతం తుళ్లూరు మంగళగిరి రహదారి, కృష్ణానది కరకట్ట రోడ్డు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తాజాగా మంజూరైన ఈఆర్ఓబి ఆయా ప్రాంతాలకు ప్రధాన రహదారి, రవాణా మార్గంగా అందుబాటులోకి రానుంది. ఈ మార్గం గుండా పెదపరిమి, నీరుకొండ, నిడమర్రు, తాడికొండ గ్రామాలతో పాటు ఎస్.ఆర్.ఎం, విట్ యూనివర్సిటీలకు ప్రయాణించే వేలాదిమంది ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు కూడా సులభతరం కానుంది. ఈ సందర్భంగా ఆర్ఓబి మంజూరుకు సహకరించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పెమ్మసాని తన మనస్ఫూర్తి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఒయులో ఆంక్షలపై బిఆర్ఎస్ వాయిదా తీర్మానం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇవ్వగా.. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించేలా ర్యాలీలు, ధర్నాలు, నిరస నలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ప్రాథమిక ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు నిరసనలపై ఆంక్షలు విధించడంపై శాసన సభలో చర్చించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారావు ప్రతిపా దించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, కాలేరు వెంకటేశ్వర్లు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, విజయుడు సంతకం చేసిన వాయిదా తీర్మాణం అభ్యర్థనను తెలంగాణ శాసనసభ కార్యదర్శికి ఇచ్చారు. శాసన సభలో సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలపై వాయిదా తీర్మానం ఏజెన్సీల ద్వారా కాకుండా కార్పొరేషన్ల ద్వారా వేతనాలు చెల్లించాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. యేటా ఇంక్రిమెంట్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లో వెయిటేజ్ ఇవ్వాలని పదవీ విరమణ పొందిన సిబ్బందికి రూ.10 లక్షల పరిహారం ఇచ్చి పదవీ విరమణ తర్వాత కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని వాయిదా తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు, మాజీ సర్పంచుల బిల్లులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనసభ బిజెపి పక్షనేత వాయిదా తీర్మానం ఇచ్చారు.

## దొంగే, దొంగ..! దొంగ..! అని అరిస్తే తగు రీతిలో సమాధానమిస్తా

**ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త :** 'దొంగే దొంగ..! దొంగ..! అని అరిస్తే ఐ విల్ గివ్ ఫిట్టింగ్ రిప్లై(సరైన సమాధానం నేను ఇస్తా) అంటూ ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశాంతరెడ్డిని హెచ్చరించారు. శాసనసభలో ఎక్సైజ్ ఆదాయం విషయంలో చర్చ సందర్భంగా మాట్లాడుతూ 2014లో తెలం గాణలో తొమ్మిదివేల కోట్ల రూపాయలు అబ్కారీ ఆదాయం ఉండేదని దానిని 43వేలవరకు పెంచింది తొమ్మిదన్నరేళ్ల బిఆర్ఎస్ పాలన కాదా అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తొమ్మిదేళ్లలో 25వేల కోట్లకు ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని ఆయన తెలిపారు. యేటా 40శాతం ఆదాయం పెంచారని దుయ్యబట్టారు. టాక్స్ రేట్లు పెంచి ఆదాయం పెంచారని జూపల్లి గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అక్రమ దందాను ఫామ్‌హౌజ్‌లో నాన్‌డ్యూటీ మందును నియంత్రించడం ద్వారా సిసికెమెరాలతోనిఘా పెంచడంద్వారా వాటిని అరికడుతామని తెలిపారు. లీకేజి తగ్గించి ఆదాయం పెంచుతామని శ్రీధర్‌బాబు చెప్పడంతో ప్రశాంతరెడ్డి వెంటనే లేచి" మా శ్రీధర్‌బాబు చిలుకపలుకులు పలుకుతుండు కానీ ముందుగా బెల్ట్‌షాపులు బంద్‌చేసి మీ టార్గెట్ 50వేలకు పెట్టుకోండని అన్నారు. టూరిజం కేవలం మహబూబ్‌నగర్, ములుగు జిల్లాలకు మాత్రమే పరిమితం చేయవద్దని ప్రశాంత్‌రెడ్డి కోరారు. బ్రాహ్మణ పరిషత్‌ను బలోపేతం చేయాలని సూచించారు. బ్రాహ్మణులు విదేశి విద్యకోసం ఫీజులు రాక అల్లలాడుతున్నారని వారిని ఆదుకోవాలని సూచించారు.



## మాధవి హత్య కేసు దర్యాప్తులో పురోగతి

**పోలీసులకందిన డిఎన్ఎ రిపోర్ట్**

**హతురాలి డిఎన్ఎ తల్లి, పిల్లల డిఎన్ఎతో సరిపోలినట్లు నిర్ధారణ**



**హైదరాబాద్ (సరూర్ నగర్), మార్చి 25, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టిం చిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య మాధవి దారుణ హత్య కేసులో కీలకమైన పురోగతి లభించింది. నేర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా మృతదేహమే నామరూపాల్లేకుండా అయిన మాధవి హత్యోదంతంలో ముఖ్యమైన డిఎన్ఎ రిపోర్ట్ పోలీసుల చెంతకు చేరింది. హత్య జరిగిందనడానికి బలమైన సాక్ష్యంగా ఉపకరించే ఈ డిఎన్ఎ రిపోర్ట్ నేర రుజువులో కీలకంగా మారనుంది. హత్య జరిగిన ఇంట్లో పోలీసులకు లభ్యమైన టిష్యూస్‌ను దర్యాప్తు చేస్తున్న పోలీసులు డిఎన్ఎ పరీక్షలకు పంపగా హత్యకు గురైన మాధవి డిఎన్ఎ ఆమె తల్లి, పిల్లల డిఎన్ఎతో సరిపోయినట్లు రిపోర్ట్‌లో వెల్లడైంది. దీంతో హంతకుడైన ఆమె భర్త గురుమూర్తి చేసిన దారుణానికి ఈ రిపోర్ట్ ఉపకరించనుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి గత జనవరి నెలలో తన భార్య మాధవిని హత్య చేసి ఆ తర్వాత శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి ఎలక్ట్రిక్ హీటర్‌తో బకెట్‌లో ఉడికించి మాంసం ముద్దలతో పాటు ఎముకలను పొడి చేసి స్థానిక చెరువులో పారేసిన సంగతి కలకలం సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. నేరాన్ని నిందితుడు అంగీకరించినా తగినన్ని సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. హత్యకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరకుండా గురుమూర్తి చేసిన పని అందరినీ విస్తుబోయేలా చేసింది. అయితే ఇంట్లో సేకరించిన టిష్యూస్‌ను డిఎన్ఎ పరీక్షలకు ల్యాబ్‌కు పంపిన పోలీసులకు నేరం రుజువుకు సంబంధించి కీలకమైన ఆధారం లభ్యమైంది. రిపోర్టులో డిఎన్ఎ మాధవి తల్లి, పిల్లల డిఎన్ఎతో మ్యాచ్ కావడం పోలీసులకు ఊరటనిచ్చింది. ఈ బలమైన సాక్ష్యంగా కేసు పురోగతిలో కీలకం కానుంది. మొత్తం మీద హంతకుడైన గురుమూర్తికి కఠిన శిక్ష పడేటట్లు పోలీసు అధికారులు సీరియస్‌గా ఈ కేసును దర్యాప్తు చేయిస్తున్నట్లు తెలిసింది.

## పద్దుపై చర్చలో ఏం కావాలి.. ఏం చేయాలో అడగాలి..

**ప్రశాంత్‌రెడ్డి తీరుపై డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** అసెంబ్లీలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ డిమాండ్ పద్దు చర్చలో ఏం కావాలి, ఏం చేయాలి అడగాలేకానీ పదేళ్ల ఆర్ అండ్ బిలో ఏంచేశారనే అంశం వాడుకొంటే ఎట్లా? ప్రశాంత్‌రెడ్డి శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు కూడా అని అభ్యం తరం తెలిపారు. డిమాండ్ మీద మాట్లాడండి, పాతది జనరల్ డిస్కషన్‌లో మాట్లాడుకోవచ్చని కోరారు. ప్రశాంతరెడ్డి తిరిగి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం ప్రశ్నోత్తరాల సమయంలో లేరు స్పీకర్ పద్దుల సమయంలో మాట్లాడలని అన్నారు. బడ్జెట్ సమయంలో దేవరకొండ సభ్యులు బాలునాయక్ ఓ మాట అన్నారని ప్రశాంతరెడ్డి గుర్తుచేసుకొని ఆయన నియోజకవర్గంలో అభివృద్ధిచేసిన కొత్తరోడ్లు డబుల్ రోడ్లను వాటి నిడివి సహా తెలిపారు.

శ్రీదర్‌బాబు లేచి రోడ్లు ఎప్పుడైనవో అన్ని వివరించాలని మేం ఉన్నప్పుడు కూడా రోడ్లు విస్తరణ జరిగిందని తెలిపారు. త్రిబుల్‌ఆర్ నేషనల్ హైవేకు నెంబరే రాలేదని భూసేకరణకు అడ్డుగా మారిందని ప్రశాంతరెడ్డి తెలపారు. త్రిబుల్ ఆర్ సృష్టికర్త అంకురార్పణచేసిందే కెసిఆర్ ప్రతిపాదన చేసిందే కెసిఆర్ అని ఆయన సభకు వివరణ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా కెసిఆర్ వెంట ఢిల్లీకి వెళ్లారని గతం గుర్తుచేశారు. భూసేకరణ కోసం 80శాతం త్రిడి నోటిఫికేషన్ వేశామని అన్నారు. నేషనల్ హైవే నెంబర్ రాకపోవడంతో భూసేకరణ చేయడానికి ప్రతి బంధకమైంది అందువల్ల టెండర్ ప్రక్రియకూడా పూర్తికాలేదని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. భూసేకరణ కాదు, పర్యావరణ అనుమతులు లేవు ఎలా పనులు మొదలవుతాయి. దక్షిణ త్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చుతున్నారు. దీనితో ప్రజల మీద 15వేల కోట్ల భారం పడబోతున్నదని ప్రశాంత్‌రెడ్డి హెచ్చరిచారు. హామ్ రోడ్లపై కూడా స్పష్టతలేదని ఆయన వివరించారు.

## గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం

**బ్రోచర్‌ను ఆవిష్కరించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియ జేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం శాసనసభ ఆవరణలో ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా మంత్రి పొంగు లేటి మాట్లా డుతూ ఈ మ్యూ జియం గిరిజన సంప్ర దాయాలను, వేష భాష లను, జీవన విధానాన్ని, హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుం టున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సం స్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, 'గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు క్రమంగా మాయమ వుతున్నాయని, మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం' అని మంత్రి అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు, వారి చేతిపనులకు విస్తృత మార్కెట్‌ను అందించేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందన్నారు. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది ఒక కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.

## ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయండి

**కల్లు రంగాన్ని గీత పరిశ్రమగా గుర్తించండి**

**టూరిజంతో ఉపాధి అవకాశాలు మెరుగు**

**సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** 'శ్రీధర్‌బాబు చదువుకున్నోడు స్మార్టుగా ఉంటారు విద్యారంగం విష యం ఆయనకు చెబితే ఏదైనా సంస్కరణలకు ఉప యోగ పడుతుంది' అంటూ సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అనడంతో సభలో నవ్వులు విరిసాయి. మంగళ వారం ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి తనను ఉద్దేశించి మాట్లాడాలని కూనంనేని సాంబశివరావును కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయడానికి టిచర్స్ నుంచి మొదలు కొని ప్రొఫేసర్‌లవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. మెడికల్ కాలేజీలు ఓపెన్ చేశారు కానీ ఎక్కడ బోదనా సిబ్బందిని నియామకం చేయలేదని ఆవేదన చెందారు. ఇంజనీరింగ్ విద్యకూడా సరిగాలేదని ఆవేదనచెందారు. ఫిన్‌లాండ్ డెన్మార్క్ దేశాలలో విద్యను బలోపేతం చేసినట్లు మనం చేయాలని సూచించారు. విద్యారంగం నుంచి వచ్చినవారిని విసిలుగా నియమించాలని ఐఎఎస్‌లను విసిలుగా నియామకం చేయడం తగదని అన్నారు. బెల్ట్‌షాపులు పూర్తిగా ఎత్తివేయాలని కల్లురంగంను పరిశ్రమగా గుర్తించాలని సూచించారు. పన్నుల ఎగవేత జరగకుండా చూడాలని సూచించారు. తెలంగాణలో కళాకారులకు పింఛను చెల్లించాలని సూచించారు. భద్రాచలం నుంచి కొత్తగూడెం వరకు పర్యాటక రంగంగా అభివృద్ధిచేయడానికి అవకాశం ఉందని ఆయన సూచించారు. కాంట్రాక్టు కార్మికులను ఔట్‌సోరింగ్ ఉద్యోగులను విద్యాశాఖ, ఎండోమెంట్ టూరిజంశాఖలోఉన్నవారి సర్వీసు క్రబద్ధీకరణ చేయాలని కోరారు. విద్యాశాఖలో లెక్చరర్లను ప్రొఫేసర్లను టీచర్లను వివిద పేర్లతో నియామకాలు చేసి శ్రమదోపిడిచేస్తూ ఉద్యోగభద్రత లేకుండా అనిశ్చితికి గురిచేస్తున్నారని ఆయన ఆవేదనచెందారు. రిటైర్డు అయ్యు కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఒక ఉద్యోగం ఇవ్వడంతో పాటు వారికి పదిలక్షల పదవివిరణ ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆయన సూచించారు. కొమటిరెడ్డిహయంలో డబుల్‌రోడ్ల వచ్చాయని గత పదేళ్ళలో రోడ్లు గుంతల మయం ఉండేవని ఆవేదనచెందారు. టూరిజం ఖర్చులేని శాఖ అని ఉపాధిపెంచుతుందని ఆయన తెలిపారు.

## వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే కేసులు, అసెంబ్లీలో నిలదీస్తే సస్పెన్షన్లు

**రెండు లక్షల రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌లు చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మెదక్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లా డారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమ తించడం లేదని, ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తే సిందని, రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువ అని ఎద్దేవా చేశారు. ఆరు నెలలైనా ఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదని,



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగా, రైతులకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో మేం అడుగుతుంటే ప్రతి దాడులు చేస్తున్నారు, సమాధానం ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేశారని, రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీ యాలని, రుణమాఫీ మీద వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారని, యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నారని అన్నారు. రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండ వన్నారు. ఈరోజు 25వ తారీఖు, అంగన్ వాడీలకు జీతాలు పడలేద న్నారు. 1వ తారీఖునే జీతాలిస్తామని చెబుతు న్నారని, మాటలే తప్ప చేతలు లేవు అని అన్నారు. డబ్బుల్లేవని అంటున్నారని, 20 వేల కోట్లతో హెచ్‌ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీపేరు మీద మా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవని అంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రైతాంగం ఎక్కడికక్కడ రైతుబంధు, రుణమాఫీపై సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామన్నారు.

## సుదీక్షణ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరుతూర్పు, మార్చి25,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి నిండు నూరేళ్ల వేదనని, రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన విద్యార్థికి సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు విలువ చేసే కృత్రిమ కాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు చిన్నతనం నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదం కారణంగా తమ కుటుంబంలో జరిగిన అన్యాయం మరెవరికి కలగకూడదనే సంకల్పనతో సుదీక్షణ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినం దించారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న సుదీక్షణ్ ఫౌండేషన్ కు ప్రభుత్వ పరంగానూ, స్వయంగానూ ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుదీక్షణ్ ఫౌండేషన్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, వార్డ్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాసరావు, రవి మాస్టర్, మల్లెంపుడి శ్రీనివాస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును విమర్శించే స్థాయి రజనీకి లేదు: యాగంటి

**మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్త:** నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును విమర్శించే స్థాయి మాజీ మంత్రి విడదల రజనీకి లేదని మాచర్ల పట్టణ తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య ద్వారా ఉన్నతమైన విద్య అందించడమే కాకుండా దేశవిదేశాల్లో వారికి ఉద్యోగ కల్పనలో ముందు వరుసలో ఎంపీ ఉన్నారన్నారు. ఎన్నో అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, రౌడీయిజాలు, అక్రమ మైనింగ్‌లు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో రకాల అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా విడదల రజనీ నిలిచారన్నారు. గుంటూరులో 50 వేలకుపైగా ఓట్లతో చిత్తుగా ఓడిపోయిన స్థాయి రాజకీయ అనుభవం లేదని గల్లా మాధవి చేతిలోనే ఘోర ఓటమి రజనీ చవిచూశారన్నారు. అక్రమ రేషన్‌కు కేరాఫ్ విడుదల రజనీ పత్రికల్లో వచ్చిందన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని స్థాయిని మించి విమర్శించడం సరికాదని ఆత్మ పరిశీలన చేసుకోమని యాగంటి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తిక్కా కొండలు, బ్రహ్మం, ఆంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, గోలి వెంకటేశ్వర్లు, సదా బూత్ కన్వీనరు వీరు, కృష్ణ, మస్తాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాటక రూపకల్పనపై జాతీయ సదస్సు ప్రారంభం

**గుంటూరు, మార్చి25,ప్రభాతవార్త:** ,మార్చి 25,ప్రభాతవార్త : యూజిసి సౌజన్యంతో నాటక రూపకల్పన వివిధ సిద్దాంతాలు అనే రెండురోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. వర్సిటీ ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి ,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య కె.హనుమంతరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష కుమార్‌లు జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభించారు. ఇన్‌చార్జ్ విసి గంగాధరరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాటక విభాగం ఏర్పడి అతి కొద్దికాలం అయినప్పటికీ చాలా చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని ,నాటకప్రదర్శన కపిరాజు సందేశాత్మకంగా సాగిందని, అదేవిధంగా ఈ సెమినార్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో సంతోషమన్నారు.

26-03pg10fBL.qxd:26-03pg10fBL.qxd 01/01/01 9:25 AM Page 1



# ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన స్టార్స్

## ఫస్ట్ ప్లేస్‌లో ఎంఎస్ ధోనీ


ఎంఎస్ ధోని


సరేష్ రైనా


అంబటి రాయుడు


హార్దిక్ పాండ్యా


రోహిత్ శర్మ


రవీంద్ర జడేజా


బ్రావో


పోలార్డ్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2008లో ప్రారంభమైనప్పటి నుంచి అనేక మంది ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనను చూపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ జరిగిన ఐపిఎల్ టోర్నీలో అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు ఉన్నారు. ఆ ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (ఎమ్ఎస్ ధోనీ) అగ్రస్థానంలో ఉన్నాడు. 2024 సీజన్ వరకు ధోనీ 11 ఐపీఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. అతని తర్వాత ఇతర ప్రముఖ ఆటగాళ్లు కూడా అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన లిస్ట్‌లో స్థానాన్ని సంపాదించారు. అటువంటి వారిలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దిగ్గజ కెప్టెన్‌గా నిలిచిన ధోనీ మొత్తం 11 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో చెన్నైతో పాటు, 2017 సీజన్‌లో రైజింగ్ పుణే సూపర్ జెయింట్ తరఫున కూడా ఫైనల్ ఆడాడు. దీనితో ధోనీ ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తర్వాత స్థానంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు.

2008లో రాజస్థాన్ తరఫున ఆడిన జడేజా తరువాత చెన్నైలో ప్రధాన ఆటగాడిగా మారాడు. ఇక ఐపిఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరైన సురేశ్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఫైనల్స్‌లో ఆడాడు. రైనా బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి చెన్నై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. అంబటి రాయుడు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. రాయుడు ఐపిఎల్లో ఒక స్థిరమైన బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే కాకుండా, బెస్ట్ ఫినిషర్‌గా కూడా గుర్తింపు పొందాడు.

టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్ల తరఫున 7 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. మరో ప్లేయర్ డ్వైన్ బ్రావో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 7 ఫైనల్స్ లో ఆడాడు. ఒక మంచి ఆల్ రౌండర్‌గా బ్రావో తన బౌలింగ్, హార్డ్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తరఫున 6 ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్సీ చేసి జట్టును విజేతగా కూడా నిలిపాడు. ముంబై ఇండియన్స్ జట్టు తరఫున 6 ఐపీఎల్ ఫైనల్స్‌లో ఆడిన కీరన్ పొలార్డ్ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

హార్డ్ హిట్టింగ్, ఫినిషింగ్‌లో అతని బ్యాటింగ్ ఆటతీరు అద్భుతంగా ఉండేవి. డెక్కన్ చార్జర్స్, ముంబైఇండియన్స్ తరఫున 6ఫైనల్స్‌లో పాల్గొన్న రోహిత్ శర్మ ఐపిఎల్లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. వీరి తర్వాత సుబ్రమణ్యం బద్రీనాథ్ (చెన్నై సూపర్ కింగ్స్), లసిత్ మలింగ (ముంబైఇండియన్స్), అల్బీమోర్కెల్ (చెన్నై సూపర్ కింగ్స్)లు 5 సార్లు ఫైనల్స్ ఆడారు.







# సెంట్రల్ కాంట్రాక్ట్‌లో.. దీప్తి, హర్మన్, మంధానలకు లక్కీ

## 3 గ్రేడ్‌లుగా 19 మంది మహిళా క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** కొత్త వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లో పలువురు భారత మహిళా క్రికెటర్లకు చోటు దక్కింది. జాబితాను విడుదల చేసింది. ప్రస్తుత సీజన్ కోసం ఈసారి మొత్తం 16 మంది మహిళా ప్లేయర్స్‌కు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ మహిళా క్రికెటర్లను మూడు గ్రేడ్లుగా విభజించారు. ఈ జాబితాలో ముగ్గురు క్రికెటర్లను గ్రేడ్ ఎ లోకి, నలుగురుని గ్రేడ్ బి లోకి, మిగిలిన 9 మందిని గ్రేడ్ సి లోకి చేర్చారు. ఈ కాంట్రాక్ట్ 2024 అక్టోబర్ 1 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. బిసిసిఐ విడుదల చేసిన జాబితాలో గ్రేడ్ ఎ లో భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఉన్నారు. వీరు భారత జట్టుకు ప్రధాన ఆటగాళ్లుగా కొనసాగుతున్నారు. ఈ గ్రేడ్‌లో ఉన్న క్రికెటర్లకు రూ.50 లక్షలు వార్షికంగా అందజేయనున్నారు. ఇక గ్రేడ్ బి లో రేణుకా ఠాకూర్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షెఫాలీ వర్మ చోటు దక్కించుకున్నారు. వీరికి సంవత్సరానికి రూ.30 లక్షలు కాంట్రాక్ట్ కింద లభించనుంది. అలాగే గ్రేడ్ సి లో యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయంకా పాటిల్, తితాస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్ జోత్ కౌర్, ఉమా చేత్రి, స్నేహ్ రాణా, పూజా వస్త్రకర్ ఉన్నారు. వీరికి సంవత్సరానికి 10 లక్షల రూపాయలు అందించనున్నారు. కాగా బిసిసిఐ మహిళా, పురుష క్రికెటర్లకు ఒకే రకమైన మ్యాచ్ ఫీజును ఇస్తున్నప్పటికీ, వార్షిక కాంట్రాక్ట్‌లో చాలా తేడా ఉంది. పురుష క్రికెటర్లకు ఎ+ గ్రేడ్ కూడా ఉంది. ఇందులో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్లు అందజేస్తారు. పురుషుల ఎ గ్రేడ్‌లో రూ.5 కోట్లు, బి గ్రేడ్‌లో రూ.3 కోట్లు, సి గ్రేడ్‌లో రూ.1 కోటి అందిస్తారు. దీనితో ఈ కాంట్రాక్ట్ లిస్టుపై మహిళా క్రికెట్ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పురుషులకంటే మహిళా క్రికెటర్లకు తక్కువ మొత్తాన్ని కాంట్రాక్ట్ కింద చెల్లించడం న్యాయమా? అనే ప్రశ్నలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

# ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌లో.. ప్రధాన టోర్నీకి న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ప్రధాన టోర్నమెంట్‌కు న్యూజిలాండ్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు అర్హత సాధించింది. పది దేశాలు పోటీపడ్డ ఓసియానియా జోన్ నుంచి 2026 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత పొందిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఆక్లాండ్‌లో జరిగిన ఓసియానియా జోన్ ఫైనల్లో న్యూజిలాండ్ 3-0 గోల్స్ తేడాతో న్యూ కాలడోనియా జట్టుపై గెలిచింది. న్యూజిలాండ్ తరఫున మైకేల్ జోసెఫ్ బాక్సల్ (61వ నిమిషంలో), బార్సరూసెస్ (66వ నిమిషంలో), హెన్రీ జస్ట్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అయితే ఫైనల్లో ఓడిన కాలడోనియాకు ప్రపంచ కప్ బెర్త్ దక్కించుకునేందుకు మరో అవకాశం మిగిలి ఉంది. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర, మధ్య, దక్షి ణా అమెరికా జోన్లకు చెందిన ఆరు జట్లు పోటీపడే ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీలో విజేతగా నిలిస్తే న్యూ కాలడోనియా జట్టు కూడా ప్రపంచ కప్‌కు అర్హత పొందుతుంది. కాగా 2026లో ప్రపంచ కప్ టోర్నీకి అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వను న్నాయి. ఆతిథ్య దేశాల హోదాలో అమెరికా, కెనడా, మెక్సికో ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత పొందగా, జపాన్, న్యూజిలాండ్ ఈ మూడు జట్లతో చేరాయి. వందేళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ కప్ టోర్నీలో న్యూజిలాండ్ పోటీ పడనుండటం ఇది మూడోసారి.

# సాకర్ ఆసియా కప్ నుంచి భారత్ నిష్క్రమణ

## లెబనాన్ చేతిలో 1-6తో మూడో ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాపియన్‌షిప్‌లో భారత్ నిరాశాజనకమైన ముగింపునిచ్చింది. థాయిలాండ్‌లోని పట్టాయాలో జరిగిన ఎఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 1-6 తేడాతో లెబనాన్ చేతిలో ఓడిపోయింది. నాలుగు జట్ల గ్రూప్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి. అంతకుముందు ఆతిథ్య థాయిలాండ్ మరియు కువైట్ చేతిలో ఓడిపోయింది. మరోవైపు, లెబనాన్ తన రెండవ విజయాన్ని నమోదు చేసి ఆరు పాయింట్లతో ముగిసింది. లెబనాన్ తరఫున మహ్మద్ అల్ సలేహ్ (9 పెనాల్టీ), మహ్మద్ హైదర్ (10 ), అహ్మద్ ఎల్ ఖతీబ్ (22 ), మహ్మద్ ఒస్మాన్ (23), మహ్మద్ చోకర్ (32 ), మహ్మద్ మెర్హి (34 ) గోల్స్ చేయగా, భారత్‌కు చెందిన అమిత్ గోదారా (18) స్కోరుతో ప్రత్యర్థి రక్షణను ఛేదించడానికి పదే పదే చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో లెబనాన్ ఆధిక్యంలోకి రావడానికి తొమ్మిది నిమిషాలు పట్టింది. మొహమ్మద్ అల్ సలేహ్ సున్నితమైన ముగింపుతో పెనాల్టీని మలచడం ద్వారా లెబనాన్‌ను ఆధిక్యంలోకి నెట్టివేసిన ఒక నిమిషం తర్వాత, భారత కెప్టెన్ రోహిత్ యేసుదాస్ తన షాట్ క్రాస్‌పీస్‌ను ముద్దాడి అవుట్ అయ్యాడు. అయితే, లెబనాన్ జట్టు మొహమ్మద్ హైదర్ ఎడమవైపు నుండి ఒక చక్కని టచ్‌తో క్రాస్‌ను గైడ్ చేయడంతో దాదాపు వెంటనే స్కోరును 20కి చేర్చింది. రెండవ పీరియడ్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 18వ నిమిషంలో, అమిత్ గొడారా సతీష్ సుభాష్ ఇచ్చిన కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచి లెబనాన్ డిఫెన్స్‌ను ఆశ్చర్యపరిచాడు. కానీ అత్యధిక స్కోరింగ్ జట్టు లెబనాన్‌ను ఆపడం అంత సులభం కాలేదు. వారు తమ గత రెండు మ్యాచ్‌లలో తొమ్మిది గోల్స్ సాధించారు. అంతేకాకుండా వారి గోల్ తేడాను మెరుగుపరచుకోవడానికి నిరంతరం మరిన్నింటి కోసం ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 23వ నిమిషంలో అహ్మద్ ఎల్ ఖతీబ్ సైకిల్ కిక్‌తో అద్భుతంగా మూడవ గోల్ కొట్టాడు. మరుసటి నిమిషంలోనే మొహమ్మద్ ఓస్మాన్ ఆధిక్యాన్ని పెంచాడు. మూడవ మరియు చివరి పీరియడ్‌లో మొహమ్మద్ చోకర్ మరియు మొహమ్మద్ మెర్హి ద్వారా విజేతలు రెండుసార్లు ఎక్కువ గోల్స్ చేసి జట్టును ఓడించారు. భారత్‌కు మార్జిన్‌ను తగ్గించే అవకాశం ఉన్నా కానీ ఈసారి అమిత్ గొడారా ముందు ఓపెన్ నెట్ ఉన్నప్పటికీ బంతిని ఫ్రేమ్‌లో ఉంచడంలో విఫలమయ్యాడు.

# భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ సుమిత్ గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత డబుల్స్ స్పెషలిస్ట్, 2022 కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్ మిక్స్డ్ టీమ్ రజత పతకం గెలుచుకున్న జట్టులో సభ్యుడు బి సుమీత్‌రెడ్డి రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రపంచ అత్యున్నత 17వ ర్యాంకింగ్ సాధించిన సుమీత్, హైదరాబాద్‌కు చెందిన 33 ఏళ్ల మను అత్రితో కలిసి 2016 దక్షిణాసియా క్రీడల్లో డబుల్స్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు, రియోఒలింపిక్స్‌కుసైతం అర్హత సాధించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో జరిగిన ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ పురుషుల జట్టులో కూడా భాగమయ్యాడు. అతను 2014 మరియు 2018 ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. మరియు 2015 మెక్సికో సిటీ గ్రాండ్ ప్రిక్స్, 2016 కెనడా ఓపెన్లను గెలుచుకున్నాడు, 2015లో యుఎస్ ఓపెన్ మరియు డచ్ ఓపెన్లలో రన్నరప్‌గా నిలిచాడు. 2017 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్‌లో అశ్విని పొన్నప్పతో పాటు, సుమిత్ కూడా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా సుమీత్‌కు వెన్నుముక ఎముక క్షీణత సమస్యతో సహా కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి, దీని వలన శరీర దిగువ భాగం పక్షవాతం వస్తుందనే భయాలు ఉన్నందున వైద్యులు అతన్ని బ్యాడ్మింటన్ మానేయమని సలహా ఇచ్చారు. 2021లో హైదరాబాద్‌లో తన సొంత బ్యాడ్మింటన్ అకాడమీని ఏర్పాటు చేశాడు. సిక్కి సుమీత్ బ్యాడ్మింటన్ అకాడమీపేరుతో ప్రారంభించిన సుమిత్ భారతదేశ కోచింగ్‌ప్యానెల్లోకూడా భాగం అయ్యాడు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14